ninadam.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం, అక్టోబర్ 12, 2025 | సంపుటి - 22 | సంచిక 22 | వెల - 7 | పేజీలు - 12 - 8
Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

పదేళ్లు కాళేశ్వరం కడితే..
## మూడేళ్లకే కూలింది
- అయినా రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి
- కృష్ణాగోదావరి జలాల్లో రాజీపడేది లేదు
- ఆల్మట్టి ఎత్తును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించం
- హరీష్ రావు అబద్ధాల ప్రచారంమానుకోవాలి
- మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

వివరాలు 2








అద్దె భవనంలోనే
## నెట్టుకొస్తున్నారు
### ఏండ్లుగా కొత్తగూడెం పిఏసిఎస్ దుస్థితి
- సొంత భవనానికి స్థలం కేటాయింపు
- నిధులు లేక ప్రారంభానికి నోచుకోని నిర్మాణం
- ప్రభుత్వాలు మారుతున్నా.. మారని కొత్తగూడెం సొసైటీ పురోగతి
- స్థలం ఖాళీగా ఉండడంతో కబ్జారాయుల్ల కన్ను
- ఆక్రమణకు గది నిర్మాణం.. కూల్చిన అధికారులు
- ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు స్పందించేనా?

6 వివరాలు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్11(నినాదం)

కొత్తగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి ఎంతో ఘనమైన చరిత్రే ఉంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చుంచుపల్లి, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి, కొత్తగూడెం మండలాల్లోని 5285 మంది రైతులకు ఇక్కడి నుండే సేవలు అందుతున్నాయి. మహత్తర కార్యక్రమాలు చేపడుతున్న కొత్తగూడెం పిఏసిఎస్ కు సొంత భవనం లేక ఏండ్లుగా అద్దె భవనంలోనే కొనసాగిస్తున్నారు. రైతన్నలు అనేక ఇబ్బందులు తప్పడం లేదు. సొంత భవనం నిర్మాణానికి స్థలం కేటాయించి రెండేండ్లు దాటినా నిధుల కొరతతో నిర్మాణానికి నోచుకోవడం లేదు.

## బంగారం పిరం.. పేదోడికి భారం
- తులం రూ.1.23 వేలట • ఆల్ టైం రికార్డుకు చేరిన పసిడి • రోజు రోజుకు పెరుగుతున్న ధర • పెళ్ళిళ్ళ వేళ 'బంగారం' బరువాయే • సర్కారు తులం తుస్సేనా

7 వివరాలు



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(నినాదం):

బంగారం ఇప్పుడు ఎవరెస్టెక్కి కూర్చుంది. పసిడి మిడిసి మిడిసి పడుతోంది. అదును చూసి మరీ పదునెక్కింది. దిగమంటే దిగిరానంటుంది. నీ ఇల్లు బంగారం కానే కానంటోంది. బంగారమా..? మజాకా..? ప్రపంచంలో దేనికీ ఇంత మిడిసి పాటుం డదేమో..? గోల్డ్ స్పీడ్ పేద కుటుంబాలకు చుక్కలు చూపిస్తున్నది. అందుకే పెద్దలనేది లక్ష రూపాయిలున్నా జరగని మేలు.. కాసు బంగారంతో అవుద్దట అని. ఇప్పడా బంగారం రేటు 10 గ్రాములు 24క్యారెట్స్ రూ. 1.23వేల మార్కు దాటింది. చరిత్రలో తొలిసారి హై రేంజ్ కు వెళ్లింది. 75 ఏళ్ల కిందట 10 గ్రాములు రూ.99 మాత్రమే. ఇప్పుడు బంగారం కొనే దేశాల్లో మన దేశం ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉంది. పదేళ్లుగా బంగారం ధరలు వేగంగా పెరుగుతూ వస్తున్నాయి. బంగారంతో పాటు వెండి ధరలు కూడా పరుగులు పెడుతోంది.



హైకోర్టు స్టేతో
# సుప్రీంలో సవాల్!



## జీవో 9 పై హైకోర్టు స్టే విధించడంతో.. 42శాతం బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం
- పార్టీ నేతలు, మంత్రులతో చర్చించిన సీఎం రేవంత్
- రిజర్వేషన్లు 50 శాతం మించకుండా ఎన్నికలు నిర్వహించుకోవచ్చన్న హైకోర్టు

బీసీ రిజర్వేషన్ల పై సుప్రీంకోర్టు కి వెళ్లాలని నిర్ణయం తీసుకుంది. సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయించ నుంది. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన జీవో 9 పై తెలంగాణ హైకోర్టు స్టే విధించడంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు తీర్పు ను స్టడీ చేసిన ప్రభుత్వం.. సీనియర్ కౌన్సిల్ తో సుప్రీంకోర్టు లో వాదనలు వినిపించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అభిషేక్ మను సింగ్వి తో పాటు సిద్ధార్థ దవే.. రిజర్వేషన్ల పై ప్రావీణ్యం కలిగిన అడ్వకేట్ లతో వాదనలు వినిపించాలని నిర్ణయించినట్లు సమాచారం.

▸▸తరువాయి2లో

హైదరాబాద్,అక్టోబర్11(నినాదం):

హైకోర్టు స్టే నేపథ్యంలో స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం సుప్రీం కోర్టుకు వెళ్లాలని నిర్ణయించింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మను సింగ్వి తదితరులు జూమ్ మీటింగ్ లో మాట్లాడారు. హైకోర్టు స్థానిక సంస్థలు ఎన్నికల నోటిఫికేషన్, జీవో 9 మీద స్టే ఇవ్వడంపై తదుపరి చర్యల గురించి సుదీర్ఘంగా చర్చించారు.



వరంగల్, నల్గొండలో
## ఇంక్యుబేషన్ కేంద్రాలు
- 'టీ-హబ్' తరహాలో ఏర్పాటు, కొత్త ఆలోచనలకు ప్రోత్సాహం
- 'ఫార్మసీ ఆఫ్ పర్పస్' గా తెలంగాణను మార్చాలన్నదే మా సంకల్పం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

2




హైదరాబాద్,అక్టోబర్11(నినాదం):

తెలంగాణను "ఇన్నోవేషన్ హబ్" గా మార్చాలన్నదే తమ సంకల్పమని, వరంగల్, నల్గొండలోనూ టీ-హబ్ తరహాలో ఇంక్యుబేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నట్లుగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇందుకు సంబంధించి త్వరలోనే కాకతీయ, మహాత్మాగాంధీ విశ్వ విద్యాలయాలతో ఎంవోయూ కుదుర్చుకోనున్నట్లుగా వివరించారు.

### అమెరికాలో దుండగుడి కాల్పుల్లో చంద్రశేఖర్ దుర్మరణం
**నివాళులర్పించిన మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి**

ఇటీవల అమెరికాలో దుండగుడి కాల్పుల్లో దుర్మరణం పాలైన పోలే చంద్రశేఖర్ మృతదేహానికి శనివారం బీఎన్ రెడ్డి డివిజన్ టీచర్స్ కాలనీలోని ఆయన స్వగృహంలో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నివాళులు అర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అన్ని రకాలుగా అండగా ఉంటామని, అధైర్య పడొద్దంటూ భరోసానిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. మృతుడి సోదరులకు అర్హతలకు అనుగుణంగా ప్రైవేట్ లో లేదా అవుట్ సోర్సింగ్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



తెలంగాణ ఐకానిక్‌గా
## టీ స్క్వేర్ నిర్మాణం
- నవంబర్ నెలాఖరుకల్లా పనులు చేపట్టాలి
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్,అక్టోబర్11(నినాదం):

టీ స్క్వేర్ నిర్మాణం తెలంగాణ ఐకానిక్‌గా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఏఐ హబ్, టీస్క్వేర్ ప్రాజెక్టులపై ఐసీసీసీలో శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ, టీజీఐఐసీ సంయుక్తంగా ఈ రెండు ప్రాజెక్టులు చేపడుతున్నాయి.

▸▸తరువాయి2లో



## సిఎం రేవంత్ రెడ్డి నల్లమల పిల్లి
- కృష్ణా, గోదావరి నీళ్లు దోస్తున్నా ఉలుకేదీ
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు వెటకారం

2



హైదరాబాద్,అక్టోబర్11(నినాదం):

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు.. నల్లమల పిల్లి అని మాజీ మంత్రి హరీశ్‌రావు సెటైర్లు వేశారు. కింది నుంచి గోదావరి నీళ్లు ఏపీ తీసుకుపోతే.. పైన కృష్ణా నీళ్లు కర్ణాటక తీసుకుపోతే, మన బ్రతుకు ఏం కావాలని హరీశ్‌రావు ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

## వికసిత్ భారత్‌లో రైతులది ముఖ్య భూమిక
- ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలి
- ఇతర దేశాలపై ఆధారపడకుండా స్వయంసమృద్ధి సాధించాలి
- జీఎస్‌టీ సంస్కరణతో రైతులు, గ్రామీణ రంగానికి ప్రయోజనం
- సాగు వ్యయం తగ్గించేందుకు ఐదేళ్లలో రూ.13లక్షల కోట్ల సబ్సిడీ
- ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రారంభించిన మోడీ

2

## కాంగ్రెస్‌లో మరో ఇద్దరు మంత్రుల పంచాయితీ

2



- మేడారం కాంట్రాక్టుల విషయంలో రచ్చ
- వరంగల్‌లో మంత్రి పొంగులేటి వేలు పెడుతున్నారని ఆరోపణ
- మండిపడ్డ కొండా సురేఖ దంపతులు

తెలంగాణలో
## నాలుగు రోజుల పాటు వర్షాలు
### హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి



హైదరాబాద్,అక్టోబరు11(నినాదం):

తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తర తమిళనాడు తీరప్రాంతం, పరిసర ప్రాంతాల్లో సగటు సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని పేర్కొంది. ఉత్తర కోస్తాంధ్ర, పరిసర ప్రాంతాల్లో సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని.. దక్షిణ ఒడిశా నుంచి ఏపీ తీర ప్రాంతం మీదుగా ఉత్తర తమిళనాడు వరకు సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని చెప్పింది. శనివారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నాగర్

▸▸తరువాయి2లో..

### నోబెల్ శాంతి బహుమతి ఇమ్మని అడగలేదు
- మచాడతో ఫోన్‌లో మాట్లాడానని ట్రంప్ వెల్లడి
- ఆమె పోరాటానికి తన మద్దతు ఉంటుందని ప్రకటన

2





# హైకోర్టు స్టేతో సుప్రీంలో సవాల్ !



మొదటిపేజీ తరువాయి

జీవో 9 ని అమలు చేసేందుకు సుప్రీం కోర్ట్ తలుపు తట్టాలని నిర్ణయానికి వచ్చారు.ఈ సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని సీఎం రేవంత్ అన్నారు. మొత్తంగా రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న లక్ష్యంగా ముందుకెళ్తోంది. బీసీలకు రిజర్వేషన్లు విషయం తేల్చే వరకు స్థానిక ఎన్నికలకు వెళ్లబోమని ఇప్పటికే మంత్రులు చెప్పారు. మరో వైపు సుప్రీం తీర్పు ప్రకారం పాతపద్దతిలో అంటే.. మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకుండా స్థానిక ఎన్నికలు నిర్వహించుకోవచ్చని హైకోర్టు తెలిపింది. జీవో 9 పై మాత్రమే స్టే ఇచ్చిందని..రిజర్వేషన్ల విషయంలో క్లారిటీ ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రభుత్వానికి లేఖ రాసింది. మరోవైపు వచ్చే వారంలో క్యాబినెట్ భేటీ జరగనుంది. ఈ మేరకు ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. కాగా హైకోర్టు జీవో 9పై స్టే విధిస్తూ, 2 వారాల్లో పిటిషనర్లు కౌంటర్ దాఖలు చేయాలని, అలాగే 4 వారాల్లో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను 4 వారాలకు వాయిదా వేసింది. తాజాగా బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు ఆర్డర్ కాపీ వెలువడిరది. జీఓ 9, 41, 42 ల పై హైకోర్టు స్టే విధించింది. ట్రిపుల్ టెస్టు పాటించకపోవడం పై హైకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. సుప్రీం కోర్టు నిబంధనల ప్రకారం 50 శాతం రిజర్వేషన్లు మించి ఉండడాన్ని తప్పుబట్టింది. తదుపరి విచారణ డిసెంబర్ 3 కు వాయిదా వేసింది. వికాస్ కృష్ణా రావు గవాలి, రాహుల్ రమేష్ వాగ్ కేసుల్లో సుప్రీంకోర్టు తీర్పులను హైకోర్టు పరిగణలోకి తీసుకున్నది.

## తెలంగాణ ఐకానిక్‌గా టీ స్క్వేర్ నిర్మాణం

రాయదుర్గం సమీపంలో చేపట్టనున్న టీస్క్వేర్ నిర్మాణ పనులను నవంబర్ నెలాఖరుకు ప్రారంభించాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. టీస్క్వేర్‌లో ఆపిల్ వంటి అంతర్జాతీయ సంస్థల ఔట్‌లెట్లు ఉండాలన్నారు. ఏఐ హబ్ తాత్కాలిక ఏర్పాటు కోసం ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ భవనాలను పరిశీలించాలని సూచించారు. ఏఐ హబ్ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రముఖ ఏఐ సంస్థల ప్రతినిధులతో బోర్డు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఐకానిక్ బిల్డింగ్‌గా వి`హబ్ ఉండేలా నిర్మాణం చేయాలని సంబంధిత అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో శనివారం మధ్యాహ్నం ఏఐ హబ్, టీస్క్వేర్ అభివృద్ధిపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, సంజయ్ కుమార్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, టీజీఐఐసీ ఎండీ శశాంక, టీ ఫైబర్ ఎండీ వేణుప్రసాద్, ఐటీ శాఖ డిప్యూటీ సెక్రటరీ భవేశ్ మిశ్రా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నవంబర్ నెల చివరి కల్లా వి హబ్ పనులు ప్రారంభం కావాలని అధికారుల ను రేవంత్ రెడ్డి ఆదేశించారు. వి హబ్ నిర్మాణం కోసం జైకా ఫండ్ వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. వి హబ్ నిర్మాణంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని.. పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని చెప్పారు. వి హబ్‌లో ఆపిల్ లాంటి ఇంటర్నేషనల్ బ్రాండ్స్ తమ ఔ`లటెట్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. యుటిలిటీ జోన్ ఏర్పాటు చేయడంతోపాటుగా వి హబ్ 24 గంటలపాటు పని చేయాలన్నారు. ఏఐ హబ్ తాత్కాలిక ఏర్పాటు కోసం ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీల్లో భవనాలను పరిశీలించాలని ఆదేశించారు. ఏఐ హబ్ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఏఐ సంస్థల ప్రతినిధులతో బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు.


**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్స్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరుతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది)** నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేది: 07.11.2023 | డిమాండ్ నోటీసు తేది: 19.09.2025 |
|---|---|---|
| **1) జయ ముత్తు స్వామి తండ్రి జయ ప్రకాష్ @అలియాస్ ఎస్ ఎం జయ ప్రకాష్,** వయస్సు: 46 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 31-471 (లేదా) 1-31-471, ఇందిరా నగర్, కానాజిగూడ, అల్వాల్, తిరుమలగిరి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా-500015, బి/ఓ. "బేతస్త లాండ్రీ వాషింగ్ సిస్టమ్" యొక్క యజమాని, ఇంటి నెం. 1-31-17, సర్వ నెం. 366, సత్య సాయి ఎన్‌క్లేవ్, మిలిటరీ డైరీ ఫామ్ రోడ్, ఓల్డ్ బోయిన్‌పల్లి, బాలానగర్, మేడ్చల్ (మల్కాజ్‌గిరి), ఫోన్: 8008077899. **2) ముత్తుస్వామి దివ్య భర్త జయ ముత్తు స్వామి,** వయస్సు: 40 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం: 1-31-471 (లేదా) 31-471, ఇందిరా నగర్, కానాజిగూడ, అల్వాల్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా-500015, బి/ఓ. "బేతస్త లాండ్రీ వాషింగ్ సిస్టమ్" యొక్క యజమాని, ఇంటి నెం: 1-31-17, సర్వే నెం. 366, సత్య సాయి ఎన్‌క్లేవ్, మిలిటరీ డైరీ ఫామ్ రోడ్, ఓల్డ్ బెయిన్‌పల్లి, ఫోన్: 9700347899, **3) నాగుసూర్ కృష్ణ తండ్రి రాజా మల్లయ్య నాగుసూర్,** వయస్సు: 54 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 3-18, ప్లాట్ నెం. 3, 1 లైన్, పెద్ద కమేల, తిరుమలగిరి, సర్కిల్ 36, హైదరాబాద్-500015, బి/ఓ. "కెఎండి సొల్యూషన్స్" యొక్క యజమాని, పై నివాస చిరునామా వలె, ఫోన్: 9347319515/75. ...రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రావలసిన బకాయి మొత్తం రూ. 30,18,029/- | రుణము మొత్తం రూ. 18,00,000/- |

**HBSGDTF2302170001 - స్థిరాస్తి యొక్క వివరణ: షెడ్యూల్ "ఎ":** తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ప్రస్తుతం కొత్తగా ఏర్పడిన అల్వాల్ మం॥, రంగారెడ్డి జిల్లా, తరువాత మల్కాజ్‌గిరిమం॥, అల్వాల్ సర్కిల్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, అల్వాల్ గ్రా॥, ఇందిరా నగర్, ఖానాజిగూడ వద్ద 121.00 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 101.15 చ॥మీ॥ల విస్తీర్ణములో గ్రౌండ్ ఫ్లోర్ బిల్టప్ ఏరియా 900.00 చ॥అ॥లు మరియు మొదటి అంతస్తు బిల్టప్ ఏరియా 200.00 చ॥అ॥లు, మొత్తం బిల్టప్ ఏరియా 1100.00 చ॥అ॥లు గల ఆర్‌సిసి నివాస ఇంటి నెం. 1-31-471 (పిటిఐ నెం. 1160112976) యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ఎండి పొరుగువారి ఇంటి నెం. 1-31-472, **పడమర:** పొరుగువారి ఇంటి నెం. 1-31-470, **ఉత్తరం:** రోడ్డు, ప్రస్తుతం: 20 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** పొరుగువారి భూమి, ప్రస్తుతం: పొరుగువారి ఇల్లు.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 08.10.2025,
ప్రదేశం: హైదరాబాద్.

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్


# తెలంగాణలో
## నాలుగు రోజుల పాటు వర్షాలు

కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆదివారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో.. సోమవారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. మంగళవారం ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# ఇద్దరు మంత్రుల పంచాయితీ

**వరంగల్, నినాదం:**

మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ మధ్య వివాదం మరువక ముందే.. కాంగ్రెస్ క్యాబినెట్ మంత్రుల మధ్య మరో లొల్లి మొదలైంది. మేడారం అభివృద్ధి టెండర్ల విషయంలో వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, ఆ శాఖకు చెందిన మంత్రుల మధ్య విభేదాలు ముదిరి రచ్చకెక్కాయి. మంత్రి పొంగులేటిపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సీఎం రేవంత్ రెడ్డికి, పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. వరంగల్ రాజకీయాలతోపాటు దేవాదాయ శాఖలో మంత్రి పొంగులేటి జోక్యం చేసుకుంటున్నట్లు కొండా దంపతులు అందులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకి ఫోన్ చేసిన కొండా మురళి ఆయనకు ఫిర్యాదు చేశారు. పొంగులేటి తన సొంత కంపెనీకి పనులు ఇప్పించుకుంటున్నారని తెలిపారు. ఆయన వల్ల జిల్లాలో తాము ఇబ్బంది పడుతున్నామని వెల్లడిరచారు. అదేవిధంగా జిల్లా రాజకీయాలను ఖర్గేకి వివరించారు. పార్టీ పెద్దలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లారు. హైకమాండ్ నుంచి సానుకూల స్పందన వచ్చిందని కొండా దంపతులు పేర్కొన్నారు. కాగా, ఇటీవల మేడారంలో పర్యటించిన సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి.. పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వరంగల్ జిల్లా రాజకీయాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జోక్యం చేసుకుంటున్నారంటూ కాంగ్రెస్ నేత కొండా మురళి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ జిల్లాలో పొంగులేటి పెత్తనం ఏంటని ఆయన ప్రశ్నించారు. దీనిపై ఏఐసీసీకి ఫిర్యాదు చేశారు. దేవాదాయ శాఖలో పొంగులేటి జోక్యంపై పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గేకు ఫిర్యాదు చేశారు.

# సిఎం రేవంత్ రెడ్డి నల్లమల పిల్లి

రేవంత్ రెడ్డి మొన్న మల్లికార్జున ఖర్గేను పరామర్శించడానికి కర్ణాటకకు వెళ్లినప్పుడు, ఆలమట్టి డ్యాం ఎత్తు పెంపు గురించి సిద్ధరామయ్య, శివ కుమార్ దగ్గర మాట్లాడుతాడను కున్నా. వాళ్ళ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అయినా రేవంత్ రెడ్డి మాట్లాడలేదు. ఆలమట్టి డ్యాం ఎత్తు పెంచితే తెలంగాణ ఎడారిగా మారుద్దని కనీసం బుద్ధి రేవంత్ రెడ్డికి లేదు. రాహుల్ గాంధీతో కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక ఫోన్ కూడా చేపించలేకపోతున్నాడు రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి ఢల్లీకి బ్యాగులు మోయడం ఒక్కటే పని కాదు.. తెలంగాణ బాగోగుల గురించి కూడా పట్టించుకో అని హరీష్ రావు సూచించారు. ఏపీ 463 టీఎంసీల నీళ్లు మళ్లిస్తే నేను మీద 112 టీఎంసీలు ఆపుకుంటా అని కర్ణాటక అంటుంది.. నేను 74 టీఎంసీలు ఆపుకుంటా అని మహారాష్ట్ర అంటుంది. 112 టీఎంసీలు కర్ణాటక, 74 టీఎంసీలు మహారాష్ట్ర ఆపితే మన పరిస్థితి ఏంది. మాట్లాడితే నల్లమల బిడ్డ అంటాడు.. ఆ నల్లమలను అనుకొని పారే కృష్ణా నదిలో ఆ మహబూబ్ నగర్ జిల్లాకు నష్టం జరిగితే ఎందుకు మాట్లాడటం లేదు. నువ్వు నల్లమల పులివా, పిల్లివా, ఎలుకవా.. ఎందుకు మాట్లాడటం లేదు. పులి అయితే మాట్లాడేవాడివి.. పిల్లివి, ఎలుకవు కాబట్టి మాట్లాడటం లేదు అని హరీశ్‌రావు ఘాటుగా విమర్శించారు.

# వరంగల్, నల్గొండలో ఇంక్యూబేషన్ కేంద్రాలు

మొదటిపేజీ తరువాయి




నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో రెండ్రోజుల పాటు నిర్వహించనున్న 'కాకతీయ యూనివర్సిటీ ఫార్మా అలుమ్ని' గోల్డెన్ జూబ్లీ వేడుకలను శనివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సైన్స్ కు మానవత్వాన్ని జోడిస్తే ప్రతి ఆవిష్కరణ సమాజహితానికి బాటలు వేస్తుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణను గ్లోబల్ ఫార్మా, లైఫ్ సైన్సెస్ హబ్ గా మాత్రమే కాకుండా 'ఫార్మసీ ఆఫ్ పర్పస్'గానూ మార్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. రీసెర్చ్ ను మార్కెట్‌కు, పాలసీని రోగికి అనుసంధానించే సమగ్రమైన 360 డిగ్రీల ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. 18 నెలల్లోనే లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్తగా రూ.54వేల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు. ఎలీ లిల్లీ లాంటి అంతర్జాతీయ ఫార్మా దిగ్గజ కంపెనీలను తెలంగాణకు తీసుకొచ్చి, ఇక్కడి యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు.డాక్టర్ల కంటే వేగంగా రోగాలను నిర్ధారించినా, అనుభూతి చెందే మనసును మాత్రం ఏ యంత్రం భర్తీ చేయలేదన్నారు. దేశంలో తమ అనుభవాన్ని 'నాలెడ్జ్ ఇన్వెస్ట్ మెంట్'గా పెట్టేందుకు ముందుకు రావాలని ప్రవాసీ భారతీయ నిపుణులకు విజ్ఞప్తి చేశారు. పేటెంట్లను కాకుండా మీ ఆవిష్కరణ వల్ల ఎంత మందికి మేలు జరిగిందన్నదే చరిత్ర గుర్తుంచుకుంటుందని యువ ఇన్నోవేటర్స్ కు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కె.ప్రతాప్ రెడ్డి, డా.బి.ప్రభా శంకర్, రాంప్రసాద్ రెడ్డి, ప్రద్యుమ్న, డా.తామర విజయ్ కుమార్, ప్రొఫెసర్ భాస్కర్ ఆర్.జాస్తి, రాజేశ్వర్ తోట, ప్రొఫెసర్ జె. కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# నోబెల్ శాంతి బహుమతి ఇమ్మని అడగలేదు

**మచాడతో ఫోన్‌లో మాట్లాడనని ట్రంప్ వెల్లడి**
**ఆమె పోరాటానికి తన మద్దతు ఉంటుందని ప్రకటన**

వాషింగ్టన్ :
ప్రతిష్టాత్మక నోబెల్ శాంతి బహుమతి దక్కకపోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా స్పందించారు. ఈ బహుమతి కోసం ట్రంప్ తహతహలాడిన విషయం తెలిసిందే. అయితే, ట్రంప్ 'శాంతి' ఆశలపై నీళ్లు చల్లుతూ 2025 నోబెల్ శాంతి బహుమతి వెనెజువెలా ప్రధాన ప్రతిపక్ష నాయకురాలు, ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్న మరియా కొరీనా మచాడోకు నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించింది. ఈ నేపథ్యంలో శాంతి బహుమతి దక్కకపోవడంపై ట్రంప్ తాజాగా స్పందించారు. ఈ మేరకు మరియా కొరీనా మచాడోతో ఫోన్‌లో సంభాషించినట్లు తెలిపారు. 'కొరీనా మచాడోతో ఫోన్‌లో మాట్లాడాను. నా గౌరవార్థం దాన్ని స్వీకరించినట్లు ఆమె నాతో చెప్పారు. అలా అని ఆ బహుమతి నాకు ఇచ్చేయమని నేను అడగలేదు. విపత్తు సమయంలో వెనెజువెలాలోని ప్రజలకు ఆమె చాలా సాయం చేశారు. నేను ఆమెకు తోడున్నా. ఇకముందు కూడా ఉంటా' అని వైట్‌హౌస్‌లో విలేకరులతో మాట్లాడుతూ ట్రంప్ వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి మరియా కొరీనా మచాడోను వరించిన విషయం తెలిసిందే. ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ కోసం విశేషంగా కృషి చేసిన మచాడో వెనెజువెలా ఉక్కు మహిళగా కూడా పేరుపొందారు. టైమ్ మ్యాగజైన్ ప్రచురించిన ప్రపంచంలోని అత్యంత పలుకుబడిగల 100 మంది ప్రముఖుల జాబితాలో కూడా ఆమె చోటు దక్కించుకున్నారు. గత ఏడాది జరిగిన వెనెజువెలా పార్లమెంట్ ఎన్నికలలో భారీ స్థాయిలో రిగ్గింగ్ జరిగి ప్రస్తుత అధ్యక్షుడు నికొలస్ మదురో గెలుపొందిన తర్వాత 58 ఏళ్ల మచాడో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఈ శాంతి బహుమతి దక్కడంపై మరియా కొరీనా స్పందిస్తూ.. 'స్వేచ్ఛ కోసం, ప్రజాస్వామ్యం కోసం పోరాడుతున్న వెనెజువెలా ప్రజలందరికీ ఈ గుర్తింపు గొప్ప ప్రేరణ ఇస్తుంది. లక్ష్యసాధనలో విజయానికి చేరువలో ఉన్నాం. ప్రపంచంలోని ప్రజాస్వామ్య దేశాలు మాకు మిత్రులు. ఈ పురస్కారాన్ని కష్టాల్లో ఉన్న వెనెజువెలా ప్రజలతోపాటు మా పోరాటానికి నిర్మాణాత్మక మద్దతు ఇస్తున్న ట్రంప్‌నకు అంకితం ఇస్తున్నా' అని అన్నారు.

# వికసిత్ భారత్‌లో రైతులది ముఖ్య భూమిక

**న్యూఢిల్లీ, నినాదం:**

దేశం వికసిత్ భారత్ వైపు అడుగులు వేయడంలో రైతులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడకుండా ఉండాలంటే.. కేవలం వరి, గోధుమ పంటల పైనే కాకుండా ప్రొటీన్ అధికంగా లభించే పప్పులకు సంబంధించిన సాగును మరింత పెంచాలని రైతులకు సూచించారు. ప్రపంచ మార్కెట్‌లకు ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండిరచాలన్నారు. దేశంలో పంటల ఉత్పత్తికి అయ్యే ఖర్చులు తగ్గించి.. రైతుల ఆదాయం పెంచే దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో పదేళ్లలో వ్యవసాయ రంగంలో కేవలం రూ.5 లక్షల కోట్ల సబ్సిడీలు ఇస్తే.. తమ ప్రభుత్వం పదేళ్లలో రైతులకు రూ.13 లక్షల కోట్లకు పైగా సబ్సిడీలు ఇచ్చిందని పేర్కొన్నారు. న్యూఢల్లీలోని అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో శనివారం నాడు జరిగిన ప్రత్యేక కృషి ప్రోగ్రాంలో ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా గత నెలలో అమల్లోకి వచ్చిన జీఎస్‌టీ సంస్కరణతో రైతులు, దేశం లోని గ్రామీణ రంగానికి మరింత ప్రయోజనం చేకూరిందని మోదీ చెప్పారు. గత ప్రభుత్వాలకు వ్యవసాయం పై ఎలాంటి విజన్ లేదని విమర్శించారు. రైతుల ఆదాయం పెంచేందుకు, పంటల సాగు వ్యయం తగ్గించేందుకు గత పదేళ్లుగా ఎన్డీయే ప్రభుత్వం ఎరువులపై రూ.13లక్షల కోట్ల సబ్సిడీ ఇచ్చిందని ప్రధాని మోదీ అన్నారు. యూపీఏ పదేళ్లలో రూ.5 లక్షల కోట్లు మాత్రమే సబ్సిడీగా ఇచ్చిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు వ్యవసాయరంగానికి ప్రభుత్వం బాసటగా నిలుస్తోందని వివరించారు.




**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్స్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరుతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది)** నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేది: 07.01.2023 | డిమాండ్ నోటీసు తేది: 19.09.2025 |
|---|---|---|
| **1) ఉపేందర్ మరధపాఖు @అలియాస్ ఉపేందర్ మరదపాక @అలియాస్ ఉపేందర్ మర్రధపాఖు తండ్రి బ్రహ్మ చారి మర్రధ పాఖు @అలియాస్ బ్రహ్మ చారి మరధపాఖు @అలియాస్ మరదపాక బ్రహ్మ చారి,** వయస్సు: 40 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 1-6-645, ఇందిరా నగర్, రామాలయం దగ్గర, చైతన్యపురి, కొత్తపేట, సరూర్ నగర్, హైదరాబాద్-500060, బి/ఓ. "వైష్ణవి వుడన్ ఫర్నీచర్ వర్క్స్" యొక్క యజమాని, పై నివాస చిరునామా వలె, 7981832603/8. **2) గోవిందమ్మ మరదపాక భర్త బ్రహ్మ చారి ఎం,** వయస్సు: 55 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి నెం. 1-6-645, ఇందిరా నగర్, రామాలయం దగ్గర, చైతన్యపురి, కొత్తపేట, హైదరాబాద్-500060, 7981835536. **3) వాసుదేవ్ ముమ్మిడివారపు తండ్రి ముమ్మిడివారపు జగన్నాథం @ముమ్మిడివారి జగన్నాథం,** వయస్సు: 55 సంవత్సరాలు, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగి, నివాసం: ఫ్లాట్ నెం. 304, కొప్పుల టవర్స్, బుధా నగర్, బోడుప్పల్, రంగారెడ్డి-500092, ఓ/ఓ. "సర్వే ఆఫ్ ఇండియా" లో అసిస్టెంట్‌గా పని చేసున్నారు, ఉప్పల్, హైదరాబాద్, 9963966555 ...రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రావలసిన బకాయి మొత్తం రూ. 29,02,562/- | రుణము మొత్తం రూ. 15,00,000/- |

**CHKDPTF2202140003 - స్థిరాస్తి యొక్క వివరణ: షెడ్యూల్ "ఎ":** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఉప్పల్ మం॥ వద్ద సర్వే నెం. 212 లో 126 చ॥గ॥లు లేదా 105.3 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 3 దక్షిణ భాగములోని ఇంటి నెం. 1-6-645 (పాత నెం. 1-6-82/4/ఎ), పిటిఐఎన్ నెం. 1030105136 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 15'-0" వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 4, **ఉత్తరం:** ప్లాట్ నెం. 3 ఉత్తర భాగము, **దక్షిణం:** పొరుగువారి ఇల్లు.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 08.10.2025,
ప్రదేశం: హైదరాబాద్.

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్స్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరుతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది)** నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేది: 08.07.2023 | డిమాండ్ నోటీసు తేది: 19.09.2025 |
|---|---|---|
| **1) యూసుఫ్ సయ్యద్ తండ్రి జాఫర్ సయ్యద్,** వయస్సు 59 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, ఇంటి నెం. 13-3-1163/2, ముస్తాదిపుర, జియాగూడ, బస్ స్టాప్ దగ్గర, ఆసిఫ్ నగర్, హైదరాబాద్- 500006, బి/ఓ. "యూసుఫైన్ క్లాత్ స్టోర్" యొక్క యజమాని, నెం. 13-4-180/5, క్లాత్ మార్కెట్, సబ్జిమండి, ఆసిఫ్ నగర్, హైదరాబాద్-500006, 9290519980. **2) సమీనా సైదా @అలియాస్ సైదా సమీరా, తండ్రి సయ్యద్ యూసుఫ్,** వయస్సు 36 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి నెం: 13-3-1163/2, ముస్తాదిపుర, జియాగూడ, బస్ స్టాప్ దగ్గర, ఆసిఫ్ నగర్, హైదరాబాద్-500006, 6302172481. **3) సయ్యద్ శామీర్ తండ్రి సయ్యద్ యూసుఫ్,** వయస్సు 27 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 13-3-1162/2, ముస్తాదిపుర, జియాగూడ, బస్ స్టాప్ దగ్గర, ఆసిఫ్ నగర్, హైదరాబాద్-500006, 6302172481. **4) ముజీబ్ అహ్మద్ తండ్రి కులాం మహమ్మద్ @అలియాస్ గులాం మహమూద్,** వయస్సు 43 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 13-3-21/1, ముస్తాదిపుర, కార్వాన్ సాహు, ఆసిఫ్ నగర్, హైదరాబాద్-500006, బి/ఓ. "ఎం ఎస్ ఫుట్ వేర్" యొక్క యజమాని, జియాగూడ, హైదరాబాద్-500064, 6303604134. ...రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రావలసిన బకాయి మొత్తం రూ. 28,28,262/- | రుణము మొత్తం రూ. 1500000/- |

**IBPTMTF2301050002 - స్థిరాస్తి యొక్క వివరణ: షెడ్యూల్ "ఎ":** హైదరాబాద్ జిల్లా, ముస్తాదిపుర, జియాగూడ వద్ద 120.55 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 100.77 చ॥మీ॥ల విస్తీర్ణములో ఉన్న నివాస ఇంటి నెం. 13-3-1163/2 (పిటిఐఎన్ నెం. 1071314359) యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ఎండి ఖాజా ఇంటి నెం. 13-3-1163/3, **పడమర:** మున్న మియా ఇంటి నెం. 13-3-1163/1, **ఉత్తరం:** ఎండి సలీమ్ ఇంటి నెం. 13-3-21/1/4, **దక్షిణం:** పబ్లిక్ రోడ్డు.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**


తేది: 08.10.2025,
ప్రదేశం: హైదరాబాద్.

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్


# పదేళ్లలో కాళేశ్వరం కడితే..మూడేళ్లకే కూలింది

**హనుమకొండ, నినాదం:**

తెలంగాణ నీటి హక్కులను కాపాడేందుకు తాము పోరాడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్ట్‌పై కేంద్రానికి ఇప్పటికే లిఖిత పూర్వక ఫిర్యాదు చేశామని చెప్పారు. అలాగే ఆలమట్టి ఎత్తు పెంపునకు వ్యతిరేకంగా కూడా తాము ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో కట్టకుండా చూస్తామని మంత్రి ఉత్తమ్ ప్రకటించారు. అయితే నీటి పంపకాల పంచాయతీలో మంత్రి హోదాలో హాజరైన ఏకైక వ్యక్తిని తానేనని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. మీరు నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికి రాకుండా పోయిందంటూ హరీశ్ రావుకు చురకలంటించారు. ఈ 22 నెలల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్ నయాపైసా కూడా పనికి రాలేదన్నారు. మంత్రి సీతక్కతో కలిసి హనుమకొండలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగంగా ఉంది. మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజీల నుంచి చుక్కనీరు లిఫ్ట్ చేయకుండా మేం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ మూడో పంటలో కూడా భారతదేశంలో అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సృష్టించింది. ఈ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 108.5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పడుతోంది. దాంట్లో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయబోతోంది. భారత దేశంలో ఇంత ధాన్యం ఇప్పటి వరకు ఏ రాష్ట్రం కొనుగోలు చేయలేదని మంత్రి వివరించారు. హరీశ్ రావు మంత్రిగా ఉన్న సమయంలో గోదావరి జలాలను ఆంధ్రకు అప్ప జెప్పారని గుర్తు చేశారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ వాటా నీటిని తాము కాపాడుకుంటామని తెలిపారు. తప్పుడు మాటల ద్వారా అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారంటూ హరీశ్ రావుపై మండిపడ్డారు. తెలంగాణ నీటి హక్కులను కాపాడడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బీఆర్ఎస్ కట్టిన ఏకైక కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ కూలిపోయిందని వ్యంగ్యంగా అన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ తుమ్మడిహెట్టి వద్ద తట్టెడు మట్టి ఎత్తలేదని విమర్శించారు. గోదావరి జలాల విషయంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తెలంగాణకు మేలు జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. హరీశ్ రావు మాట్లాడిన మాటలలో వాస్తవాలు ఏమి లేవని.. ఈ తరహా ప్రచారాన్ని మానుకోవాలంటూ ఆయనకు ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. దేశంలోనే అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డుల కెక్కిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. త్వరలో ధాన్యం కొనుగోళ్లు కూడా ప్రారంభమవుతాయన్నారు.గోదావరి, కృష్ణా జలాల విషయంలో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందంటే అది భారత రాష్ట్ర సమితి పాలనలోనే. కృష్ణా జలాల్లో 511 టీఎంసీలు ఏపీ ప్రభుత్వం తీసుకోవచ్చని, తెలంగాణకు కేవలం 299 టీఎంసీలు చాలని సంతకాలు చేసింది కేసీఆర్ ప్రభుత్వమే. మన నీటి హక్కులు కాపాడే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ముందుకెళ్తున్నాం. నీటి వాటాల విషయంలో మాజీ మంత్రి హరీశ్‌రావు చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవాలే. గోదావరి` బనకచర్ల ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకిస్తోంది. ఇదే విషయాన్ని గతంలో అనేక సార్లు చెప్పాం. కర్ణాటకలో అల్మట్టి డ్యాం ఎత్తు పెంపును కూడా




వ్యతిరేకిస్తున్నాం. కృష్ణా జలాల్లో 70 శాతం తెలంగాణకే కేటాయించాలని మేం వాదనలు వినిపిస్తున్నాం. పదేళ్లలో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రమే నిర్మించింది. అది కూడా మూడేళ్లకే కూలిందని మంత్రి ఉత్తమ్ అన్నారు. అవాస్తవాలు మాట్లాడుతూ.. తమ ప్రభుత్వాన్ని బద్నాం చేయడం మానుకోవాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి. హరీశ్ రావుకు తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. అబద్దాలను ప్రచారం చేస్తూ ఆరోపణలు చేయడం సరికాదంటూ హరీశ్ రావుకు ఆయన హితవు పలికారు. బనకచర్లపై హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండిరచారు. అంతేకాదు.. బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణానికి పార్టీ వ్యతిరేకమని తాము మొదటి నుంచి చెబుతున్నామని గుర్తు చేశారు.

# భవిష్యత్ అమెరికా పెట్టుబడులకు ఆకర్షణీయమైన గమ్యస్థానం హైదరాబాద్





హైదరాబాద్, అక్టోబర్ 11(నినాదం) : హైదరాబాద్‌లో వాణిజ్య సంబంధాలను పటిష్టం చేయడానికి ఉద్దేశించిన ఉన్నత స్థాయి అమెరికా ప్రతినిధి బృందం సమావేశాన్ని నిర్వహించడం పట్ల ఐ.ఆర్.ఏ. రియల్టీ, కృష్ణ చైతన్య బాలం, నరసింహ రెడ్డి కొట్టే సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐ.ఆర్.ఏ. రియల్టీ కార్యాలయంలో నిర్వహించారు, దీనికి ఇండియా ఫౌండేషన్ అధ్యక్షులు రామ్ మాధవ్ యొక్క మద్దతు కీలకం. అంతర్జాతీయ సహకార చర్చలకు ఈ వేదిక ఉపకరించిందని నిర్వాహకులు భావించారు. అమెరికా ప్రతినిధి బృందానికి హడ్సన్ ఇన్స్టిట్యూట్‌కు చెందిన వాల్టర్ రస్సెల్ మీడ్ కోహోస్టింగ్ చైర్మన్ హార్డన్ కో నాయకత్వం వహించడం ఈ సమావేశం ప్రాముఖ్యతను పెంచింది. వీరిద్దరూ సరిహద్దుల మీదుగా చర్చలను ముందుకు నడిపించడంలో ప్రధాన పాత్ర పోషించారని నిర్వాహకులు తెలిపారు. నిర్వాహకులలో ఒకరైన నరసింహ రెడ్డి కొట్టే, సాంకేతిక, ఆరోగ్య సంరక్షణ, ఫార్మా, రియల్ ఎస్టేట్ రంగాలలో హైదరాబాద్ ప్రాముఖ్యత పెరుగుతోందని వివరించారు. ఆలోచనలు కార్యరూపం దాల్చే సజీవ కేంద్రంగా హైదరాబాద్ నిలుస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. నగరానికి ఉన్న గ్లోబల్ విజన్‌ను సాధించాలంటే విధానం, ఆవిష్కరణ, పరిశ్రమ నాయకత్వం మధ్య సమన్వయం అవసరమని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల భారత ప్రధాని, మంత్రులు, ముఖ్యమంత్రిని కలుసుకున్న బృందానికి ఆతిథ్యం ఇవ్వడం తమ అదృష్టమని తెలిపారు. ఆ కీలక చర్చలు వేసిన బలమైన పునాదిని ఈ సమావేశం కొనసాగిస్తోందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఇండియా ఫౌండేషన్ సభ్యుడు అయిన కృష్ణ చైతన్య బాలం, భారత-అమెరికా సంబంధాల బలోపేతానికి ఈ సమావేశం దోహదపడిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పెట్టుబడి అవకాశాలు, ఆవిష్కరణ ఆధారిత వృద్ధి, భవిష్యత్ సహకారాలపై లోతైన చర్చలు ఫలవంతమయ్యాయి. భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక సాంకేతిక కేంద్రంగా హైదరాబాద్ ఎదుగుతున్న ఈ సమావేశ ప్రాముఖ్యతను తెలియజేసింది. ప్రతినిధులు హైదరాబాద్‌లోని బలమైన వ్యాపార వాతావరణం, నైపుణ్యం కలిగిన టాలెంట్ పూల్, విధాన వ్యవస్థ పట్ల ఆశావాదం వ్యక్తం చేశారని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్ అమెరికా పెట్టుబడులకు హైదరాబాద్‌ను ఆకర్షణీయమైన గమ్యస్థానంగా వారు పేర్కొన్నారు. ఐ.ఆర్.ఏ. రియల్టీ సీ.ఈ.ఓ. నర్సి రెడ్డి పోషం మాట్లాడుతూ, ప్రతిష్ఠాత్మక హడ్సన్ ఇన్స్టిట్యూట్ ఇతర అమెరికా ప్రముఖులకు ఆతిథ్యం ఇవ్వడం తమకు గౌరవమని తెలిపారు. వాణిజ్య రంగంలో రెండు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేసే చర్చలకు సహకరించడం ఆనందంగా ఉందన్నారు. హైదరాబాద్ ప్రస్తుతం గ్లోబల్ దృష్టిని ఆకర్షిస్తూ, ఐ.టీ. మరియు ఫార్మా వంటి రంగాలలో స్థిరమైన వృద్ధికి ఒక మోడల్‌గా అవతరించిందని ఆయన వివరించారు. రియల్ ఎస్టేట్ ద్వారా ఈ అభివృద్ధికి సహకరించడం తమకు గర్వకారణమని, ఈ చర్చలు భవిష్యత్తులో సార్థక భాగస్వామ్యాలుగా మారతాయని ఆశిస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. అమెరికా ప్రతినిధుల బృందంలో హార్డన్ కో, కేత్రిన్ కో, వాల్టర్ రస్సెల్ మీడ్, నాగ్రో విల్సన్, మైకేల్ వాట్సన్, విలియం డెక్సెల్, కృష్ణ చైతన్య బాలం, రావెనెల్ కర్రీ, మాథ్యూ కాంటినెట్టి, మైకేల్ డోరన్, సారా స్కైర్లా, మార్క్ రోసెన్‌బ్లాట్, షాన్ హంటర్, లోరీ హంటర్, హనీర్ బిల్లింగ్స్లీ, లూసీ బిల్లింగ్స్లీ వంటి ప్రముఖులు ఉన్నారు. ఈ సంవాదం పరస్పర అనుబంధాన్ని బలోపేతం చేసి, హైదరాబాద్, అమెరికా మధ్య సుస్థిర సంబంధాలను మరింత దృఢపరిచిందని నిర్వాహకులు తెలిపారు.


## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై- 600015,
www.hindujahousingfinanace.com
CIN U65922TN2015PLC10093

అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలను హెచ్చరించడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/ రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ శివరాములు బోగరం, తండ్రి బాలప్ప, ...రుణగ్రహీత 2. శ్రీమతి విజయ లక్ష్మి బోగరం, శివరములు, ...సహ-రుణగ్రహీత నివాసం: ఇంటి నెం: 1-14, అమ్మికుంట గ్రామం, కోస్గి మండలం, నారాయణపేట జిల్లా, తెలంగాణ- 509210. రుణ ఖాతా నెం.లు AP/HDB/MBNR/A000000990 | 17/06/2025 రూ.7,71,370/- (రూపాయలు ఏడు లక్షల డెబ్బై ఒక వేల మూడు వందల డెబ్బై మాత్రమే) | 09-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): నారాయణపేట్ జిల్లా, కోస్గి మండలం, అమ్మికుంట గ్రామం వద్ద ఉన్న 775 చ.అ.ల విస్తీర్ణము నిర్మాణము మొత్తం 127.44 చ.గ.ల ప్లాట్ ఏరియా, ఇంటి నెం. కొత్తది 1-14, పాతది 1-09 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఎం. బాషప్ప ఇల్లు, దక్షిణం: గాజుల రామప్ప ఇల్లు, తూర్పు: బి. ఆంజనేయులు ఇల్లు, పశ్చిమం: సిసి రోడ్ | | |
| 2 | 1. శ్రీమతి ఫరీదా బేగం, భర్త ముక్తుమ్ పాషా ...రుణగ్రహీత 2. శ్రీ ముక్తుమ్ పాషా పింజారి, ... సహ-రుణగ్రహీత నివాసం: ఇంటి నం: 20-115/సి/1/ఎ/1, బిసి కాలనీ, కోస్గి టౌన్ మరియు మున్సిపాలిటీ, నారాయణపేట జిల్లా, తెలంగాణ,509339. రుణ ఖాతా నెం.లు AP/HDB/MBNR/A000000722 | 17/06/2025 రూ.7,14,810/- (రూపాయలు ఏడు లక్షల పద్నాలుగు వేల ఎనిమిది వందల పది మాత్రమే) | 09-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): నారాయణ్‌పేట్ జిల్లా 509339, కోస్గి టౌన్ మరియు మునిసిపాలిటీ వద్ద ఉన్న 120 చ.గ.ల విస్తీర్ణముతో ప్లాట్ నెం. 38, సర్వే నెం. 1738, ఇం.నెం. 20-115/సి/1/ఎ యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.39, దక్షిణం: ప్లాట్ నం.37, తూర్పు: ప్లాట్ నం.29, పశ్చిమం: ప్రతిపాదిత 20 అడుగుల రోడ్డు. | | |
| 3 | 1. శ్రీ నారాయణమ్మ కూర, ...రుణగ్రహీత 2. శ్రీ. రవి కూర 3. శ్రీ నర్సిములు కూర ...సహ-రుణగ్రహీత నివాసం: ఇంటి నెం. 17-110/ఎ, మున్నూరు వీధి, కోస్గి టౌన్ & మండలం, నారాయణ్‌పేట్ జిల్లా, తెలంగాణ-509339. రుణ ఖాతా నెం.లు AP/HDB/MBNR/A000000530 | 20/06/2025 రూ.5,39,971/- (రూపాయలు ఐదు లక్షల ముప్పై తొమ్మిది వేల తొమ్మిది వందల డెబ్బై ఒకటి మాత్రమే) | 09-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): రిజిస్ట్రేషన్-సబ్ జిల్లా నారాయణ్‌పేట్ పరిధి క్రింద తెలంగాణ, నారాయణ్‌పేట్ జిల్లా, కోస్గి టౌన్ మరియు మున్సిపాలిటీ వద్ద ఉన్న 340 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్‌తో గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియాతో 167.2 చ.గ.ల విస్తీర్ణము గల నెం. 17-110/ఎ గల గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: అనంతయ్య ఇల్లు, దక్షిణం: రహీం ఖాన్ ఓపెన్ ప్లేస్, తూర్పు: సిసి రోడ్, పశ్చిమం: 3 అడుగుల సెరి & వెంకటమ్మ ఇల్లు | | |
| 4 | 1. శ్రీ చంద్రశేఖర్ మ్యాదారి ... రుణగ్రహీత 2. శ్రీమతి లింగమ్మ మ్యాదారి ... సహ-రుణగ్రహీత నివాసం: ఇంటి నెం. 21-28/5/1/ఎ, కోస్గి మున్సిపాలిటీ మరియు పట్టణం, నారాయణపేట జిల్లా, తెలంగాణ-509339. రుణ ఖాతా నెం.లు AP/HDB/MBNR/A000000696 | 20/06/2025 రూ.26,67,154/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల అరవై ఏడు వేల నూట యాభై నాలుగు మాత్రమే) | 09-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): తెలంగాణ రాష్ట్రం, నారాయణపేట జిల్లా, కోస్గి టౌన్ & మండలం, సూర్య నగర్ కాలనీలో ఉన్న సర్వే నెం: 1820/B/UU, 1820/B2/UU, 1820/B2/UU లోని 150 చ.గ.ల విస్తీర్ణంలో ఉన్న ప్లాట్ నెం: 13, ఇంటి నెం: 21-28/5/1/ఎ యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 20 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ఎంబిఎన్‌ఆర్- కోడంగల్ 100 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.12, పశ్చిమం: ప్లాట్ నెం.14 | | |
| 5 | 1. శ్రీ ఆశప్ప లక్కాయపల్లె, ...రుణగ్రహీత 2. శ్రీమతి చెన్నై లక్కాయపల్లె, భర్త ఆశప్ప ... సహ-రుణగ్రహీత ఇంటి నెం. 13-48/1, భీమ్పూర్ గ్రామం, మద్దూర్ మండలం, నారాయణపేట జిల్లా, తెలంగాణ-509210. రుణ ఖాతా నెం.లు AP/HDB/MBNR/A000000932 | 17/06/2025 రూ.6,24,761/- (రూపాయలు ఆరు లక్షల ఇరవై నాలుగు వేల ఏడు వందల అరవై ఒకటి మాత్రమే) | 09-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): తెలంగాణ, నారాయణ్‌పేట్ జిల్లా, మద్దూర్ మండలం, భీమ్‌పూర్ గ్రామం వద్ద ఉన్న 161.64 చ.గ.ల మొత్తం విస్తీర్ణము ఏరియా 193.33 చ.గ.ల ప్లాట్ మొత్తంలోని ఇంటి నెం. 1-82 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: జిపి రోడ్డు, దక్షిణం: వెంకటయ్య భూమి, తూర్పు: యజమానుల ఓపెన్ ప్లేస్, పశ్చిమం: జిపి రోడ్డు | | |

ప్రదేశం: తెలంగాణ,
తేది: 12.10.2025

(అధీకృత అధికారి),
హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

హెడ్ ఆఫీస్: లెవల్-3, వోకార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రాకుర్ల కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబయి-400051, టెలి: 022 4241 0400, 022 4060 3100, వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction.
బ్రాంచ్ ఆఫీస్ చిరునామా: ఇం.నెం. 12-45/5, రెడ్డి కాంప్లెక్స్, మొదటి అంతస్తు, బస్టాండ్ ప్రక్కన, హుస్నాబాద్.

అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(6)

దిగువవారికి, రుణగ్రహీతలు/హామీదారుల యొక్క వివరములు: 1) లత కుతాడి భర్త శ్రీనివాస్, వయస్సు: 40 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం (మెస్సర్స్ శ్రీ రాజ రాజేశ్వర బ్రిక్స్ ఇండస్ట్రీ), ఇం.నెం. 3-75, వెంకపల్లి, సైదాపూర్, కరీంనగర్, సెల్: 9959466502, పిన్‌కోడ్: 505472 మరియు ఇంకా ఇక్కడ కూడా లత కుతాడి భర్త శ్రీనివాస్, వయస్సు: 41 సంవత్సరాలు, సబ్ జిల్లా హుస్నాబాద్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ పరిధి, కరీంనగర్ జిల్లా, వి-సైదాపూర్ మం॥, వెంకేపల్లి గ్రా॥ వద్ద సర్వే నెం. 486అ/సి/1లో 242.00 చ॥గ॥లు లేదా 202.31 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాటు (రుణగ్రహీత). 2) కుతాడి చక్రపాణి తండ్రి శ్రీనివాస్, వయస్సు: 20 సంవత్సరాలు, వృత్తి: బ్రిక్స్ ఇండస్ట్రీ, ఇం.నెం. 3-75, వెంకపల్లి, సైదాపూర్, కరీంనగర్, సెల్: 9959466502, పిన్‌కోడ్: 505472 (సహ-రుణగ్రహీత/హామీదారు), 3) సోమల్ల రాజు తండ్రి మల్లయ్య, వయస్సు: 36 సంవత్సరాలు, వృత్తి: మార్కెట్, ఇంటి నెం. 2-40, వెంకపల్లి, సైదాపూర్, కరీంనగర్, సెల్: 9666814195, పిన్‌కోడ్: 505472 (హామీదారు).

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కు రావలసిన బకాయి వసూలు చేసుకునే నిమిత్తం ఖాతా నెం. HUNBDTF2307030001 కలిగిన లత కుతాడి (రుణగ్రహీత/హామీదారు)కి చెందిన ఆస్తి అమ్మకం.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, హుస్నాబాద్ - బ్రాంచ్ వారికి రావలసిన బకాయి రూ. 32,13,878/- (రూపాయలు ముప్పై రెండు లక్షల పదమూడు వేల ఎనిమిది వందల డెబ్బై ఎనిమిది మాత్రమే)లను నిర్ణీత సమయంలోగా చెల్లించవలసిందిగా కోరుతూ 12.11.2024న డిమాండ్ నోటీసు జారీ చేసియున్నారు, మీరు సదరు నోటీసులో ఇచ్చిన సమయములోపల చెల్లించడములో విఫలమైనందున అధీకృత అధికారి & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడే చట్టములోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ ఆస్తులను తేదీ: 27.01.2025న లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు. సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్నప్పటికీ మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కు చెల్లించవలసిన బకాయిలు చెల్లించలేదు. కావునా ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్ముటకు తప్పనిసరి అయినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరతో పాటు ఇ-వేలం తేదీ మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును.

అందుచేత ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెందిన బకాయి మొత్తము, తదుపరి వడ్డీ, ధరలు, చార్జీలు మరియు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారిచే ఖర్చు చేయబడిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్ణీత గడువులోగా మీ ఆస్తిని విడిపించుకొనవచ్చును.

ఆస్తి యొక్క షెడ్యూల్: (ఆస్తి యజమాని పేరు లత కుతాడి. తనఖాపెట్టబడిన దస్తావేజు తేది: 04.07.2023, తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 2594/2023, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది (హుజురాబాద్)). రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3560/2023, హుజురాబాద్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది.

స్థిరాస్తి యొక్క షెడ్యూల్

సబ్ జిల్లా హుజురాబాద్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ పరిధి, కరీంనగర్ జిల్లా, వి-సిద్దాపూర్ మం॥, వెంకేపల్లి గ్రా॥ వద్ద సర్వే నెం. 486అ/సి/1లో 242.00 చ॥గ॥లు లేదా 202.31 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాటు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కొత్త మధుసూదన్ రెడ్డి ఖాళీ భూమి, పడమర: గ్రామ పంచాయతీ రోడ్డు, ఉత్తరం: దాత ఇం.నెం. 3-74/14/2, దక్షిణం: వెల్ది రవి ఖాళీ స్థలం.

గమనిక: "చెన్నైలోని NCLT వారి ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"ను "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"గా విలీనం చేయబడింది. తదనంతరం 30.11.2022 నాటి పేరు మార్పు సర్టిఫికెట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం 30.11.2022 నుండి "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది.

తేది: 10.10.2025
ప్రదేశం: హుజురాబాద్

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్


# రైతుల పక్షపాతి మోదీ




**1.7 కోట్ల మంది రైతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకే ధన్ ధాన్య క్రుషి యోజన అమలు**

**లక్షమంది పాడి రైతులతో నడుస్తున్న సంస్థ**

**రూ.90.70 కోట్ల నిధులతో నిర్మించిన ఆటోమెటిక్ పెరుగు కేంద్రాన్ని ప్రారంభించిన**

**కేంద్ర మంత్రి బండి సంజయ్**

కరీంనగర్, అక్టోబర్ 11(నినాదం) : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రైతుల పక్షపాతి అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. అంతర్జాతీయ మార్కెట్లో యూరియా ధరలు ఆకాశన్ని అంటుతున్నా ధరలు పెంచకుండా ఆ మొత్తాన్ని కేంద్రమే భరిస్తూ సబ్సిడీ ధరకే యూరియాను అందిస్తున్నారని తెలిపారు. దేశంలోని 1.7 కోట్ల మంది రైతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఏటా రూ.24 వేల కోట్ల నిధులతో ధన్ ధాన్య క్రుషి యోజన పథకాన్ని నేటి నుండి అమలు చేస్తుండటం శుభ పరిణామ మన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ఢిల్లీలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు సంబంధించి రూ.42 వేల కోట్ల విలువైన అనేక ప్రాజెక్టులను ప్రారంభించారు. దీంతోపాటు ప్రధానమంత్రి ధన ధాన్య క్రుషి యోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లోని తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలోని కరీంనగర్ మిల్క్ డెయిరీ ప్లాంట్ వద్ద వీక్షించారు. అనంతరం కేంద్రం, జపాన్ ఇంటర్నేషనల్ సంస్థ జికా ఆర్ధిక సహకారంతో రూ.90 కోట్ల 70 లక్షలకుపైగా నిధులతో నిర్మించిన ఆటోమెటిక్ కర్డ్ ప్లాంట్ ను కేంద్ర మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ మాట్లాడుతూ, ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో ఈరోజు రూ.42 వేల కోట్ల విలువైన అనేక పథకాలను ప్రారంభించుకోవడం గొప్ప విషయం. ప్రధానమంత్రి ధన్ ధాన్య క్రుషి యోజన పథకాన్ని కూడా ఈరోజు ప్రారంభం కావడం చాలా సంతోషంగా ఉంది. దేశంలోని 100 జిల్లాలను ఎంపిక చేసి 1 కోటి 70 లక్షల మంది రైతులను అన్ని విధాలా ఆదుకుని లాభాలు కలిగించేందుకే ఈ స్కీంను అమలు చేయడం ఆనందంగా ఉంది. అదే విధంగా తెలంగాణలో 4 జిల్లాల్లో(గద్వాల్, నారాయణ పేట, నాగర్ కర్నూలు, జనగాం) నేటి నుండి అమలు.. ఏటా 24 వేల కోట్ల చొప్పున 6 ఏండ్ల పాటు నిధుల కేటాయింపు. రాజేశ్వరరావు అంటే ఎవరూ గుర్తుపట్టరు. కానీ కరీంనగర్ డెయిరీ రాజేశ్వర్ రావు అంటే అందరికీ సుపరిచితులే. కరీంనగర్ డెయిరీని కష్టపడి ఈ స్థాయికి తీసుకురావడంవల్లే ఆయనకు ఆ పేరు వచ్చింది. కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ కరీంనగర్ డెయిరీ 27 ఏళ్ల చరిత్ర ఉంది. పాల వ్యాపారంలోకి వచ్చి కోఆపరేటివ్ యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నికై కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ 2012లో ను ఏర్పాటు చేసి ఈరోజు ప్రతిరోజు 2 లక్షల లీటర్ల పాలను సేకరించడంతోపాటు 40 లక్షల లీటర్ల పెరుగును విక్రయించడం మామూలు విషయం కాదు. 600 మందికి ప్రత్యక్షంగా 5 వేల మందికి పరోక్షంగా ఉపాధి కల్పించడంతోపాటు లక్ష మంది పాడి రైతులనుండి పాలను కొనుగోలు చేసి వారి జీవితాలకు భరోసా ఇస్తున్న సంస్థ యాజమాన్యానికి నా హృదయ పూర్వక అభినందనలు. ఇవన్నీ గమనించిన మోదీ ప్రభుత్వం ఇలాంటి సంస్థలకు అండగా ఉంటుంది. కరీంనగర్ డెయిరీ పనితీరును చూసి మోదీ ప్రభుత్వం 2021లోనే 3 లక్షల లీటర్ల పాల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు సాయం అందించింది. కరీంనగర్ డెయిరీ ప్రొడక్ట్స్ ను ఆపేందుకు ప్రభుత్వంలోని కొందరు ప్రయత్నిస్తున్నట్లు నా దృష్టికి వచ్చింది. నేను రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడతాను. కరీంనగర్ డెయిరీ ప్రొడక్ట్స్ ను ఆపొద్దని, మరింతగా విస్తరిస్తూ ప్రజలకు సేవలందించేలా చూడాలని అన్నారు.


**IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURTS:: AT SECUNDERABAD**

OS NO. 1110/ 2021

Between:
State Bank of India
SME Centre Secunderabad ...Plaintiff

And

M/s Avijas Sound and Events and another ...Defendants

To
1.M/s Avijas Sound and Events Rep. by its prop. Yacob Avija Shop No.55, 3rd floor, United Arcade, Pillar-143, Attapur, Rajendranagar, Hyderabad-64.

2.Mr. Yacob Avija S/o R Avija Shop No.55, 3rd floor, United Arcade, Pillar-143, Attapur, Rajendranagar, Hyderabad-64.

Take notice that the above named plaintiff instituted the suit against both of you for recovery of Rs 1,26,863-00 Ps. You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on 23-10-2025 at 10.30 AM. Take notice that in default of your appearance the suit will be heard and decided in your absence.

By order of the Court.
Ms. D.K Lakshmi Kumari,
Flat No.304,
H.No. 8-90/34/5 & 8-90/35/5,
Manikanta Paradise Apartment,
Dwarakanagar, Phase-II,
Uppal, Hyderabad, Pin Code- 500 039.
Counsel For Plaintiff



## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

హెడ్ ఆఫీస్: లెవల్-3, వోకార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రాకుర్ల కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబయి-400051, టెలి: 022 4241 0400, 022 4060 3100, వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction.
బ్రాంచ్ ఆఫీస్ చిరునామా: ఇం.నెం. 5-6176, 12 & 3, మొదటి అంతస్తు, జ్యోతినగర్, గోదావరిఖని.

అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(6)

దిగువవారికి, రుణగ్రహీతలు/హామీదారుల యొక్క వివరములు: 1) మురళి దాది తండ్రి పోచం, వయస్సు: 39 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం (మెస్సర్స్ వాయుత్ర ఆయుర్వేదిక్ అండ్ ఆర్గానిక్ స్టోర్), ఇం.నెం. 4-93, పెంచికల్‌పేట, పేరపల్లె, కరీంనగర్, పిన్‌కోడ్: 505188, 2వ చిరునామా: ఇంటి నెం. 18-3-85/3, మార్కండేయ కాలనీ, గణేష్‌నగర్, గోదావరిఖని, కరీంనగర్, సెల్: 9618771122, పిన్‌కోడ్: 505209 [illegible]

విషయం: [illegible] ఖాతా నెం. GDVRKTF2212300003 [illegible]

[illegible] రూ. 29,64,837/- [illegible] 18.09.2024న డిమాండ్ నోటీసు [illegible] తేదీ: 12.02.2025న [illegible] 20.09.2025న [illegible]

[illegible]

తేది: 10.10.2025
ప్రదేశం: సుల్తానాబాద్

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

హెడ్ ఆఫీస్: లెవల్-3, వోకార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రాకుర్ల కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబయి-400051, టెలి: 022 4241 0400, 022 4060 3100, వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction.
బ్రాంచ్ ఆఫీస్ చిరునామా: ఇం.నెం. 8-4-34/3, [illegible] సిరిసిల్ల.

అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(6)

దిగువవారికి, రుణగ్రహీతలు/హామీదారుల యొక్క వివరములు: 1) ప్రేమ్ కత్తెర తండ్రి పోచయ్య, [illegible]

విషయం: [illegible] ఖాతా నెం. SIRCITF2306160009 [illegible]

[illegible] రూ. 31,37,491/- [illegible] 11.11.2024న డిమాండ్ నోటీసు [illegible] 19.02.2025న [illegible] 16.09.2025 [illegible]

ఆస్తి యొక్క షెడ్యూల్: [illegible] 17.06.2023, [illegible] 5037/2023, [illegible] 155.25 చ॥గ॥లు లేదా 129.80 చ॥మీ॥ [illegible] 257.38 [illegible]

[illegible]

తేది: 10.10.2025
ప్రదేశం: సిరిసిల్ల

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్


# భీమన్న చెంతకు రాజన్న ఉత్సవ మూర్తులు

**ఆర్జిత సేవలు ఆరంభం**

**పల్లకీ సేవ ఊరేగింపులో ప్రభుత్వ విప్**





వేములవాడ, అక్టోబర్ 11 (నినాదం) : దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా శనివారం రాజన్న ఆలయంలో ఉత్సవ మూర్తులను పల్లకీ సేవ ద్వారా ఊరేగింపుగా అనుబంధ భీమేశ్వరాలయానికి తరలించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో పాటు పలువురు రాజకీయ నాయకులు, ఆలయ ఈవో రమాదేవి, అధికారులు ఇట్టి పల్లకీ సేవ ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం భీమేశ్వరాలయంలో ఆర్జిత సేవలను ప్రభుత్వ విప్ ప్రారంభించారు. అర్చకుల వేదం మంత్రోచ్ఛారణల మధ్య ఆర్జిత సేవలైన కోడె మొక్కు, అభిషేకములు, అన్నపూజ, కుంకుమ పూజ, నిత్యా కళ్యాణం, చండి హోమం తదితర పూజలను భీమేశ్వరాలయంలో ప్రారంభించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి విస్తరణ లో భాగంగా రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు భీమేశ్వర ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రుల భక్తుల సమక్షంలో గత ఏడాది నవంబర్ 20 తేదీన రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారని, 42 కోట్లతో రోడ్డు వెడల్పు 76 కోట్లతో ప్రస్తుతం ఆలయ విస్తరణ చేస్తున్నామని తెలిపారు. శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధూశేఖర భారతి వారి అనుమతి సలహాలు సూచనలు తీసుకుని ఆలయ విస్తరణ చేపడుతున్నామన్నారు. రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్న క్రమంలో పరిరక్షణ కమిటీ సభ్యుల సూచనల సలహాలు తీసుకొని ముందుకు పోతున్నామని, రాజన్న భక్తులు పరిరక్షణ కమిటీ సభ్యులు అన్ని రకాల ప్రజలు రాజన్న ఆలయ అభివృద్ధి విషయంలో సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరారు. రానున్న మరో వంద సంవత్సరాల వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని, రోడ్డు వెడల్పు లో ప్రభుత్వ అధికారుల సహకారాలు మరవలేన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధి విషయంలో అదేవిధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలి అని కోరారు. ఈ నేల19న శృంగేరి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విదిశేఖర భారతి శర్మ వేములవాడ వచ్చి, రాజన్న ఆలయానికి వచ్చి స్వామివారి దర్శించుకుని పలు సూచనలు సలహాలు ఇవ్వనున్నారని తెలిపారు.

# గంజాయి రవాణా ముఠా అరెస్ట్

**రూ.1.11కోట్ల విలువైన 222 కిలోల గంజాయి స్వాధీనం**

**ఇద్దరు అరెస్ట్.. నలుగురు పరారీ..**

**చాకచక్యంగా పట్టుకున్న టాస్క్ ఫోర్స్, అశ్వారావుపేట పోలీసులు**

**అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్**



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్11(నినాదం) : సుమారు ఒక కోటి పదకొండు లక్షల రూపాయల విలువ గల 222 కిలోల ప్రభుత్వ నిషేదిత గంజాయిని టాస్క్ ఫోర్స్, అశ్వారావుపేట పోలీసులు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం ఉదయం 08:30 గంటల సమయంలో అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్.ఎస్.టి పేపర్ బోర్డు సమీపం లోని జంగారెడ్డి గూడెం రోడ్ నందు విశ్వసనీయ సమాచారం మేరకు కొత్తగూడెం టాస్క్ ఫోర్స్ పోలీసులు, అశ్వారావుపేట పోలీసులు వాహన తనిఖిలు చేపట్టారు. ఈ సమయంలో అనుమానాస్పదంగా జంగారెడ్డిగూడెం వైపు నుండి అశ్వారావుపేట వైపునకు పారిపోతున్న కారును వెంబడించి కొద్ది దూరంలో ఆపి విచారించారు. హైదరాబాద్ కు చెందిన ఊంగరాల సరిన్ కుమార్, బెల్లంపల్లికి చెందిన బాబర్ ఖాన్ గా గుర్తించి వారి కారులో ఉన్న 222 కిలోల బరువు గల 111 ప్యాకెట్ల నిషేదిత గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వీరు విశాఖపట్నం నకు చెందిన పంగి శ్రీను వద్ద 4 లక్షల రూపాయలకు కొనుగోలు చేసి, మహారాష్ట్ర రాష్ట్రం నాగపూర్ కు చెందిన ఇంతియాజ్ కు ఎక్కువ మొత్తానికి అమ్మడానికి వెళ్తుండగా పోలీస్ వారు పట్టుకోవడమైనది. స్థానిక సంస్థల ఎన్నికల నేపద్యంలో వాహనాల తనిఖీలు ఎక్కువగా ఉన్నాయని భావించి సరిన్ కుమార్ స్నేహితులైన హైదరాబాద్ కు చెందిన ఫీరోజ్, హైదరాబాద్ కు చెందిన సంతో ష్ లు ఇట్టి గంజాయి వాహనానికి మరో కారును పైలట్ వాహనంగా కూడా పెట్టుకున్నారు. గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వాహనాన్ని చాకచక్యంగా పట్టుకున్న అశ్వారావుపేట పోలీసు అధికారులు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు. పట్టుబడిన నిందితులపై ఆశ్వారావుపేట పోలీస్ స్టేషన్లో పలు సెక్షన్ల క్రింద సీఐ నాగరాజు రెడ్డి కేసు నమోదు చేశారు. గంజాయిని తరలించడానికి ఉపయోగించిన వాహనం కారుతో పాటు నిందితులు ఉపయోగించిన సెల్ ఫోన్లు, నగదు: రెండు సెల్ ఫోన్ లు, జివో రూటర్, 4000 రూపాయల నగదు ను కూడా స్వాదీనం చేసుకున్నారు. ఇద్దరు నిందితులు అరెస్ట్ చేయగా, మరో నలుగు రు పరారీలో వున్నారు. అరెస్ట్ అయిన సరిన్ కుమార్ పై గతములో రెండు ఎన్.డి.పి. ఎస్ కేసులు కూడా ఉన్నాయి. ఈ వాహన తనిఖీలలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమా కాంత్, ఎస్సైలు ప్రవీణ్,రామారావు, అశ్వారావుపేట ఎస్సై రామ్మూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి

**అప్పులు తీర్చలేక, వడ్డీలు కట్టలేక నానా ఇబ్బందులు**

**బిల్లులు చెల్లిస్తామని చెప్తూనే ప్రభుత్వం కాలయాపన**

**పెండింగ్ బిల్లులు చెల్లించాకే స్థానిక ఎన్నికలకు వెళ్లాలి..**

**ఉల్లేపల్లి మాజీ ఎంపీటీసీ భూక్య జ్యోతి**



డోర్నకల్/మరిపెడ అక్టోబర్ 11(నినాదం) : మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని ఉల్లేపెల్లి మాజీ ఎంపిటిసి భూక్య జ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆమె మాట్లాడుతూ చిన్న వయస్సులో ప్రజా సేవ చేసే అవకాశం వచ్చిందని మురిసిపోయి ఎన్నుకున్న ప్రజల కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సర్పంచ్లు, ఎంపిటిసిలు అప్పులు తీసుకొచ్చి గ్రామాలు, తండాలలో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. రూ. లక్షలు వెచ్చించి అభివృద్ధి పనులు చేసిన బిల్లులు పెండింగ్లో ఉన్నాయన్నారు. ప్రభుత్వం మారిపోవడం, పదవులు ముగిసిపోయి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న బిల్లులు చెల్లింపు సమస్య పరిష్కారానికి నోచుకోలేదన్నారు. ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో మాజీ సర్పంచ్లు, ఎంపిటిసిలు అనేక ఆర్ధిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. బిల్లులు రాక, అభివృద్ధి పనుల కోసం తెచ్చిన అప్పులకు వడ్డీ కట్టలేక అనేక మంది మాజీ సర్పంచ్, ఎంపిటిసిలు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ముందు పెండింగ్ బిల్లులు అందిస్తామని ప్రగ్భలాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే హామీని విస్మరించిందని ఆరోపించారు. పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని చెప్తూనే ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లులు విడుదల చేయకుండా ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణిగా వ్యవహరిస్తుందని దయ్యబట్టారు. ప్రజలపై, మాజీ సర్పంచ్లు, ఎంపిటిసిలపై ఏ మాత్రం ప్రేమ ఉన్నా ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని, లేనియెడల ఓట్ల కోసం వచ్చే పాలకులను తండాలు, గ్రామాలలో అడ్డుకుంటామని ఆమె హెచ్చరించారు.

## తొలిదశలో గుర్తిస్తే ఆర్థరైటిస్ నియంత్రణ సాధ్యం

### మెడికవర్ హాస్పిటల్స్ ఆర్థోపెడిక్ సర్జన్ డా. మణిదీప్ రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 11 (నినాదం) :** మోకాళ్లు, భుజాలు, మణికట్టులు వంటి కీళ్ల నొప్పులు తొలిదశలోనే గుర్తించి సరైన చికిత్స తీసుకుంటే ఆర్థరైటిస్ నియంత్రణ సాధ్యమని నిజామాబాద్ మెడికవర్ హాస్పిటల్స్ ఆర్థోపెడిక్ సర్జన్ డా.మణిదీప్ రెడ్డి అన్నారు. ఈ నెల 12న ఆదివారం ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మెడికవర్ హాస్పిటల్స్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్థోపెడిక్ సర్జన్స్ డా.మణిదీప్ రెడ్డి, డా.రామకోటేశ్వర రావులు మాట్లాడుతూ కీళ్ల నొప్పులు వృద్ధాప్యానికి మాత్రమే పరిమితం కావని ఆధునిక జీవనశైలిలో వ్యాయామం లోపం, అధిక బరువు, ఒత్తిడి కారణంగా యువతలో కూడా ఆర్థరైటిస్ కేసులు వేగంగా పెరుగుతున్నాయన్నారు. భారత్ లోనే సుమారు 18 కోట్ల మందికి పైగా ఈ వ్యాధితో బాధపడుతున్నారని అంచనా వేశారు. ఆర్థరైటిస్ అనేది కీళ్లలో వాపు, నొప్పి, గట్టిపడడం కలిగించే వ్యాధి అని దీనిలో ముఖ్యంగా రెండు రకాలు ఉంటాయన్నారు. ఆస్టియో ఆర్థరైటిస్ ఇది కీళ్ల కండరాలు దెబ్బతినడం వల్ల వస్తుందని, రుమటాయిడ్ ఆర్థరైటిస్ ఇది శరీర రోగనిరోధక వ్యవస్థ పొరపాటుగా కీళ్లను దాడి చేసే ఆటోఇమ్యూన్ వ్యాధి అన్నారు. తొలిదశలో గుర్తించి సరైన చికిత్స తీసుకుంటే కీళ్ల దెబ్బతినడం నివారించవచ్చని, కీళ్ల నొప్పులు, వాపు ఉదయం గట్టిపడడం వంటి లక్షణాలు రెండు వారాలకు మించి కొనసాగితే వైద్యుడిని సంప్రదించాలని తెలిపారు తగిన బరువును కాపాడుకోవడం, ప్రతిరోజూ తేలికపాటి వ్యాయామం చేయడం, సమతుల్య ఆహారం తీసుకోవడం, స్వచ్ఛందంగా మందులు వాడకపోవడం వంటి జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధి నియంత్రణలో ఉంటుంది అని తెలిపారు. ఆధునిక వైద్యపద్ధతులు కీళ్ల పునరుద్ధరణ శస్త్రచికిత్సలు ద్వారా ఆర్థరైటిస్ రోగులు కూడా సుఖమైన జీవితం గడపవచ్చన్నారు.

### ఎస్ఆర్, అల్‌ఫోర్స్ జూనియర్ కళాశాలలపై

## చర్యలు తీసుకోవాలి




**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 11 (నినాదం) :** ఫీజుల కోసం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. శనివారం పిడిఎస్ యూ ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపుడి రవికుమార్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో ధనార్జనే ధ్యేయంగా ఎస్ఆర్, కాకతీయ, అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలు పనిచేస్తున్నాయని దసరా సెలవుల అనంతరం విద్యార్థులు కళాశాలలకు వస్తే ఫీజులు కట్టలేదని విద్యార్థులను రాత్రి వరకు అమ్మాయిలని చూడకుండా బయట నిల్చో పెట్టి మానసిక ఇబ్బందులకు గురిచేస్తున్నారని, యాజమాన్యాల ఒత్తిడితో హాస్టల్స్ లో ఉన్న విద్యార్థులు బిక్కుబిక్కుమంటు గడుపుతున్నారని అనుమతులు లేకుండా ప్రతి యేటా బ్రాంచ్ లను విస్తరించుకొని విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అన్నారు. అనుమతులు లేని ఆల్ ఫోర్స్, ఎస్ ఆర్, కాకతీయ జూనియర్ కళాశాలలను సీజ్ చేయాలని యాజమాన్యాలపైన కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిచో జిల్లా కలెక్టర్ ని కలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు దేవిక, నిఖిల్, మనోజ్, సాయికిరణ్, ప్రసాద్, రతన్, సంతోష్, చరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## యోగా విద్యార్థులకు జీఎం అభినందన...



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్11(నినాదం):** సింగరేణి కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలోని జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ ఛాంబర్ నందు శనివారం అదియోగి పరమేశ్వరి ఫౌండేషన్" వారి ఆధ్వర్యంలో రేపు హైదరబాద్ మణికొండలోని భాష్యం బ్లూమ్ స్కూల్ నందు నిర్వహించబోయే 4వ రాష్ట్ర స్థాయి యోగా ఛాంపియన్ షిప్ కు సింగరేణి సేవా సమితి ద్వారా శిక్షణ పొంది, ఎంపికైన విద్యార్థులను జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ ప్రత్యేకంగా అభినంధించారు. ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ తో పాటు డిజిఎం(పర్సనల్) కేసా నారాయణ రావు, యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ, విధ్యార్థులు పాల్గొన్నారు.

# రైతును రాజును చేయాలన్నదే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి పొంగులేటి
### నేలకొండపల్లి మండలంలో
### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 11:(నినాదం):** రైతును రాజును చేయడం, పేదలకు సొంత ఇల్లు ఇవ్వడం ప్రతి అర్హుడికి రేషన్ కార్డు, సంక్షేమ ఫలాలు అందించడం ఇందిరమ్మ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు శనివారం మంత్రి నేలకొండపల్లి మండలంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.ముజ్జుగూడెం గ్రామంలో రూ.2.60 కోట్ల అంచనా వ్యయంతో ముజ్జుగూడెం%-%గువ్వలగూడెం బీటీ రోడ్డు, పైనంపల్లి గ్రామంలో రూ.15 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ముజ్జుగూడెం గ్రామానికి ఇప్పటివరకు రూ.3.68 కోట్లతో వివిధ రోడ్లు మంజూరు చేయగా కొంత మేరకు పనులు పూర్తి కాగా మరికొన్ని టెండర్ దశలో ఉన్నాయని మంత్రి తెలిపారు. పైనంపల్లి గ్రామంలో రూ.12.59 కోట్లతో రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడే సమయానికి ఆర్థిక పరిస్థితి ప్రతికూలంగా ఉన్నప్పటికీ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల అమలులో వెనుకడుగు వేయలేదని చెప్పారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కి గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అందుబాటులోకితీసుకువచ్చామని తెలిపారు.రైతుల రుణమాఫీ కింద ఇప్పటివరకు 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల మాఫీ చేయగా, 9 నెలల్లోనే ఈ సాయం అందించామని మంత్రి చెప్పారు. రైతు భరోసా సహాయాన్ని రూ.12 వేలకి పెంచి గత నెలలో 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు.రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా 11 లక్షల కొత్త రేషన్ కార్డుల జారీ పాత కార్డుల్లో 17 లక్షల కొత్త పేర్ల నమోదు వంటి సంక్షేమ చర్యలు కొనసాగుతున్నాయనివివరించారు. సన్నవడ్లు పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.500 బోనస్ మొదటి విడతగా అందించామని త్వరలో రెండో విడత అందిస్తామని మంత్రి తెలిపారు.గత ప్రభుత్వం పేదలకు సొంత ఇళ్లు ఇవ్వడంలో విఫలమైందని ప్రజా ప్రభుత్వం రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని చెప్పారు. పాలేరు నియోజకవర్గంలోనే 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని రాబోయే మూడు సంవత్సరాల్లో మూడు విడతల్లో అర్హులైన పేదలందరికీ ఇళ్లు అందజేస్తామని పేర్కొన్నారు.
ప్రతి సోమవారం లబ్ధిదారుల ఇళ్ళ నిర్మాణ పురోగతిని బట్టి నిధులు వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. పేదల పక్షపాతి ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజల మద్దతుతో మరింత బలపడుతుందని ప్రజలు ప్రభుత్వానికి అండగా నిలవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఎస్ఇ యాకోబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే
### ధన్‌పాల్ సూర్యనారాయణ



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 11 (నినాదం) :** కాంగ్రెస్ పార్టీ అంటేనే అవినీతికి కేరాఫ్ అడ్రస్ అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా అభివృద్ధి పనులు ఎక్కడా కనిపించడం లేదని, అవినీతి మాత్రమే విస్తరిస్తోందని ఆయన అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ధన్ పాల్ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచి నప్పటి నుండి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి దృష్టికి పలు సార్లు అంశాలు తీసుకువెళ్లినా, ప్రభుత్వం వాటిని పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని ఆయన తెలిపారు. ముఖ్యంగా బీజేపీ ఎమ్మెల్యేల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్బన్ నియోజకవర్గ అభివృద్ధిపై వివక్ష కొనసాగితే ఇక మేము మౌనంగానే ఉండమని, రోడ్లపైకి వచ్చి ప్రజలతో కలిసి నిరసన చేస్తామని ఆయన హెచ్చరించారు. శుక్రవారం జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి నిధుల మంజూరు కోరుతూ వినతి పత్రం అందజేశామని ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. అయితే ప్రభుత్వం నిర్లక్ష్యం కొనసాగితే ఇక ప్రజలతో కలిసి ఉద్యమం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని ఇటీవల వరదల వల్ల పంటలు నాశనం అయినా ప్రభుత్వం ఇప్పటికీ నష్టపరిహారం చెల్లించలేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ రైతు పక్ష పార్టీ కాదని రైతు బక్ష పార్టీ అని ఆయన వ్యాఖ్యానించారు. అర్హులైన లబ్ధిదారులకు వెంటనే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందించాలని గత 12 సంవత్సరాలుగా బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని విమర్శించారు. నిజామాబాద్ బస్టాండ్ శిథిలావస్థలో ఉందని, ప్రజలకు అన్ని సౌకర్యాలతో కూడిన కొత్త బస్టాండ్ నిర్మాణం తక్షణం చేపట్టాలని ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు. అలాగే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో యంత్రం డాక్టర్ల కొరత నివారణ అన్ని వైద్య సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్‌ఓబీ పనులకు కేంద్రం నిధులు కేటాయించినప్పటికీ బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేయకుండా పనులను నిలిపివేయడం వారి చేతకానితనానికి నిదర్శనమని ఆయన అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ, బీజేపీ సీనియర్ నాయకులు న్యాలం రాజు, బీజేపీ మండల అధ్యక్షులు ఆనంద్ రావు, నాగరాజు, తారక్ వేణు, భూపతి,మాజీ కార్పొరేటర్స్ మాస్టర్ శంకర్, సాయివర్ధన్, బట్టు రాఘవేందర్, నిచ్చేంగ్ లతా కృష్ణ, పుట్ట వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు ఆత్మవిశ్వాసంతో ఎదగాలి

### స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్11(నినాదం):** బాలికలు ఆత్మవిశ్వాసంతో ఎదగాలని స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు ఆకాంక్షించారు. ప్రపంచ బాలిక దినోత్సవం అక్టోబర్ 11 సందర్భంగా తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్, పాల్వంచలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలికల పట్ల సమాజంలో ఇంకా కొనసాగుతున్న అసమానతలు, వివక్ష, భద్రతా లోపాలు వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు అవగాహన అవసరమని తెలిపారు. బాలికల విద్య, వైద్యసేవలు, పోషణ, రక్షణ వంటి హక్కులను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతీ సంవత్సరం అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించడం వెనుక ఉద్దేశం, బాలికల హక్కుల పరిరక్షణతో పాటు సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పడమే అని తెలిపారు. సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కల్పించారు. బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గోపికృష్ణ మాట్లాడుతు ప్రతి బాలిక తన ప్రతిభతో సమాజంలో మార్పుకు దారితీయగలదని చెప్పారు. కాలం చాలా విలువైనదని విద్యార్థినులు పట్టుదల సమయస్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. బాలలు లేదా బాలికలు ప్రమాదంలో ఉన్నప్పుడు వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా అత్యవసర నంబర్లు 100, 112 ద్వారా సమాచారం ఇవ్వాలని బాలికలకు కోరారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ బాలల భద్రతలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ భాగం మాధవరావు, సి డబ్ల్యూ సి మెంబర్ సాదిక్ పాషా , కళాశాల ప్రిన్సిపల్ పి.అనురాధ, వైస్ ప్రిన్సిపల్ ఆర్.సంగీత, అధ్యాపకులు పుష్ప, రమ్య,సునీత విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరు ఘటనపై ఎస్పీకి రేగా ఫిర్యాదు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్11(నినాదం):** మణుగూరు పోలీస్ స్టేషన్లో జరిగిన సంఘటనపై జిల్లా ఎస్పీకి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ.. కమలాపురం గ్రామం నందు ఒక రైతు పై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అనుచరుడు గంట రమేష్ మణుగూరు పోలీసు స్టేషన్ సిఐ ముందు చేయి చేసుకుంటే, ఆ సిఐ ఏం చేస్తున్నాడని ప్రశ్నించారు. ఇసుక మాఫియా వారికి ఎందుకు ఒత్తాసు పలుకుతున్నాడని అడిగారు. దీనికి కారకులు ఐన వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండలం అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, టౌన్ అధ్యక్షులు కుంట లక్ష్మణ్, టౌన్ కోఆర్డినేటర్ నూకరపు రమేష్, మాజీ జెడ్పీటిసి పోషం నరసింహారావు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపల్లి యాదగిరి గౌడ్, మధు, బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు భోషెట్టి రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లోనే ఇసుక క్వారీ కాంట్రాక్ట్ దౌర్జన్యం

### ఇసుక ర్యాంపులను రద్దు చేయాలని
### కమలాపురం గ్రామస్తుల డిమాండ్
### అక్రమాలకు పాల్పడుతున్న గంటా రమేష్‌పై చర్య తీసుకోండి
### గురజాల గోపి డిమాండ్



**మణుగూరు, అక్టోబర్ 11 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో గోదావరి పరివాహక ప్రాంతమైన కమలాపురం గ్రామస్తులపై, ఇసుక క్వారీ కాంట్రాక్టర్ గంట రమేష్ స్థానిక పోలీస్ స్టేషన్ లోనే బాధితుల పై దౌర్జన్యం చేసి దాడి చేసిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని సీనియర్ కాంగ్రెస్ నాయకులు గురజాల గోపి స్పష్టం చేశారు. శనివారం రేణుక చౌదరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ......... ఇసుక కోరి అవతారమెత్తిన గంటా రమేష్ అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. ఇసుక కోరి కాంట్రాక్టర్ పేరుతో మణుగూరు నుంచి కమలాపురం వెళ్లే రహదారి మొత్తం ధ్వంసం అయిపోయిందని ఆయన పేర్కొన్నారు. ఇదే విషయమే గ్రామస్తులు ఇసుక లారీలను అడ్డగించగా బడా బాబుల అండదండలతో గ్రామస్తులపై దాడులకు దిగటం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇసుక లారీలు దాష్టికాన్ని నిలుపుదల చేయాలను కోరుతూ కమలాపురం గ్రామానికి చెందిన రైతు మునిగేల నాగేశ్వరరావు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా పోలీసులు ముందే ఇసుక కాంట్రాక్టర్ రమేష్ నాగేశ్వరావు పై దౌర్జన్యం చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఇసుక లారీలు వలన కమలాపురం గ్రామస్తులు మణుగూరు పట్టణానికి రాటానికి రహదారి మొత్తం ద్వంశమైపోయినట్లు గ్రామస్తులు ఆక్షేపిస్తున్న ఇసుక లారీలను దౌర్జన్యంగా నడిపిస్తున్న గంట రమేష్ కు ఎంత పెద్ద వ్యక్తులు మద్దతు ఉన్నా ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలు తిరుగుబాటు చేసే అవకాశం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. ఇసుక లారీలు ఎక్కడికక్కడే జామ్ అయిపోవడం రోడ్లు ధ్వంసం అయిపోయి గ్రామంలోని స్కూల్ బస్సులు గానీ స్కూలు విద్యార్థులు వెళ్లే అవకాశం లేకుండా పోతుందని గ్రామస్తులు తీవ్ర స్థాయిలో గల మెత్తారు. అయినా కాంట్రాక్టుకి కొంచెం కూడా దయాసుక్ర అనేది లేకుండా గ్రామస్తులు పై దాడులకు దిగటం ప్రజా స్వామ్యానికి గొడ్డలిపెట్టని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గంట రమేష్ పై క్రిమినల్ కేసు పెట్టి జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ తీవ్ర చర్యలు తీసుకోవాలని, అలాగే ఆయన బినామీ కాంట్రాక్టులకు కేటాయించిన ఇసుక క్వారీని రద్దు చేయాలని గురిజాల గోపి డిమాండ్ చేశారు. గంటా రమేష్ కమలాపురం ఏరియాలో సంచరిస్తే గ్రామస్తుల తీవ్రస్థాయిలో తిరుగుబడి తరిమి తరిమి కొడతారని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా గంటా రమేష్ కి సహకరించే బడా బాబులు పరిస్థితిని గమనించి ఆయనపై చర్యలు తీసుకోవాలని గురిజాల గోపి డిమాండ్ చేశారు. సమావేశంలో ఎండి షరీఫ్, పింగళి మాధవరెడ్డి, చారి అక్షర మహిళా మండల అధ్యక్షురాలు పూనెం సరోజ, ఎండి షబానా, కోరి శ్యామల, రెడ్డి బోయిన రేణుక, దేరంగుల సుజాత, వసంత, శైలజ, ఆకూరి సౌజన్య కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఖమ్మంలో పదిరోజుల శుభ్రత యజ్ఞం ప్రారంభం






### రోడ్లు, డ్రైన్లు మెరుస్తున్న నగరమే లక్ష్యం
### కలెక్టర్ అనుదీప్ నేతృత్వంలో భారీ పారిశుద్ధ్య డ్రైవ్

**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 11 (నినాదం):** ఖమ్మం నగరాన్ని మరింత శుభ్రంగా తీర్చిదిద్దేందుకు ఈ నెల 13 నుంచి పది రోజులపాటు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ప్రా రంభించనున్నట్లు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.శనివారం ఉదయం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి బైపాస్ రోడ్, సారధినగర్, ఎఫ్‌సిఐ గోదాం రోడ్‌లలో కాలినడకన పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించారు రోడ్ల ఇరువైపులా పేరుకుపోయిన చెత్త, పిచ్చి మొక్కలు, మట్టి, డ్రైన్ల పరిస్థితిని పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.తర్వాత ఎఫ్‌సిఐ గోదాం రోడ్డులో పవర్ స్వీపింగ్ యంత్రాల పనితీరునుపరిశీలించిన కలెక్టర్, ప్రధాన రహదారులు, సెంట్రల్ డివైడర్లు, జంక్షన్ల వద్ద పేరుకుపోయిన మట్టిని శుభ్రం చేయాలని సూచించారు. ఈ సందర్బంగా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి మాట్లాడుతూఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా చెత్త పేరుకుపోకుండా, మురుగునీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని,ప్రతి విభాగం జవాన్ వారీగా రోడ్లు, కాలువలు శుభ్రం చేసే కార్యాచరణరూపొందించాలని అన్నారు.ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌లో అదనపు కార్మికులు, జేసీబీలు, ట్రాక్టర్లు, స్వీపింగ్ యంత్రాలను వినియోగించాలని సూచించారు. డ్రైన్‌ల పూడికతీత రోజుకి రోజు పూర్తి చేసి,తీసిన మట్టిని అదే రోజు తరలించాలన్నారు. పబ్లిక్ పార్కులు, బస్ స్టాప్‌లు, పబ్లిక్ టాయిలెట్లు పూర్తిగా శుభ్రంగా ఉంచాలని, రోడ్లపై నిర్మాణ వ్యర్థాలు, పిచ్చి మొక్కలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫుట్‌పాత్‌లు, కూడళ్లు, డివైడర్లు శుభ్రంగా ఉంచాలని, ప్రధాన రహదారులపై గుంతలు లేకుండా ఆధునిక టెక్నాలజీతో మరమ్మత్తులు చేయాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ యజ్ఞంలా కొనసాగాలని,పది రోజుల డ్రైవ్‌తో ఖమ్మం నగరం కొత్త అందాన్ని సంతరించుకోవాల న్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ అనిల్‌కుమార్, మున్సిపల్ ఇఇ కృష్ణలాల్, గ్రీనరీ అధికారిణి రాధిక, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సూపర్వైజర్లు, జవాన్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## జస్టిస్ గవాయిపై దాడి అంటే రాజ్యాంగంపై దాడి



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 11 (నినాదం) :** జస్టిస్ గవాయి పై జరిగిన దాడికి నిరసనగా ఐద్వా నిజామాబాద్ జిల్లా కార్యదర్శి బెజుగాం సుజాత ఆధ్వర్యంలో మహిళా సంఘాలు ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సిపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆశ నారాయణ మాట్లాడుతూ ఈ దాడి జస్టిస్ గవాయి పై జరిగింది కాదని, మానవ హక్కులు భారత రాజ్యాంగంపై జరిగిన దాడి అని అన్నారు. మన భారతదేశం భారత రాజ్యాంగంపై ఆధారపడి నడుస్తుందని, భారత రాజ్యాంగానికి లోబడి న్యాయస్థానం నడుస్తుందని తెలిపారు. న్యాయవ్యవస్థకే అన్యాయం జరిగితే అవమానాలు జరుగుతే ఇక మిగతా డిపార్ట్మెంట్స్ కి సామాన్య ప్రజలకి ఎలాంటి పరిస్థితి ఉంటుందో ఊహించవచ్చు అన్నారు. నిజంగా మనువాద సిద్ధాంతకర్తలకు దేవుడి పైన అంత ప్రేమ ఉంటే విష్ణుమూర్తి తలను వారే ఏర్పాటు చేసుకుని గుడిని మళ్ళీ పునర్ధించుకొని పూజించుకుంటే సరిపోయేది కదా అని అన్నారు. దేవుడికి మనిషి సహాయం చేయడం ఏంటీ మనిషిని దేవుడు నడిపిస్తాడు కదా జస్టిస్ అన్న దాంట్లో తప్పేముంది ఎందుకు అంతగా అవమానించాల్సిన పరిస్థితి ఏర్పడింది అని ప్రశ్నించారు. గత 11 సంవత్సరాలుగా మానవ హక్కుల్ని కాలరాస్తూ అన్యాయాలు అవమానాలకు అడ్డగా భారతదేశం మారుతుందని అందులో ముఖ్యంగా దళితులపై దాడులు,హిందూ, ముస్లిం గొడవలు, కుల దురాంకార హత్యలు మనువాద సిద్ధాంతాన్ని నమ్ముకున్నటువంటి నాయకత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. నిజంగా దేశం పైన కేంద్ర ప్రభుత్వానికి అంత ప్రేమ ఉంటే దేశ ప్రజల మీద ముఖ్యంగా 80 శాతం ఉన్న హిందువుల మీద ప్రేమ ఉంటే నిరుద్యోగులకు ఉద్యోగం ఇయ్యాలని డిమాండ్ చేశారు. గుడులకు బదులుగా బడులు నిర్మించండి మహిళలపై జరుగుతున్న హత్యలు హత్యాచారాలు దాడులు హింస అరికట్టాలని తెలిపారు. నిత్యావసర ధరలు, పెట్రోల్, డీజిల్ ధరల్ని తగ్గించి నిరుపేదలకు చేతినిండా పని కల్పించాలన్నారు. ఇవన్నీ ప్రజలకు అందించిన తర్వాత మీ దేశభక్తిని చాటుకోండి అని మహిళా సంఘాలు ప్రజాసంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అనిత, ప్రగతిశీల మహిళా సంఘం అధ్యక్షురాలు గోదావరి, సునంద, నరసమ్మ, మైపాల్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి స్వరూప రాణి, అంజలి, ఐద్వా, జిల్లా కమిటీ సభ్యులు కవిత, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి గంగాధర్, రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కట్టుబడి ఉన్నాం



### బీజేపీ, బీఆర్ఎస్ కలిసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే కుట్ర చేస్తున్నాయి
### పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 11 (నినాదం) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్సీ, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శనివారం నగరంలోని ఆర్అండ్ బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో సుప్రీంకోర్టుకు వెళ్లి అప్పీల్ చేసే యోచనలో ఉన్నామన్నారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడంలో ప్రధాన ముద్దాయి బీజేపీయే అని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే కుట్ర చేస్తున్నాయని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే బనక చర్ల జీవోలు వెలువడ్డాయని పేర్కొన్నారు. ఆంధ్రా హక్కులను కాపాడతానన్నది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. జగన్‌తో కేసీఆర్ చెట్టాపట్టాలు వేసుకుని విందులు, వినోదాలు చేసుకున్నారని, ప్రజల హక్కుల విషయంలో మాత్రం మౌనం వహించారని మండిపడ్డారు. బనక చర్ల పై మంత్రులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లతో వివరించే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. కుల సర్వే చారిత్రాత్మక నిర్ణయమని పారదర్శకంగా నిర్వహించామన్నారు. మూడు చట్టాలు, ఒక ఆర్డినెన్స్ గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ లు బీసీల నోటి కాడ ముద్దను లాగే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. హైదరాబాద్ నుంచి ముంబై వయా నిజామాబాద్ రైల్వే లైన్ తో విషయమై సీఎంతో చర్చించానని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా కృషి చేస్తానని తెలిపారు. కామారెడ్డి బీసీ సభ తప్పకుండా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్తీ మద్యానికి కర్త, కర్మ, క్రియ జగన్

## ఆనాటి కల్తీ మద్యం కేసులను మరిచారా

### జగన్ తీరుపై మండిపడ్డ వర్ల రామయ్య



**అమరావతి, అక్టోబర్11(నినాదం):** గత 6 సంవత్సరాలుగా రాష్ట్రంలో కల్తీ మద్యం ఏరులై పారటానికి కర్త, కర్మ, క్రియ జగనే అని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య విమర్శించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. కల్తీ మద్యం కుట్రదారులను ప్రోత్సహిస్తూ, కల్తీ మద్యానికి మూల విరాట్ కూడా జగనే అని అన్నారు. జగన్ దాయాదులైన వైఎస్ సునీల్ రెడ్డి, వైఎస్ అనిల్ రెడ్డి సౌత్ ఆఫ్రికాలో మద్యం వ్యాపారం చేస్తున్నారనేది నిజం కాదా అని ప్రశ్నించారు. వైఎస్ సునీల్ రెడ్డి, వైఎస్ అనిల్ రెడ్డి.. జగన్ వ్యాపార బినామీలు అవునా, కాదా? అని నిలదీశారు. దాయాదుల మద్యం వ్యాపారంలో కల్తీ జరుగుతోందని సౌత్ ఆఫ్రికా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారనేది నిజం కాదా అని అన్నారు. వైసీపీ కోవర్ట్ జయచంద్రా రెడ్డి.. వైఎస్ సునీల్ రెడ్డి, వైఎస్ అనిల్ రెడ్డి క్యాంప్‌లో తలదాచుకున్నారనేది నిజం కాదా అని మరో ప్రశ్న సంధించారు. మీరు ముఖ్యమంత్రిగా ఉండగా జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం తాగి 27 మంది చనిపోతే, ఆ కేసును తప్పుదారి పట్టించింది మీరు కాదా? మీ పార్టీ నాయకుడు మల్లాది విష్ణు బార్‌లో కల్తీ మద్యం తాగి 6 గురు చనిపోతే, అతన్ని ఎందుకు సస్పెండ్ చేయలేదు? గతంలో సర్వేపల్లి, కావలి నియోజకవర్గాల్లో మీ నాయకులు కాకాణి గోవర్ధన్, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కల్తీ మద్యంలో భాగస్వాములైనది నిజం కాదా? వారిపై కేసులు ఉన్నది నిజం కాదా? వారిపై మీ పార్టీ తరపున క్రమశిక్షణ చర్యలు ఎందుకు తీసుకోలేదు? మీ పార్టీ కోవర్ట్ అయిన జయచంద్రా రెడ్డిపై ప్రభుత్వం లుక్ అవుట్ నోటీసులు జారీ చేసి, పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. జయచంద్రా రెడ్డి ఇప్పుడు ఎక్కడ తలదాచుకున్నాడో మీకు తెలియదా, జగన్ గారు? మీరు ముఖ్యమంత్రిగా ఉండగా మీరు సరఫరా చేసిన మద్యంలో విషపూరిత పదార్థాలు ఉన్నట్లు చెన్నై, బెంగళూరు ల్యాబ్‌లు నిర్ధారించింది నిజం కాదా? బాధ్యులపై వెంటనే చర్యలు ఎందుకు తీసుకోలేదు? నిన్న ఏలూరులో మద్యం తాగి ఒక వ్యక్తి చనిపోతే, అది కల్తీ మద్యంగా ప్రచారం చేశారు. అది కల్తీ మద్యం కాదని ఆర్‌ఎఫ్‌ఎస్‌ఎల్ ల్యాబ్ నిర్ధారించింది. దీనిపై మీ సమాధానం ఏమిటి జగన్? కల్తీ మద్యం సరఫరాకు మూలవిరాట్ మీరే అని మేము చెబుతున్నాం. దీనిపై బహిరంగ చర్చకు మీరు సిద్ధమా?' అంటూ జగన్‌పై వర్ల రామయ్య ప్రశ్నల వర్షం కురిపించారు.

# దళితుల ముసుగులో దగాకోరు రాజకీయాలు

### వైకాపా తీరుపై మండిపడ్డ హోంమంత్రి అనిత



**చిత్తూరు, అక్టోబర్11(నినాదం):** దళితులకు న్యాయం చేయలేని వైకాపా పెద్దలు వారి ముసుగులో దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఏపీ హోం మంత్రి అనిత మండిపడ్డారు. దళితుల జోలికొస్తే తీవ్ర చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. వెదురుకుప్పం మండలం దేవలంపేటలో ఇటీవల జరిగిన అంబేడ్కర్ విగ్రహం కాల్చివేత ఘటన నేపథ్యంలో.. శనివారం ఆ ప్రదేశాన్ని మంత్రి పరిశీలించారు.ప్రజలు బుద్ధి చెప్పినా వైకాపా నేతల తీరు మారలేదు. నకిలీ మద్యం తయారీపై కఠిన చర్యలు తప్పవు. సొంత పార్టీ నేతలున్నా చర్యలకు వెనుకాడం. అక్రమాలకు పాల్పడిన వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. నకిలీ మద్యం తయారీలో భాగస్వాములందరిపై కేసులు పెడతాం. అందులోని సూత్రధారులనూ బయటపెడతాం. దీని వెనుక ఉన్న కుట్రలను ఛేదిస్తాం అనిత అని పేర్కొన్నారు. మాజీమంత్రి పేర్ని నాని మచిలీపట్నం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి మరీ పోలీసులను బెదిరించడం దారుణమని ఈ సందరభంగా మంత్రి అనిత అన్నారు. అతని చర్యలు పోలీసులను అవమానించేలా ఉన్నాయన్నారు. చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో శనివారం హోం మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. పేర్ని నానిపై చర్యలు తీసుకుంటామన్నారు. తప్పు చేసిన వారికి నోటీసులిస్తామని, కేసులు పెడతామని హెచ్చరించారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికగా సిపిఎం కార్యాలయం

## సిపిఎం పట్టణ కార్యాలయ ప్రారంభంలో గఫూర్

### కార్పొరేట్ శక్తులకు దాసోహమైన కూటమి, బిజెపి ప్రభుత్వాలు



**కర్నూలు, అక్టోబర్11(నినాదం):** ప్రజా సమస్యల పరిష్కార వేదికగా సిపిఎం కార్యాలయం కేంద్రీకృతం కావాలని, ప్రజా పోరాటాలకు అందరూ సంఘటితంగా పోరాడాలని మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్ పిలుపునిచ్చారు. శనివారం ఎమ్మిగనూరు పట్టణంలోని తేరు బజార్ లోని సిపిఎం పుచ్చలపల్లి సుందరయ్య భవనం కార్యాలయాన్ని ప్రారంభించారు. పార్టీ జెండాను సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు రైతు సంఘ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం పద్మశాలి కళ్యాణ మండపంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య భవన ప్రారంభోత్సవ సభ పట్టణ పార్టీ కార్యదర్శి గోవిందు అధ్యక్షతన నిర్వహించారు.. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎం ఏ గఫూర్ మాట్లాడుతూ దేశంలోని బిజెపి ప్రభుత్వము, రాష్ట్రంలో తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వము కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందన్నాటంలో ఇటువంటి సందేహం లేదన్నారు. 11 సంవత్సరాల క్రితం దేశంలో తాను ప్రధానమంత్రిని అయితే స్విస్ బ్యాంకులో భారతదేశం రాజకీయ నాయకుల పెట్టుబడిదారుల నల్లధనాన్ని తీసుకువచ్చి ఒక్కొక్క కుటుంబానికి ఒక్కొక్క వ్యక్తికి 15 లక్షల చొప్పున వేస్తానని పేర్కొన్నారని, ఇప్పటికీ నల్లధనం తీసుకురాలేదన్నారు. పెద్ద నోట్లు రద్దు చేసిన సమయంలో దేశంలోని పరిస్థితులు మారుస్తానని దేశ పౌరులకు ఆర్థిక పరిస్థితి మెరుగుపరుస్తానని, ఉద్యోగ కల్పన చేస్తానని ఆరు నెలల సమయం అని చెప్పి లేకపోతే నన్ను ఉరి తీయమని మోడీ పేర్కొన్నారని అన్నారు. అయితే ఐక్యరాజ్యసమితి లెక్కల ప్రకారం భారత దేశ దారిద్ర్యరేఖ దిగువ స్థానాలు 129 వ స్థానంలో భారతదేశం ఉందని, మనకంటే పాకిస్తాన్ రెండు స్థానాలతో 127 స్థానంలో ఉండి మెరుగ్గా ఉందన్నారు. అలాగే శ్రీలంక కూడా మెరుగ్గా ఉందన్నారు. ఇక కొత్తగా జీఎస్టీ ఎత్తివేసామని దీని నుండి ప్రతి కుటుంబానికి పదివేల రూపాయల మిగులు వస్తుందని పేర్కొంటున్నారని, ఎవరి కుటుంబాల్లోనైనా పదివేల మిగులు వచ్చిందని ప్రశ్నించారు. అలాగే దేశవ్యాప్తంగా, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వము జివిస్టి ఎత్తివేసినట్లు దాని నుండి ప్రజల జీవితంలో మెరుగుదల వచ్చినట్లు సంబరాలు చేసుకుంటున్నాయని జీఎస్టీని అమలు తీసుకువచ్చిందే బిజెపి ప్రభుత్వమని ఇది సిగ్గుచేటు అని, దీని పేరుతో సంబరాలు చేసుకోవడం అనాలోచిత నిర్ణయం అన్నారు. అలాగే దేశంలో 2014 ముందు అధికారంలో రావడానికి రెండు కోట్ల ప్రభుత్వ ఉద్యోగాలు తీసుకువస్తామన్నారు. ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు ఊడగొట్టి ప్రభుత్వ సెక్టార్ లోని అనేక ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వ ఉద్యోగాలు ఊడ కొట్టిన ఘనత బిజెపికి దక్కిందన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో రాకముందు కంటే నిరుద్యోగశాతం దేశంలో విపరీతంగా పెరిగిందన్నారు. ఇక ప్రశ్నించే తత్వం వచ్చినప్పుడు అంతా దేశంలో హిందువులు ముస్లింలు, హిందువులు క్రైస్తవుల మధ్య విభజన తీసుకొచ్చి తన పబ్బం గడుపుతుంది అన్నారు. కావున ప్రజలు ఓటు వేసే సమయంలో ప్రజా సంక్షేమ ని ఎవరు కోరుతారు మతం పేరు మీద అభివృద్ధి లేని పార్టీలకు ఓట్లు వేస్తే నిత్యం సమస్యలతో ఉంటామన్నారు. సిపిఎం పార్టీ రాష్ట్ర వర్గ సభ్యులు ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని తెలుగుదేశం ప్రభుత్వం శ్రీకాకుళం నుండి పుట్టపర్తి వరకు రైతుల భూములను కంపెనీల పేరుతో, సెజ్ పేరుతో సోలార్ కంపెనీలకు అప్పనంగా కట్టబెడుతున్నారని, ఈ విషయంలో రైతులను మభ్యపెడుతున్నారని స్వల్పకాలికంగా రైతులు లబ్ధి పొందిన దీర్ఘకాలికంగా నష్టపోతారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వము పత్తి దిగుమతులకు సుంకాన్ని ఎత్తివేయడంతో మన ప్రాంతాల్లో పండించిన పత్తి రైతుకు గిట్టుబాటు ధర లేక నష్టాలపాట పట్టారన్నారు. అలాగే గత సంవత్సరం మిర్చి ధర విపరీతంగా పతనం కావడంతో రైతులు అప్పుల పాలయ్యారు అన్నారు. ఈ సంవత్సరం ఉల్లి రైతు గిట్టుబాటు ధర లేకపోవడంతో పొలాల్లోనే ఉల్లిని వదిలేసుకుంటున్నారన్నారు. అలాగే పత్తికొండ ఆస్పరి ప్రాంతాల్లో టమోటా రైతుకు కిలో రెండు రూపాయలు కూడా దక్కడం లేదని, అలాగే రిటైల్ మార్కెట్లో కిలో 15 నుండి 30 రూపాయలు పలుకుతుందన్నారు. ఇవన్నీ నియంత్రించాల్సిన ప్రభుత్వం నిమ్మకు నీరు తినట్లు వ్యవహరిస్తుందన్నారు. అలాగే కర్నూల్ పశ్చిమ ప్రాంతంలో సాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని 2019 ఎన్నికల ముందు జిల్లాలోని పశ్చిమ ప్రాంతం గుండ్రేవుల వేదవతి ఆర్డీఎస్ కుడికాలు శంకుస్థాపన చేశారని మళ్లీ 2024లో అధికారంలో వచ్చి 14 నెలల సమయం కావస్తున్న వాటికోసం ఒక రూపాయి కూడా వెచ్చించలేదన్నారు. ప్రాజెక్టులు ఈ ప్రాజెక్టులో ఈ ప్రాంత ప్రయోజనాలు ఎన్నికల వాగ్దానాలుగా ప్రజలకు అందని ద్రాక్షగా మిగులుస్తున్నారన్నారు. కావున ప్రజలు సంఘటితం కావాలన్నారు. అలాగే సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, జిల్లా సీనియర్ నాయకులు బి రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ రైతు సంఘం నాయకులు సి హనుమంతు, సిపిఎం నాయకులు రాముడు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా సాగునీరు తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటిని ఎన్నికల ముందు పరిష్కరిస్తామని గెలిచిన తర్వాత మర్చిపోతున్నారన్నారు. బతకడానికి సౌకర్యాలు లేక ఆదాయం లేక గ్రామాలను వదిలి వెళ్తున్నారని అన్నారు. ఈ ప్రాంతంలో సాగునీటి వనరులను పెంపొందించి , పరిశ్రమ నెలకొల్పి ఉపాధి కల్పించాల్సింది పోయి ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. రైతాంగాన్ని విస్మరించారని సంఘటిత అసంఘటిత రంగ రంగంలో కార్మికులకు ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి హామీలు అమలు చేయడం లేదన్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ అంగన్వాడీ టీచర్లకు ఆశ వర్కర్లకు గత ప్రభుత్వంపై పోరాడిన సమయంలో నాడు సమ్మె టెంట్లు దగ్గరకు వచ్చి తాము అధికారంలో వచ్చిన 100 రోజుల్లో తమ డిమాండ్లు నెరవేరుస్తామని తమకు మహిళలంటే ఎంతో ప్రాధాన్యత ఇస్తామన్నారు. ముఖ్యంగా పట్టణంలో చేనేత వర్గాల పరిస్థితి నానాటికి దిగజారుతుందని, వారి జీవితాల్లో మెరుగు చేసే చర్యలు చేపట్టడం లేదన్నారు. అన్ని వర్గాల సమస్యలపై చర్చించి వారిని పోరాటాల వైపు మళ్ళింప చేసి పరిష్కారం చేసేలా పోరాటాలకు పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దకడబూరు సిపిఎం మండల కార్యదర్శి తిక్కన్న వివిధ ప్రజాసంఘాల నాయకులు లక్ష్మీ నరసయ్య, అబ్దుల్లా, రమేష్, కృష్ణ, తిమ్మన్న, రాజా, రమేష్, చిన్నన్న ఆంథోనీ నబీ రసూల్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పాడ కాలుష్యంపై చర్యలు

### కాలుష్య నియంత్రణ అధికారులతో పవన్ చర్చలు



**అమరావతి, అక్టోబర్11 (నినాదం):** ఉప్పాడ మత్స్యకారులతో చర్చించిన తరవాత ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాలుష్య సమస్యలపై చర్యలకు ఉపక్రమించారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో పవన్ కల్యాణ్ ఇవాళ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్షలో కాకినాడ జిల్లా యంత్రాంగం పాల్గొంది. ఉప్పాడ తీర ప్రాంతంలో కాలుష్య నియంత్రణ అంశాలపై దిశానిర్దేశం చేశారు పవన్ కల్యాణ్. కాకినాడ జిల్లాలో ఉన్న పారిశ్రామిక కాలుష్యం, మైనింగ్ మూలంగా తలెత్తుతున్న కాలుష్య ఇబ్బందులపై చర్చించారు. కాకినాడలో చేపట్టిన మత్స్యకారులతో మాట.. మంతిలో మత్స్యకారులు ప్రస్తావించిన అంశాలు, వారి సందేహాలపై పీసీబీ నుంచి వివరాలు తీసుకున్నారు పవన్ కల్యాణ్. పొల్యూషన్ ఆడిట్‌కి అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చించారు. కాకినాడ జిల్లాతోపాటు గోదావరి జిల్లాల్లో ఉన్న కాలుష్య పరిస్థితులు, పర్యావరణ పరిరక్షణపై వివరాలు అడిగి పవన్ కల్యాణ్ తెలుసుకున్నారు.

# వైసీపీ నేత పేర్ని నానిపై కేసు నమోదు

**మచిలీపట్నం, అక్టోబర్11(నినాదం):** మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత పేర్ని నానిపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు డిఎస్‌పి సిహెచ్ రాజా స్పష్టం చేశారు. శుక్రవారం మచిలీపట్నం పోలీసు స్టేషన్‌లో నాని తన అనుచరులతో కలిసి పోలీస్ అధికారి విధులకు ఆటంకం కలిగించారని, ఆర్.పేట సీఐ ఏసుబాబుపై దౌర్జన్యం చేశారని తెలిపారు. ఈ మేరకు చిలకలపూడి స్టేషన్‌లో సెక్షన్ 353,506 క్రింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. శుక్రవారం వైసీపీ నేత సుబ్బన్నను ఓ కేసు విచారణ కోసం పోలీసులు పిలిచారు. ఈ క్రమంలో అక్కడికి వెళ్లిన పేర్ని నాని సీఐ విధులకు ఆటంకం కలిగించడంతో పాటు హల్‌చల్ చేశారు. సీఐతో పేర్ని నాని గొడవకు దిగారు. మెడికల్ కాలేజీ ధర్నా కేసులో తన అనుచరుడిని వేధిస్తున్నారని, విచారణ పేరుతో రోజూ స్టేషన్ కు పిలుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ మళ్లీ అధికారంలోకి రాగానే తానంటే ఏమిటో ఏపీ పోలీసులకు చూపిస్తానని పేర్ని నాని హెచ్చరించారు. ఈ ఉదంతానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో తీవ్రంగా పరిగణించిన ఎస్పీ.. మాజీ మంత్రిపై కేసు నమోదు చేయాలని ఆదేశించారు.

# రాష్ట్రంలో అంతటా కల్తీమయం

## విద్యాంధ్ర కాస్తా మద్యాంధ్రగా మార్పు

### మహిళలంటే కూటమి నేతలకు గౌరవం లేదు

### వైకాపా మహిళా అధ్యక్షురాలు వరుదు కళ్యాణి



**విశాఖపట్టణం, అక్టోబర్11(నినాదం):** రాష్ట్రంలో ఉన్నది కూటమి ప్రభుత్వం కాదని.. కల్తీ ప్రభుత్వమని వైయస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం వైసిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పిల్లలకిచ్చే తాగునీరు మొదలు భోజనం, ఆసుపత్రిలో మందులు, మద్యం సహా అంతా కూటమి పాలనలో కల్తీమయమైందని మండి పడ్డారు. నాడు వైయస్.జగన్ హయాంలో విద్యాంధ్రగా ఉన్న ఏపీ చంద్రబాబు పాలనలో మధ్యాంధ్రగా మారిందని ఆక్షేపించారు. కల్తీ ప్రభుత్వం తీరు ప్రజలకు అర్ధమైందని.. ప్రజా కోర్టులో కూటమి నేతలకు తగిన శిక్ష ఖాయమని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వానికి మహిళలంటే ఏ కోశాన గౌరవం లేకపోగా? చంద్రబాబునాయుడికి, టిడిపి నేతలకు మహిళల మాన ప్రాణాలంటే కూడా లెక్కలేదు. తమ ముడుపుల కోసం ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు. కల్తీమద్యం కుంభకోణమే ఇందుకు నిదర్శనం. దేశంలోనే అతిపెద్ద కల్తీమద్యం కుంభకోణం కూటమి ప్రభుత్వ హయాంలోనే పట్టుబడింది. ఈ కుంభకోణంలో సూత్రధారులు, పాత్రధారులు కూడా టీడీపీ నేతలేనని సాక్షాత్తూ ఎక్సైజ్ శాఖ అధికారులే చెప్పారు. తెలుగుదేశం పార్టీ నాయకులే ఊరూరా కల్తీ మద్యం సరఫరా చేస్తున్నారు. అలాంటి దుస్థితి రాష్ట్ర ప్రజలకు వచ్చింది. టీడీపీ నేతలు మహిళలు, ప్రజల ప్రాణాల పట్ల బందిపోట్లు, దోపిడీ దొంగల కంటే ఘోరంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో నారా వారి పాలన కాస్తా కల్తీ సారావారి పాలనగా మారింది. రాష్ట్రాన్ని చీఫ్ మినిస్టర్ పరిపాలిస్తున్నట్టు కాక చీప్ లిక్కర్ మాఫియా పాలిస్తున్న చందంగా తయారైంది. ఇది మంచి ప్రభుత్వం కాదు.. రాష్ట్రాన్ని కల్తీ మద్యంలో ముంచే ప్రభుత్వమన్న విషయం కూడా తేలిపోయింది. ప్రజలకు అందిస్తున్నది కూడా సుపరిపాలన కాదు కల్తీపాలన అన్నది కూడా ప్రజలకు అర్థమయింది. ఇది కూటమి ప్రభుత్వ పాలన కాదు, కల్తీ ప్రభుత్వ పాలన, ప్రజలకు అందుతున్నది గుడ్ గవర్నెన్స్ కాదు.. కల్తీ మద్యాన్ని అందిస్తున్న పాలన అన్న విషయం కూడా తేలిపోయింది. వైయస్ జగన్ హయాంలో రాష్ట్రాన్ని నాణ్యమైన విద్యాంధప్రదేశ్, వైద్యాంధప్రదేశ్‌గా మార్చాలని తాపత్రయపడితే.. చంద్రబాబు నాయుడు మాత్రం నాసిరకం మధ్యాంధప్రదేశ్‌గా మార్చడానికి ప్రయత్నిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. కారణం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన దగ్గర నుంచి రాష్ట్రంలో మద్యం అమ్మకాలు జోరు పెరగ్గా.. కల్తీ మద్యం అమ్మకాల కోసం అయితే చంద్రబాబు ఏకంగా ప్రణాళికలు రచిస్తున్నారు.

# మతిస్థిమితం తప్పి మాట్లాడుతున్న పేర్ని

### మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర



**విజయవాడ, అక్టోబర్11(నినాదం):** బందరులో ఓటమికి పేర్ని నాని మతిస్థిమితం కోల్పోయి బజారు రౌడీలా ప్రవర్తిస్తున్నారని మాజీ మంత్రి పేర్నినానిపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. పేర్ని నాని తీరుపై మండిపడ్డారు. ఒకప్పుడు ప్రజా ప్రతినిధిని అనే విచక్షణ మరిచి పశువు కంటే హీనంగా వ్యవహరిస్తున్నారని ఫైర్ అయ్యారు. కల్తీ మద్యం కేసులోనే పేర్ని నాని అరెస్టై జైలుకెళ్లిన సంగతి మరిచారా అని ప్రశ్నించారు. బందరులో తెలుగుదేశం నాయకుల్ని తాను కంట్రోల్ చేస్తున్నా కాబట్టి పేర్ని నాని ఇష్టారీతిన ప్రవర్తిస్తున్నారని అన్నారు. సీఎం చంద్రబాబు తమకు నేర్పిన క్రమశిక్షణ కారణంగానే తెలుగుదేశం శ్రేణులు సంయమనం పాటిస్తున్నారని వెల్లడించారు. టీడీపీ నాయకులు ఎక్కడ కంట్రోల్ తప్పుతారో అనే భయంతో వారిని రోజూ సముదా యించాల్సి వస్తోందన్నారు. ఇదే తీరు కొనసాగితే పేర్ని నాని తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. టీడీపీ శ్రేణులతో తన్నులు తిని సానుభూతి పొందాలని పేర్ని నాని భావిస్తున్నాడేమో అంటూ ఎద్దేవా చేశారు. పేర్ని నాని ఆగడలపై న్యాయ సలహా తీసుకుని చట్టపరంగా ముందుకెళ్తున్నా మన్నారు. అతని అసత్య ప్రచారాలపై పరువు నష్టం దావా కూడా వేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మొలకల చెరువు కల్తీ మద్యంపై పూర్తి విచారణ జరుగుతోందని తెలిపారు. 20 మందిలో 14 మందిని అరెస్టు చేశామని.. జనార్దన్‌ను కూడా కస్టడిలోకి తీసుకున్నామన్నారు. కల్తీ మద్యానికి లింక్‌లో ఉన్న వైన్ షాపును సీజ్ చేశామని తెలిపారు. బెంగళూరు, ఏపీ రాష్ట్రాలలో నాలుగు టీంలు పెట్టామని.. ప్రతీ షాపుకు క్లియర్ ఇన్‌స్ట్రక్షన్లు ఇచ్చామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

# కల్తీ మద్యం తయారీదారుల వెనుక చంద్రబాబు, లోకేష్



**తాడేపల్లి, అక్టోబర్11(నినాదం):** రాష్ట్రంలో కల్తీ మద్యం తాగిన ఘటనలో పలువురు మరణించారు. అందుకే ఈ కేసు విచారణను సీబీఐకి అప్పగించాలని విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు. తాడేపల్లిలో వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయంలో ఆమె శనివారం(అక్టోబర్11)న మీడియాతో మాట్లాడారు. 'కల్తీ మద్యం కేసును సీబీఐకి ఇవ్వాలి. కల్తీ మద్యం తయారీ దారుల వెనుక చంద్రబాబు, లోకేష్ ఉన్నారు. అందుకే కేసును నీరు గార్చే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రశ్నిస్తానన్న పవన్ కళ్యాణ్ ఎందుకు బయటకు రావటం లేదు?.నకిలీ మద్యం గురించి చంద్రబాబు మాట్లాడాలి. జయచంద్రారెడ్డి టీడీపీ పెద్దలకు కోట్ల రూపాయలు ఇచ్చి టికెట్ తీసుకున్నారు. అలాంటి వ్యక్తిని వైఎస్సార్‌సీపీ కోవర్టు అని ముద్ర వేస్తున్నారు. మరి జయచంద్రారెడ్డి వైఎస్సార్‌సీపీ కోవర్టులయితే టికెట్ ఎందుకు ఇచ్చారు?. లావు శ్రీకృష్ణదేవరాయలు సహా ఇప్పుడు ఉన్న కొందరు మంత్రులు కూడా మా కోవర్టులే. మరి వాళ్లపై చర్యలు తీసుకునే ధైర్యం ఉందా?.ఏపీలో కల్తీ మద్యం ఫ్యాక్టరీలను ఏర్పాటు చేశారు. రేపల్లె, ఏలూరు సహా అనేక చోట్ల టీడీపీ నేతలు నకిలీ మద్యం కింగ్ పిన్‌లా మారారు. మా ప్రభుత్వ హయాంలో మద్యం అమ్మకాలు అత్యంత పారదర్శకంగా జరిగాయి. ఎక్కడా నకిలీ, కల్తీకి ఆస్కారం లేకుండా చేశారు.కానీ టీడీపీ నేతలు తమ జేబులు నింపు కోవటానికి నకిలీ మద్యం తయారు చేస్తున్నారు.ఈ మద్యంతో రాష్ట్రంలో మహిళల తాళి బొట్టు తెంచుతున్నారు. చంద్రబాబు హయాంలో నకిలీ లిక్కర్ ఫ్యాక్టరీలు పెరిగి పోయాయి. ప్రతి నాలుగు సీసాల్లో ఒకటి నకిలీ మద్యమే. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం తనిఖీలు చేయటం లేదు. ప్రభుత్వ పెద్దల కుట్ర దీని వెనుక ఉంది. అయినప్పటికీ ఎల్లో మీడియాలో వార్తలు రావటం లేదు. నకిలీ మద్యం కావడం వల్లే తెలంగాణ వెళ్లి కొనుగోలు చేస్తున్నారు'అని అన్నారు.

# పీపీపీ కమిషన్లలో బాబు, పవన్, లోకేష్‌కు వాటాలు

### జడ శ్రావణ్ కుమార్



**విజయవాడ, అక్టోబర్11(నినాదం):** ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణతో బడుగు,బలహీన వర్గాలే కాదు అగ్రవర్ణాల్లోని పేదలకు సైతం తీరని అన్యాయం జరుగుతుందని జైభీమ్ రావ్ భారత్ పార్టీ అధ్యక్షుడు జడ శ్రావణ్ కుమార్ ఆవేదన ?వ్యక్తం చేశారు. చంద్రబాబు సర్కార్ నిర్ణయానికి వ్యతిరేకంగా విజయవాడలో శనివారం మేధోమథనం సదస్సు జరిగింది. జడ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. పీపీపీ అంటే పూర్తిగా ప్రైవేటీకరణ చేయడమే. మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేయడం వల్ల సామాన్యులకు తీరని నష్టం తప్పదు. ఈ విధానం వల్ల బడుగు,బలహీన వర్గాలే కాదు అగ్రవర్ణాల్లోని పేదలకు సైతం తీరని అన్యాయం జరుగుతుంది. తీవ్ర వ్యతిరేకత వస్తున్న చంద్రబాబు వెనక్కి తగ్గకపోవడం వెనుక అతిపెద్ద లాభం ఉందనేది స్పష్టమవుతోంది. పీపీపీ చేయడం వల్ల వచ్చే కమిషన్లలో చంద్రబాబు,పవన్,లోకేష్‌కు వాటాలు పంచుకోవాలనుకుంటున్నారు. ప్రైవేటీకరణ చేయడం వల్ల ఒక్క ఏడాది అడ్మిషన్లలోనే రూ.400 కోట్లు సంపాదిస్తారు. చంద్రబాబుకు నాదొక సూటి ప్రశ్న..ధైర్యముంటే సమాధానం చెప్పాలి. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో అడ్మిషన్లు జరిగే విధానంలోనే పీపీపీలోనూ చేపడతారని చెప్పగలరా?. ప్రైవేటీకరణను అడ్డుకోకపోతే మన భావితరాలు తీవ్రంగా నష్టపోతాయి. మెడికల్ విద్యను ప్రైవేటీకరణ చేయనిస్తే మన భవిష్యత్ తరాలు మనల్ని క్షమించరు. కచ్చితంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీరణకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగించాలి అని అన్నారాయన. ఈ క్రమంలో.. సీఎం చంద్రబాబు,హోంమంత్రి అనిత పై జడ శ్రవణ్ కుమార్ హాట్ కామెంట్స్ చేశారు. "అన్నీ నేనే కనిపెట్టానని చంద్రబాబు చెబుతారు. చంద్రబాబు వల్ల ఏడాదికి 2500 మంది పేద విద్యార్థులకు విద్య అందకుండా చేశారు. హోంమంత్రి వంగలపూడి అనిత తన పని తాను చేయడం లేదు. శాంతిభద్రతలను గాలికొదిలేసి మెడికల్ కాలేజీల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన వంగలపూడి అనితకు నాదొక ప్రశ్న. ప్రభుత్వ మెడికల్ కాలేజీల అడ్మిషన్ పద్ధతిలోనే ప్రైవేట్ మెడికల్ కాలేజీల అడ్మిషన్లు జరుగుతాయా?. పేద విద్యార్థులకు అన్యాయం జరుగుతుంటే ప్రశ్నిస్తానన్న పవన్ కళ్యాణ్ ఎక్కడికి పోయారు?" అని ప్రశ్నించారాయన.

**నీ వల్ల ఏం ఉపయోగం.. పవన్‌ను ఏకిపారేసిన జడ శ్రావణ్**

అమ్ ఆద్మీ పార్టీ నేత నేతి మహేశ్వరరావు మాట్లాడుతూ.. పీపీపీ అంటే చంద్రబాబుకు తెలుసా?. పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రజలకు ఇచ్చే అసలైన సంక్షేమం. కోవిడ్ నేర్పిన పాఠాలను మనం గుర్తు తెచ్చుకోవాలి. పేదలకు మెరుగైన వైద్యం,వైద్య విద్యను అందజేస్తేనే సమాజం బాగుపడుతుంది. రూ.3 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న రాష్ట్రంలో ఏడాదికి రూ.2 వేల కోట్లు ఖర్చు చేయలేకపోతున్నారా?.. మీరు ప్రభుత్వాన్ని నడుపుతున్నారా...ప్రజలతో వ్యాపారం చేస్తున్నారా? అని నిలదీశారు. జైభీమ్ రావ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొని.. ప్రైవేటీకరణను తీవ్రంగా వ్యతిరేకించారు.

# జనార్ధన్‌రావు రిమాండ్ రిపోర్ట్‌లో సంచలన విషయాలు

**విజయవాడ, అక్టోబర్11(నినాదం):** నకిలీ మద్యం కేసులో పట్టుబడ్డ టీడీపీ నేత జనార్ధన్‌రావు రిమాండ్ రిపోర్ట్‌లో సంచలన విషయాలు వెల్లడించారు ఎక్సైజ్ పోలీసులు. ఈ కేసులో ఏ-1గా ఉన్న జనార్ధన్‌రావును అక్టోబర్ 17వ తేదీ వరకూ రిమాండ్ విధించిన నేపథ్యంలో పలు ఆసక్తికర విషయాలు బయటకొచ్చాయి. లిక్కర్ బిజినెస్ లో లాభాలు లేవని జనార్దన్ రావుతో చేతులు కలిపారు టిడిపి నాయకుడు జయచంద్ర రెడ్డి, సురేంద్ర నాయుడు. కూటమి ప్రభుత్వం వచ్చాక అధిక సంఖ్యలో మద్యం షాపులను దక్కించుకున్నారు వీరిద్దరూ. ఈ క్రమంలోనే 2025 జూన్ నుంచి ఇబ్రహీంపట్నం కేంద్రంగా నకిలీ మద్యం తయారీ జరిపినట్టు ఎక్సైజ్ అధికారులు పేర్కొన్నారు.

**జయచంద్రారెడ్డి కారు డ్రైవర్ అరెస్ట్..**

తంబళ్లపల్లి నియోజకవర్గంలో ములకలచెరువు కల్తీ మద్యం కేసులోఎక్సైజ్ అధికారుల దర్యాప్తు కొనసాగుతోంది. దీనిలో భాగంగా తంబళ్లపల్లె టిడిపి ఇంచార్జి జయచంద్రారెడ్డి కారు డ్రైవర్ అష్రఫ్‌ను అరెస్టు చేశారు ఎక్సైజ్ పోలీసులు. కల్తీ మద్యం కేసులో ఏ 21 నిందితుడుగా ఉన్న అష్రఫ్.. నకిలీ మద్యాన్ని గ్రామాల్లో బెల్ట్ షాపులు గ్రామాలకు తరలించేవాడు. అష్రఫ్‌ను అదుపులోకితీసుకున్న పోలీసులు.. తంబళ్లపల్లె ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. మరొకవైపు టిడిపి నేతలు జయచంద్రారెడ్డి, ఆయన బావమరిది కోసం బెంగళూరులో పోలీసుల గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.



## చేపలను మింగుతున్న కాలుష్యం !



సంపాదకీయం

పరిశ్రమల కాలుష్యం నదులను, చెరువులను, చివరకు సముద్రాన్ని కూడా కలుషితం చేస్తోంది. మన జీవితాలు ఏమయితేనేమి అన్న ధోరణిలో పరిశ్రమల యజమానులు కాలుష్యాన్ని విచ్చలవిడిగా వెదజల్లుతున్నారు. ఒకప్పుడు పటాన్ చెరువు కాలుష్యంపే ఏళ్లుగా పోరాటాలు జరిగాయి. తరవాత ఎల్‌బినగర్ సిరిస్ కంపెనీ కాలుష్యంపైనా పోరాటాలు సాగాయి. హుస్సేన్ సాగర్ కాలుష్యం అలాగే ఉండిపోయింది. కొబ్బరినీళ్లలా హుస్సేన్ సాగర్ నీళ్లను చేస్తానన్న కెసిఆర్ కూడా పట్టించుకోలేదు. ఢిల్లీ కాలుష్యంపై సుప్రీంకోర్టు గట్టిగానే హెచ్చరించినా అడుగులు పడడం లేదు. ఇప్పుడు ఉప్పాడ కాలుష్యం పై మత్స్యకారులు పోరాటం చేస్తున్నారు. దీనిపై డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ గట్టిగానే స్పందించారు. అయితే ఆయన పట్టుదల ఎంతవరకు అన్నది తేలాల్సి ఉంది. పట్టుదలతో కాలుష్యాన్ని అరికట్టగలిగితే చిరస్థాయిగా నిలిచిపోతారు. సముద్రాన్ని కాపాడుకున్నవారం అవుతాం. అలాగే విశాఖలో సముద్రజలాల కాలుష్యం కూడా ఇంతకుమించి ఉంది. వీటిపై ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. కాకినాడ జిల్లాలో ఉన్న పారిశ్రామిక కాలుష్యం, మైనింగ్ మూలంగా తలెత్తుతున్న కాలుష్య ఇబ్బందులపై కాలుష్య నియతం÷-రణ అధికారులతో పవన్ కళ్యాణ్ చర్చించారు. కాకినాడలో చేపట్టిన మత్స్యకారులతో మాట..మంతిలో మత్స్యకారులు ప్రస్తావించిన అంశాలు, వారి సందేహాలపై పీసీబీ నుంచి వివరాలు తీసుకున్నారు. పొల్యూషన్ ఆడిట్‌కి అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చించారు. కాకినాడ జిల్లాతోపాటు గోదావరి జిల్లాల్లో ఉన్న కాలుష్య పరిస్థితులు, పర్యావరణ పరిరక్షణపై వివరాలు అడిగి పవన్ కళ్యాణ్ తెలుసు కున్నారు. దీనిపై ఎలాంటి అడుగులు వేస్తారన్నది ఇప్పుడు అందరి దృష్టి ఉంది. నిజానికి ఉప్పాడ తీరంలో ఉంటున్న వారంతా సముద్రాన్నే నమ్ముకుని చేపల వేట ద్వారా కుటుంబాలను పోషించుకుంటున్న మత్స్యకారులు. ఏళ్ల తరబడి వేటే ఆధారంగా జీవిస్తున్నారు. వీరి ఉపాధికి ఫార్మా కంపెనీలు గండి కొడుతున్నాయి. ఈ పరిశ్రమల వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెడుతుండడంతో చేపల ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం పడుతోంది. కాకినాడ జిల్లా కెఎస్‌ఇజడ్ పరిధిలో లైఫిజ్, అరబిందో ఫార్మా కంపెనీల నుంచి వచ్చే వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెట్టేందుకు యు.కొత్తపల్లి మండలంలో కోనపాపపేట, తొండంగి మండలం పెరుమల్లపురం మధ్యలో మూడు కిలోమీటర్ల పొడవున భారీ పైపు లైన్‌ను రెండేళ్ల క్రితం ఏర్పాటు చేశారు. దీనిద్వారా ఫార్మా వ్యర్థాలు, విషపూరిత జలాలను శుద్ధి చేయకుండా సముద్రంలోకి నేరుగా విడుదల చేస్తున్నారు. అరబిందో పరిశ్రమ నుంచి కూడా భారీ పైపులైను ద్వారా వ్యర్థాలను సముద్రంలోకి విడిచి పెడుతున్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం చేపల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోయింది. నిర్వహణ ఖర్చులు కూడా రాని పరిస్థితి ఏర్పడింది. ఫార్మా కంపెనీలు, తీర ప్రాంతానికి ఆనుకుని ఉన్న హేచరీల ద్వారా రసాయనిక జలాలు, ఇతర వ్యర్థాలు సముద్రంలోకి వదిలేస్తున్నారు. దీనివల్ల చేపలు దూరంగా వెళ్లిపోయాయి. కొన్ని చేపలు చనిపోతున్నాయి. పరిశ్రమల కాలుష్యంపై వైసిపి హయాం నుంచీ పోరాటం చేస్తున్నారు.. ఎవరూ పట్టించుకోవట్లేదు. ప్రభుత్వం మారిన తర్వాతైనా న్యాయం జరుగుతుందని ఆశించారు. వ్యర్థాలను శుద్ధి చేసిన తర్వాతే వ్యర్థాలను సముద్రంలోకి వదలాలని కోరుతున్నారు. యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ నుంచి తొండంగి మండలం అద్దారిపేట వరకు సుమారు 32 కిలోమీటర్ల మేర తీర ప్రాంతం ఉంది. ఈ రెండు మండలాల్లో 18 గ్రామాలకు చెందిన దాదాపు 50 వేల మంది మత్స్యకారులు చేపల వేటే ఆధారంగా జీవనం సాగిస్తున్నారు. ఫార్మా కంపెనీల వ్యర్థాల వల్ల చేపలు చనిపోతున్నాయని వారు ఆందోళన చెందుతున్నారు. మూడేళ్ల నుంచి చేపల ఉత్పత్తి తగ్గిపోయిం దని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో చిన్నబోటుపై వేటకు వెళ్తే రోజుకు రూ.5 వేల నుంచి రూ.8 వేల విలువైన మత్స్య సంపద దొరికేదని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని చెబుతున్నారు. ఒక్కసారి వేటకు వెళ్తే చిన్నబోటుకు రూ.2 వేలు, పెద్ద బోటుకు రూ.25 వేల నుంచి రూ.30వేల వరకూ ఆయిల్‌కు ఖర్చవుతుందని తెలిపారు. పెద్ద బోట్లలో 12 మంది వరకూ వేటకు వెళ్తారని, 15 రోజుల వరకూ సముద్రం లోనే ఉండాల్సి ఉంటుందన్నారు. ఆయిల్, ఐస్, ఇతర నిర్వహణకు మొత్తంగా రూ.1.50 లక్షల వరకూ ఖర్చు అవుతుందని తెలిపారు. ఖర్చులుపోనూ గతంలో రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల వరకూ ఆదాయం సమకూరేదని, ప్రస్తుతం చేపలు దొరక్కపోవడంతో ఖర్చులు కూడా రావట్లేదని ఉప్పాడ మత్స్యకారులు తెలిపారు.గత జగన్ ప్రభుత్వ హయాం నుంచి ఈ సమస్యల పరిష్కారం కోసం మత్స్యకారులు ఆందోళనలు సాగిస్తున్నారు. మత్స్యకారులు గతేడాది ఏప్రిల్‌లో పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. బీచ్ రోడ్డుని పూర్తిగా నిర్బంధించి పది రోజులపాటు నిరసన గళాన్ని వినిపించారు. ఎన్నికల కోడ్‌తో ఆందోళన విరమించారు. ఎన్నికల సమయంలో ఉప్పాడలో నిర్వహించిన బహిరంగ సభలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడారు. కాలుష్య పరిశ్రమలను నిలిపేస్తామని హామీ ఇచ్చారు. ఆయన డిప్యూటీ సిఎం అయినప్పటికీ హామీ అమలు కాలేదు. దీంతో, మత్స్యకారులు మళ్లీ ఆందోళనబాట పట్టారు. వేల సంఖ్యలో ఉప్పాడ సెంటర్‌లో నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ స్పందించి ఇటీవలే వారితో చర్చించి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారానికి వంద రోజుల సమయం కావాలని కోరారు. న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ హామీ ఎంతవరకు అమలవుతుందో చూడాలి. అయితే వెంటనే అధికారులతో సమస్యపై చర్చించడంతో కొంత ఆశ చిగురిస్తోంది.

# అద్దె భవనంలోనే నెట్టుకొస్తున్నారు

**కొత్తగూడెం పిఎసిఎస్ ఏండ్లుగా అద్దె భవనంలోనే కార్యకలాపాలు**

**సొంత భవనానికి స్థలం కేటాయింపు..**

**నిధులు లేక ప్రారంభానికి నోచుకోని నిర్మాణం**

**మరికొంత మంది కన్ను పడకముందే ప్రభుత్వ పెద్దలు స్పందించేనా...?**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్ 11 (నినాదం):** కొత్తగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి ఎంతో ఘనమైన చరిత్రే ఉంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చుంచుపల్లి, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి, కొత్తగూడెం మండలాల్లోని 5285 మంది రైతులకు ఇక్కడి నుండే సేవలు అందుతున్నాయి. రైతన్నలకు సబ్సిడీలు, మద్దతు ధరలతో పాటు వారికి అందాల్సిన ప్రభుత్వ పథకాల అమలులో ఈ సొసైటీ ద్వారానే అందుతుంటాయి. అంతేకాదు రైతులకు కావాల్సిన రుణాలు, నాణ్యమైన ఎరువులు, విత్తనాలు సైతం అందజేస్తుం టారు. రైతన్నలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటుగా ఆరుగాలం శ్రమించి పండించిన పంట దళారుల పాలు కాకుండా వారికి మద్దతు ధర లభించేలా పంటను అమ్ముకునేలా చర్యలు తీసుకుంటుంది. ఇంతటి మహత్తర కార్యక్రమాలు చేపడుతున్న కొత్తగూడెం పిఏసిఎస్ కు సొంత భవనం లేక ఏండ్లుగా అద్దె భవనంలోనే కొనసాగిస్తున్నారు. పెరుగుతున్న అద్దెలతో ఆఫీస్ ను కొంత కాలం తర్వాత మార్చుకోవాల్సిన పరిస్థితులు వస్తున్నాయి. ఫలితంగా రైతన్నలు అనేక ఇబ్బందులు తప్పడం లేదు. సొంత భవనం నిర్మాణానికి స్థలం కేటాయించి రెండేండ్లు దాటినా నిధుల కొరతతో నిర్మాణానికి నోచుకోవడం లేదు. ఏండ్లుగా అద్దె భవనాలు నడుస్తున్నా.. ప్రభుత్వాలు మారుతున్న కొత్తగూడెం పిఎసిఎస్ కు మాత్రం సొంత భవనం నిర్మాణానికి నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యం కనిపిస్తోందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**స్థలం కేటాయించారు.. నిధులు మరిచారు...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ప్రశాంతి నగర్ పంచాయతీలోని రైతు వేదిక ఎదురుగా 2023, జూన్ నెల లో అప్పటి కలెక్టర్ అనుదీప్ దురి శెట్టి కొత్తగూడెం సొసైటీకి సర్వే నెంబర్ 1 లో 19 గుంటల స్థలం కేటాయించగా, ఆ స్థలాన్ని సెప్టెంబరు లో పిఏసిఎస్ కు అప్పగించారు. అందులో కార్యాల యం సొంత భవనంతో పాటుగా రైతులకు గోడౌన్ ను సైతం నిర్మించాలన్నది ప్రతిపాదన. కానీ అందుకు తగిన నిధులు కేటాయించడంలో ప్రభుత్వాలు కానీ పాలకులు కానీ శ్రద్ధ చూపినట్టుగా కనిపించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రైతన్నలకు సబ్సిడీపై వచ్చే విత్తనాలు, ఎరువులను సైతం లక్ష్మీదేవిపల్లిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో అద్దెకు తీసుకున్న గోడౌన్ లో కానీ, సుజాతనగర్ మండల పరిధిలోని కేశవాపురంలో ఉన్న గోడౌన్ లో గానీ ఉంచాల్సిన పరిస్థితి. దీంతో రైతులు సుదూర ప్రాంతాలకు వెళ్లి విత్తనాలు, ఎరువులు తెచ్చుకోలేక అవస్థలు పడుతున్నామని పలువురి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**సొసైటీ స్థలంపై కబ్జారాయుళ్ల కన్ను..**

ఖాళీ జాగా కనిపిస్తే చాలు.. అది ఎవరిదైనా కానీ అక్ర మార్కులు వాలిపోతున్నారు. రాత్రికి రాత్రే స్థలాలు శుభ్రం చేయడం.. తెల్లారేసరికి గదులు కట్టడం..ఇప్పుడు ట్రెండింగ్ అయ్యింది. విషయం తెలుసుకుని స్థల యజమానులు వెళ్లి కట్టిన గదులను చూసి నిర్ఘాంతపోవడం వారి వంతు అవుతోంది. ఇలాంటి ఘటనలు ఇప్పుడు కొత్తగూడెంలో నిత్యకృత్యంగా మారాయి. పెరుగుతున్న భూముల విలువలతో వీరి ఆగడాలకు అంతు లేకుండా పోతోంది. తాజాగా చుంచుపల్లి మండల పరిధిలోని ప్రశాంతినగర్ పంచాయతీలో కొత్తగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి కేటాయించిన భూమిలో ఓ ప్రబుద్ధుడు ఏకంగా గదిని కట్టడంతో సొసైటీ అధికారులు హుటాహుటిన స్పందించి ఆ గదిని కూల్చారు. అనంతరం స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. స్థలం ఖాళీగా ఉండడం... విజయవాడ ప్రధాన రహదారికి ఆనుకోని ఉండడంతో ఆక్రమణదారుల కన్ను ఈ స్థలంపై పడుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు.. ప్రజా ప్రతినిధులు స్పందించి శాశ్వత భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ఆ స్థలం అన్యాక్రాంతం కాకుండా చూడాలని పలువురు పట్టణ ప్రజలు, రైతులు కోరుతున్నారు.



**రూ.50లక్షలతో ప్రతిపాదనలు పంపాం..**

**-కొత్తగూడెం పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ మండె హనుమంతరావు**

సొసైటీ స్థలాన్ని కొందరు ఆక్రమించి గది కట్టారు. విషయం తెలుసుకుని సొసైటీ అధికారులను పంచి తగిన చర్యలు తీసుకున్నాం. సొసైటీ శాశ్వత భవన నిర్మాణంతో పాటు గోడౌన్ నిర్మాణాలకు రూ.50లక్షలతో ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కావాల్సిఉంది. స్థానిక ఎమ్మెల్యే, మంత్రుల దృష్టిలో కూడా పెట్టాం. నిధులు లేక నిర్మాణం ఆలస్యం అవుతోంది. నిధులు వస్తే తగు ప్రణాళికలు తయారు చేస్తాం.

# సమాచార హక్కు చట్టం - అవినీతికి అడ్డుకట్ట వేసిన విప్లవం

**అక్టోబర్ 12...సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చిన రోజు**

భారత ప్రజాస్వామ్య చరిత్రలో పారదర్శకత, జవాబుదారీ తనాన్ని బలపరుస్తూ ప్రజలకు పాలనపై ప్రశ్నించే అధికారం కల్పించిన చట్టం సమాచార హక్కు చట్టం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు జవాబుదారిగా ఉండాలన్న మౌలిక సూత్రానికి న్యాయం చేస్తూ, ఈ చట్టం దేశ ప్రజలకు ఒక విప్లవాత్మక సాధనంగా మారింది. భారత పార్లమెంటు ఆమోదంతో రూపొందిన ఈ చట్టం 2005 జూన్ 15న రాష్ట్రపతి ఆమోదం పొందగా, 120వ రోజు అయిన అక్టోబర్ 12, 2005న దేశవ్యాప్తంగా పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చింది. ఆ రోజు భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఓ నూతన అధ్యాయంగా నిలిచి పోయింది.సమాచార హక్కు చట్టం పుట్టుక వెనుక ప్రజా ఉద్యమాల సుదీర్ఘ పోరాటం ఉంది. రాజస్థాన్ రాష్ట్రంలో మజ్దూర్ కిసాన్ శక్తి సంఘటన్ వంటి సామాజిక సంస్థలు ప్రభుత్వ ఖాతాల పారదర్శకత కోసం చేసిన పోరాటం ఈ చట్టానికి పునాది వేసింది. "ప్రభుత్వం ప్రజల సొమ్ముతో నడుస్తుంది, కాబట్టి ప్రజలకు లెక్క చెప్పాల్సిందే" అనే నినాదంతో ప్రారంభమైన ఆ ఉద్యమం దేశవ్యాప్త చైతన్యానికి దారితీసింది. చివరికి యూపీఏ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సమాచార హక్కు బిల్లును రూపొందించి పార్లమెంటులో ఆమోదింప జేసింది.

**ఈ చట్టం ప్రధాన ఉద్దేశ్యం...**

ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకతను, బాధ్యతను పెంచడం. ప్రభుత్వ నిర్ణయాలు, ఫైళ్లు, కాంట్రాక్టులు, టెండర్లు, ఖర్చులు వంటి వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచడం ద్వారా అవినీతి తగ్గించడం, ప్రజా నిధుల వినియోగాన్ని సక్రమంగా



పర్యవేక్షించడానికి ప్రజలకు అవకాశం కల్పించడం దీని లక్ష్యం. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఎ) కింద పౌరులకు ఇచ్చిన మాటల స్వేచ్ఛలో భాగంగానే సుప్రీంకోర్టు సమాచార హక్కును మౌలిక హక్కుగా పరిగణించింది. సమాచార హక్కు చట్టం ప్రకారం ప్రతి పౌరుడికి ప్రభుత్వం నుండి సమాచారాన్ని అడిగే చట్టబద్ధ హక్కు ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ నియంత్రణలో ఉన్న అన్ని సంస్థలు ప్రజలకు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత వహించాలి. దరఖాస్తు లిఖిత పూర్వకంగా లేదా ఆన్‌లైన్ ద్వారా సమర్పించవచ్చు. సాధారణంగా సమాచారం ఇవ్వడానికి 30 రోజులు గడువు ఉంటే, జీవితం లేదా స్వేచ్ఛకు సంబంధించిన అంశాల్లో 48 గంటల్లోపే సమాధానం ఇవ్వాలి. సమాచారం ఇవ్వడంలో జాప్యం జరిగితే లేదా నిరాకరించినట్లయితే సంబంధిత అధికారిపై రోజుకు రూ.250 చొప్పున జరిమానా విధించే అవకాశం చట్టంలో ఉంది.ఈ చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత ప్రజలు దీన్ని శక్తివంతమైన ఆయుధంగా ఉపయోగించారు. రేషన్ కార్డులు, పింఛన్లు, రోడ్లు, భూముల రికార్డులు, విద్యా నియామకాలు, స్థానిక సంస్థల ఖర్చులు వంటి అనేక అంశాల్లో పౌరులు సమాచారాన్ని కోరారు. అనేక అవినీతి ఘటనలు వెలుగులోకి వచ్చాయి. మహారాష్ట్రలో భూసంబంధిత అవినీతి కేసులు, ఢిల్లీలో పాఠశాల భవనాల నిర్మాణంలో జరిగిన మోసాలు, బడ్జెట్ వినియోగాల్లో గోప్యతల ఉల్లంఘనలు ఈ చట్టం ద్వారానే బహిర్గతమయ్యాయి. ప్రజల చేతుల్లో ఈ చట్టం నిజమైన ప్రజాస్వామ్య పరికరంగా మారింది.చట్టం అమలుకు సంబంధించి కేంద్ర సమాచార కమిషన్ , రాష్ట్ర సమాచార కమిషన్లు ఏర్పాటు చేయబడ్డాయి. సమాచారం ఇవ్వని అధికారులను ప్రశ్నించడం, ప్రజల పిటిషన్లను విచారించడం వీటి బాధ్యత. తొలి కేంద్ర సమాచార కమిషనర్ వాజహత్ హబీబుల్లా కాగా, అనేక రాష్ట్రాల్లోనూ ఇలాంటి కమిషన్లు ఏర్పాటయ్యాయి. ఈ కమిషన్లు పౌరుల హక్కులను కాపాడడంలో, ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకతను తీసుకు రావడంలో విశేష పాత్ర పోషించాయి.2019లో చట్టంలో జరిగిన సవరణలతో కమిషనర్ల పదవీకాలం, వేతనాల నిర్ణయాధికారం కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వబడింది. ఈ మార్పులు పారదర్శకతను బలహీన పరిచే అవకాశం ఉందన్న విమర్శలు వ్యక్తమయ్యాయి. అయినప్పటికీ సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో ఇంకా ప్రభావవంతమైన సాధనంగానే ఉంది. అయితే దాని వినియోగం తగ్గిపోవడం, సమాచారం ఇవ్వడంలో ఆలస్యం, కొన్నిసార్లు సమాచారం కోరిన వ్యక్తులపై దాడులు జరగడం వంటి సమస్యలు కొనసాగుతున్నాయి.సమాచార హక్కు చట్టం కేవలం ఒక చట్టం మాత్రమే కాదు, అది ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు. ప్రభుత్వ కార్యకలాపాలపై ప్రజల కంటిచూపును నిలబెట్టే వ్యవస్థ ఇది. ప్రజాస్వామ్యం సజీవంగా ఉండాలంటే ప్రతి పౌరుడు ఈ చట్టాన్ని తెలుసుకొని వినియోగించాలి. అక్టోబర్ 12, 2005న భారత ప్రజాస్వామ్యం మరింత బలపడిందిబీ ప్రజల చేతిలో ఒక పెన్నుతో సత్యాన్ని వెలికితీసే శక్తి అప్పగించబడిన రోజు అది.

**-రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్ 9440595494**

# దగ్గుమందుపై తమిళనాడు సర్కార్ నిర్లక్ష్యం

**తగు చర్యలు తీసుకోక పోవడంతోనే సిరప్ మరణాలు**


**కేంద్ర ప్రభుత్వవర్గాల గుర్తింపు**



**న్యూఢిల్లీ,అక్టోబర్11(నినాదం):** రాష్ట్ర ఔషధ నియంత్రణ సంస్థ నిబంధనలను విస్మరించిందని, కేంద్రం చేసిన సిఫార్సులకు అనుగుణంగా చర్యలు తీసుకోవడంలో విఫలమైందని గుర్తించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. దగ్గు మందు తయారీ విషయంలో సరైన పర్యవేక్షణ లేదని, సకాలంలో చర్యలు తీసుకోక పోవడంతో విషపూరితమైన సిరప్ మార్కెట్లోకి ప్రవేశించిందని పేర్కొన్నాయి. దగ్గుమందు మరణాలకు తమిళనాడు అధికారుల నిర్లక్ష్యమే కారణమని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ కంపెనీని ఇప్పటివరకు వారు ఒక్కసారి కూడా తనిఖీ చేయలేదన్నాయి. దర్యాప్తులో భాగంగా కేంద్ర ఔషధ నియంత్రణ సంస్థ పలు వైఫల్యాలను గుర్తించినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. 'కోల్డ్‌రిఫ్' దగ్గు మందు వల్ల మధ్యప్రదేశ్‌లో 20 మందికి పైగా చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ దగ్గుమందును తమిళనాడులోని కాంచీపురానికి చెందిన శ్రేసన్ ఫార్మా యూనిట్ తయారుచేసింది. మరణాల నేపథ్యంలో ఈ కంపెనీలో తనిఖీ చేయగా.. సిరప్‌లో 48.6 శాతం డైఇథైలిన్ ÷-లగైకాల్ ఉందని తేలింది. ఇది అత్యంత విషపూరితమైనదిగా అధికారులు పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కేంద్ర ఔషధ నియంత్రణ సంస్థ తన దర్యాప్తులో పలు లోపాలను గుర్తించినట్లు సమాచారం. ఆ నిర్లక్ష్యం పిల్లల మరణాలకు దారితీసిందని తెలిపాయి. ఆ ఫార్మా సంస్థలో ఏ ప్రభుత్వ ఏజెన్సీ ఆడిట్ నిర్వహించ లేదని తెలుస్తోంది. అలాగే ఔషధ తయారీ సంస్థగా ఈ కంపెనీ కేంద్ర పోర్టల్‌లో రిజిస్టర్ కాలేదని గుర్తించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చే గుడ్ మాన్యుఫాక్చరింగ్ ప్రాక్టీస్ సర్టిఫికేట్ లేకుండానే దశాబ్దాల పాటు ఫార్మా సంస్థ నడిచేందుకు తమిళనాడు ప్రభుత్వం అనుమతివ్వడాన్ని దర్యాప్తు సంస్థ ప్రశ్నించింది. విచారణలో భాగంగా కేంద్ర బృందానికి రాష్ట్ర అధికారులు సహకరించడం లేదని, ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని ఆరోపించింది. కాగా, డ్రగ్స్ తయారీ యూనిట్లను తనిఖీ చేయడంలో కేంద్రం విఫలమైందని ఇప్పటికే తమిళనాడు విమర్శించింది. ఈ అంశంపై తమిళనాడు ఆరోగ్యశాఖ మంత్రి సుబ్రమణియన్ మాట్లాడుతూ.. మరింత హాని జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుందని చెప్పారు. ఇక, కంపెనీ యజమానిని రెండు రోజుల క్రితం అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.

# ఆ ..ఆటో డ్రైవర్ కోటీశ్వరుడు

**-సోషల్ మీడియా పోస్ట్‌తో షాక్**



**బెంగుళూరు,అక్టోబర్11(నినాదం):** సాధారణ ఆటో డ్రైవర్ కోట్లకు పడగలెత్తిన విషయం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఒక ఆటో డ్రైవర్ మహా అయితే రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు సంపాదిస్తుంటాడు. ఇక కొన్నిసార్లు ప్యాసింజర్లు లేకపోతే ఆటోవాలా పరిస్థితి అంతంతే. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితుల్లో రోజంతా కష్టపడుతూ కుటుంబాన్ని అతికష్టం మీద పోషిస్తుంటారు. ట్రాఫిక్‌లో నానా అవస్థలు పడుతూ, ప్యాసింజర్ల కోసం ఆరాటపడడడంలోనే రోజంతా గడిచిపోతుంది. ఇంటి ఖర్చులు, అప్పులు పోనూ చేతికి మిగిలేది అంతంతే. ఇక తెలుగు రాష్ట్రాల్లో అయితే చెప్పనక్కర్లేదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మొదలైనప్పటి నుంచి ఆటో నడుపుకునే వారి పరిస్థితి మరింత దిగజారింది. తమకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి ఎన్నో సార్లు మొరపెట్టుకున్నారు. ఇదిలా ఉంటే.. ఆటోలో ప్రయాణిస్తున్న ఓ ప్యాసింజర్‌కు వినూత్న అనుభవం ఎదురైంది. కార్పొరేట్ మేనేజర్ కంటే ఎక్కువగా ఆటో డ్రైవర్ డబ్బులు సంపాదిస్తున్నాడని తెలిసి ఒక్కసారిగా అవాక్కయ్యాడు. కర్ణాటక రాజధాని బెంగుళూరుకు చెందిన ఆకాష్ ఆనందానీ అనే వ్యక్తి ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. పోస్ట్ చూసి షాక్ తింటున్న యూజర్లు షేర్ చేయడంతో అది కాస్త వైరల్‌గా మారింది. ఆఫీస్ పనికోసం వెళ్తున్న ఆకాష్ ఆనందానీ, ఆటోలో బయల్దేరాడు. ఆటోవాలా పక్కన కూర్చొని ఆటో నడుపుతుండగా అతని చేతికున్న యాపిల్ వాచ్, ఎయిర్ పోడ్స్ చూసి ఒక్కసారిగా షాక్ అయ్యాడు. ఆటో డ్రైవర్‌కి యాపిల్ వాచ్ ఏంటని.. పూర్తి విషయాలు తెలుసుకుందామని అతనిని అడిగాడు. ఆటోడ్రైవర్ సమాధానాలు విని ఆ ప్యాసెం జర్ ఒక్కసారిగా అవాక్కయ్యాడు. తనకు రూ.4-5 కోట్ల విలువచేసే రెండు ఇళ్లు ఉన్నాయని, వాటిని అద్దెకు ఇస్తే నెలకు రూ.2-3 లక్షల ఆదాయం వస్తుందని ఆటోవాలా చెప్పుకొచ్చాడు. అంతేకాదు ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్ కంపెనీలో భారీ పెట్టుబడి సైతం పెట్టినట్లు చెప్పాడు. వారం మొత్తం తాను ఆటో నడపనని.. కేవలం వారాంతంలో మాత్రమే తాను ఆటో నడుపుతానని చెప్పుకొచ్చారు. ఆటో డ్రైవర్ చెప్పిన విషయాలకు నివ్వెరపోయిన ఆ ప్యాసింజర్.. ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అది కాస్త వైరల్ అయింది.

# పూరన్ ఆత్మహత్యలో దర్యాప్తు ముమ్మరం


**చండీఘడ్, అక్టోబర్ 11(నినాదం):** హరియాణాలోని సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్య కేసుకు సంబంధించి అధికారులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఐపిఎస్ అధికారి ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజార్ణియాపై అధికారులు వేటు వేశారు. పూరన్ ఆత్మహత్యకు సంబంధించిన ఎఫ్‌ఐఆర్‌లో హరియాణా పోలీస్ డైరెక్టర్ శత్రుజీత్ సింగ్ కపూర్‌తో పాటు రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజార్ణియాల పేర్లను చేర్చాలంటూ ఆయన భార్య సీనియర్ ఐఏఎస్ అధికారి అమ్నీత్ కుమార్ డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే ఎస్పీని పదవి నుంచి తొలగిస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇదిలాఉండగా.. కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ అమ్నీత్ కుమార్‌కు లేఖ రాశారు. ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్య చేసుకోవడం తనను షాక్‌కు గురిచేసిందని.. ఎంతో బాధ కలిగించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా న్యాయం కోసం మీరు చేస్తున్న పోరాటానికి కోట్లాది మంది భారతీయులు అండగా ఉన్నారంటూ ఆమె రాసుకొచ్చారు. 52 ఏళ్ల పూరన్ కుమార్ స్వరాష్ట్రం ఆంధ్రప్రదేశ్. మంగళవారం చండీగఢ్‌లోని తన నివాసంలో ఆయన రివాల్వర్‌తో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీస్ విభాగానికి చెందిన ఉన్నతాధికారులు, ఇతర అధికారులు ఈ కేసులో నిందితులుగా ఉండటంతో తాను ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని అమ్నీత్ కుమార్ ఆరోపించారు. దీనిపై పోలీసులు ఎఫ్‌ఐఆర్ చేయగా.. అది అసంతృప్తిగా ఉందని, నిందితులందరి పేర్లు చేర్చాలని ఆమె డిమాండ్ చేశారు.



సోనియా గాంధీ అమ్నీత్ కుమార్‌కు లేఖ

# ఆశావాదమే మనిషికి ఆరవ ప్రాణమన్న కవి

రమణీయమైన శైలికి వేగ ప్రవణతతో కూడిన పదాలను జోడించి సమపాళ్లలో సన్నివేశాన్ని కవితాత్మకంగా పరిపుష్టం చేసి తెలుగు రచనకు అపార గౌరవాన్ని ఆపాదించిన మహాకవి డా. సి నారాయణరెడ్డి. అప్పటికే ఉన్న అనేక ప్రక్రియలలో రచనలు చేసి, తానే కొన్ని ప్రక్రియలను స్వయంగా సృష్టించిన సినారె నవనవోన్మేషమైన తాత్విక సంయోజనా నిపుణతను కనబరిచారు. విస్తృత కవిత్వ సృజనానుభవం, విశ్లేషణాత్మక వివేచన కలిగిన రవి లాంటి కవి. కవితాత్మకంగా చెప్పడంలోనే కవి అసాధారణమైన శక్తి ఇమిడి ఉంటుందని నిరూపించిన సాహిత్యకారుడు. సాహిత్యంతో ఒనగూడే సార్థకత ఏమిటో తెలుసుకుని నిర్మాణశ్రద్ధను తన చివరి రచన వరకు కనబరిచారు. కవి హృదయం లోతును అచ్చంగా తన కావ్యాలెన్నింటిలోనో ఆయన ఆవిష్కరించారు. పాఠకుడు నావేనని భావించే కవిత్వాంశాలతో తడి తపనలను కవిత్వంగా రంగరించి ఆర్ద్రతానుభూతులను బలంగా వెల్లడించగలిగేలా చేశారు. అన్ని కోణాలను స్పర్శిస్తూ కవితా యాత్రను కొనసాగిస్తూ కవిగా వెలకట్టలేని కాంట్రిబ్యూషన్ ఇచ్చి ప్రధాన సాహిత్య స్రవంతిలో తన బలీయమైన ముద్రను వేసి వెళ్లారు. కరీంనగర్ జిల్లా హనుమాజీపేటలో బుచ్చమ్మ, సింగిరెడ్డి మల్లారెడ్డి దంపతులకు 29 జూలై 1931న నారాయణరెడ్డి జన్మించారు. అక్షరాలను ఖాన్గీ బడిలో నేర్చుకొని సిరిసిల్లలో ప్రాథమిక, కరీంనగర్‌లో హైస్కూల్ విద్యను అభ్యసించారు. హైద్రాబాద్‌కు చేరుకొని చాదర్‌ఘాట్ కళాశాలలో ఇంటర్, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి బీఏ, ఎంఏ చదివారు. చిన్ననాటి నుండే చైతన్య స్ఫూర్తిని పెంపొందించుకొని పాఠశాల విద్యార్థిగా నిజాంకు వ్యతిరేకంగా జరిగిన సత్యాగ్రహ పోరాటంలో పాలు పంచుకున్నారు. సీతాపహరణం, భక్త ప్రహ్లాద, రఘుదేవ రాజకీయం వంటి నాటకాలను, ఛందోబద్ధమైన పద్యాలను విద్యార్థి దశలోనే రాసి ఆనాటి పత్రికలలో ప్రచురించి ఎందరో ప్రముఖుల ప్రశంసలు అందుకున్నారు. 1950 నాటికే ఆయన ఎంతో సాహిత్య పరిణతను సాధించారు. 1952 ప్రాంతంలో హైద్రాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం బీఏ విద్యార్థిగా ఉన్నప్పుడు అక్కడి దక్కన్ రేడియోతో ఏర్పడిన అనుబంధంతో క్రమంగా నవ్వని పువ్వు, అజంతా సుందరి, రామప్ప వంటి ఎన్నో గేయ నాటికలు, సంగీత రూపకాలు రాసి సుప్రసిద్ధులయ్యారు. రామప్ప సంగీత రూపకం 12 భాషలలోకి అనువాదమై ఆకాశవాణి జాతీయ బహుమతిని పొందింది. బీఏ చివరి సంవత్సరం చదువుతూనే 1952లో తెలంగాణ రచయితల సంఘం స్థాపన కార్యదర్శిగా వ్యవహరించారు. ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం పర్యవేక్షణలో ఆధునికాంధ్ర కవిత్వము- సంప్రదాయములు- ప్రయోగములు అన్న అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ అందుకున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం సినారె సాహితీ ప్రస్థానానికి కీలక మలుపుగా మారింది. సికింద్రాబాద్ ఆర్ట్స్ అండ్ సైన్స్, నిజాం, యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలల్లో తెలుగు ఆచార్యులుగా పని చేసి ఎంతో రాణించారు. సినీ గీత రచయితగా 1961లో ప్రారంభమైన సినారె పాటల ప్రయాణానికి గులేబకావళి కథ సినిమాలోని నన్ను దోచుకుందువటే వన్నెల దొరసాని ఆరంభ గీతం కాగా 1990 వరకు సుమారు 3వేల పాటలను అప్రతిహతంగా రాశారు. కర్పూర వసంతరాయులు, నాగార్జునసాగరం, జలపాతం, విశ్వనాథ నాయుడు, ఋతుచక్రం, జాతిరత్నం, మా ఊరు మాట్లాడింది, అక్షరాల గవాక్షాలు, తేజస్సు నా తపస్సు, మనిషీ- చిలక, మార్పు నా తీర్పు, మంటలు-మానవుడు, మధ్యతరగతి మందహాసం, నిరంతరం, గాంధీయం, మీరాబాయి, నా చూపు రేపటి వైపు, నా రణం మరణం పైనే వంటి ఎన్నెన్నో రచనలతో కవితా జైత్ర యాత్ర కొనసాగింది. ఆదిమ కాలం నుండి ఆధునిక కాలం దాకా సాగిన మానవ విజయ ప్రస్థానాన్ని తెలుపుతూ సినారె రాసిన దీర్ఘ కవిత విశ్వంభరకు భారతీయ సాహిత్యపు అత్యున్నతమైన జ్ఞానపీఠ పురస్కారం దక్కింది. తెలుగు సాహిత్యంలోని పద్యం, గేయం, వచనం, నాటికలు, గజళ్లు, అనువాదాలు, ముక్తకాలు, బుర్రకథ, యాత్రా రచన వంటి అనేక ప్రక్రియలలో సమకాలీన, వర్తమాన కవులతో పోటీ పడుతూ రచన వ్యాసంగాన్ని అజేయంగా సాగించారు.



**-డా. తిరునగరి శ్రీనివాస్ 9441464764**

## వామ్మో.. వీళ్లు సీతాఫలం
# అస్సలు తినకూడదు



సీతాఫలం ఆరోగ్య ప్రయోజనాలు: సీతాఫలం పోషకాలకు నిలయం, ఇందులో విటమిన్ సి, ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి అనేక విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. విటమిన్ సి యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఫ్రీ రాడికల్స్‌ను తొలగించడం ద్వారా శరీరాన్ని రక్షిస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి, చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. సీతాఫలం ఆరోగ్యకరమైన పండు అయినప్పటికీ, దానిని తినేటప్పుడు మితంగా తీసుకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు లేదా అతిగా తినే వారు జాగ్రత్తగా ఉండాలి.

అలెర్జీలు ఉన్నవారు: కొంతమందికి సీతాఫలం తిన్న తర్వాత దురద, దద్దుర్లు, చికాకు లేదా ఇతర అలెర్జీ లక్షణాలు కనిపించవచ్చు. అలాంటి లక్షణాలు కనిపిస్తే, సీతాఫలం తినకుండా ఉండటం మంచిది.

**జీర్ణ సమస్యలు ఉన్నవారు:** సీతాఫలంలో ఫైబర్ అధికంగా ఉంటుంది. కాబట్టి, దానిని ఎక్కువగా తినడం వల్ల ఉబ్బరం, కడుపు నొప్పి, విరేచనాలు లేదా కడుపు నిండిన భావన వంటి జీర్ణ సమస్యలు వస్తాయి.

**విషపూరిత విత్తనాల ప్రమాదం:**
సీతాఫలంలోని తెల్లటి గుజ్జు ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ, దాని విత్తనాలు విషపూరితమైనవి. అందువల్ల, పండ్లను తినేటప్పుడు, విత్తనాలను తొలగించి, వాటిని మింగకుండా జాగ్రత్త వహించండి.

**అధిక ఐరన్ సమస్యలు ఉన్నవారు:**
సీతాఫలం ఇనుముకు మంచి మూలం. అయితే, అధికంగా తీసుకుంటే అది శరీరంలో ఇనుము స్థాయిలను పెంచుతుంది. కడుపు నొప్పి, వికారం, మలబద్ధకం, కడుపు పొర వాపు, పూతల వంటి సమస్యలను కలిగిస్తుంది.



# బంగారం పిరం... పేదోడికి భారం

**తులం రూ.1.23 వేలట**
**ఆల్ టైం రికార్డుకు చేరిన పసిడి**
**రోజు రోజుకు పెరుగుతున్న ధర**
**పెళ్ళిళ్ళ వేళ 'బంగారం' బరువాయే**
**సర్కారు తులం తుస్సేనా**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** బంగారం ఇప్పుడు ఎవరెస్టెక్కి కూర్చుంది. పసిడి మిడిసి మిడిసి పడుతోంది. అదును చూసి మరీ పదునెక్కింది. దిగమంటే దిగిరానంటుంది. నీ ఇల్లు బంగారం కానే కానంటోంది. బంగారమా..? మజాకా..? ప్రపం చంలో దేనికీ ఇంత మిడిసి పాటుండ దేమో..? గోల్డ్ స్పీడ్ పేద కుటుం బాలకు చుక్కలు చూపిస్తున్నది. అందుకే పెద్దలనేది లక్ష రూపాయలున్నా జరగని మేలు.. కాసు బంగారంతో అవుద్దట అని. ఇప్పుడా బంగారం రేటు 10 గ్రాములు 24క్యారెట్స్ రూ. 1.23వేల మార్కు దాటింది. చరిత్రలో తొలిసారి హై రేంజ్ కు వెళ్లింది. 75 ఏళ్ల కిందట 10 గ్రాములు రూ.99 మాత్రమే. ఇప్పు డు బంగారం కొనే దేశాల్లో మన దేశం ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉంది. పదేళ్లుగా బంగారం ధరలు వేగంగా పెరుగుతూ వస్తున్నాయి. బంగారంతో పాటు వెండి ధరలు కూడా పరుగులు పెడుతోంది.

**తులం ధర 1,23 వేలు**
కొద్ది రోజులుగా బంగారం, వెండి ధరలు ఒకదాంతో ఒకటి పోటీ పడుతున్నాయి. బంగారం రేట్లు ప్రతిరోజూ సరికొత్త రికార్డ్ సృష్టిస్తూ సామాన్యులకు అంద నంత దూరానికి చేరుకున్నాయి. ఒకా నొక దశలో రూ.1.50 లక్షలు దాటు తుందని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. 24 క్యారెట్లు 10 గ్రాముల బంగారం రూ.1,22,290కు చేరింది. ఇదే టైంలో వెండి ధరలు కూడా చుక్కలు చూపిస్తున్నాయి. సిల్వర్ ధర ఆల్టైమ్ హైకి చేరింది. ఏకంగా కిలో ధర రూ.2 లక్షల చేరువలోకి వెళ్లింది. హైదరాబాద్ లో కిలో వెండి ధర రూ.1,80,000కు చేరింది. కేవలం 5 రోజుల్లోనే కిలో వెండి రూ.15 వేలకు పెరిగింది. రానున్న రోజుల్లో వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు చెప్తున్నారు. ఇప్పుడు దీపావళి పండుగతో పాటు పెండ్లిళ్ల సీజన్ కావడంతో బంగారం, వెండి కొనాలా? వద్దా? అన్నడైలమాలో పడ్తున్నారు సామాన్యులు. ఒకవేళ ఇప్పుడే కొంటే.. ముమ్ముందు తగ్గుతుందేమోనని ఆలోచిస్తున్నారు. ఇప్పుడు కొనకపోతే.. భవిష్యత్ లో పెరిగితే ఎలా? అని భయపడుతున్నారు. వినియోగదారులు ఎటూ తేల్చుకో లేకపోతున్నారని వ్యాపారులు పేర్కొంటు న్నారు.

**నాడు తులం... నేడు గ్రాము**
రెండు దశాబ్దాల క్రితం 2004లో తులం బంగారం ధర రూ.6,300 లుండేది. ఆ టైంలో గోల్డ్ తీసుకోవడానికి ఎవరూ పెద్దగా ఆసక్తి చూపేవారు కాదు. కేవలం పెండ్లిళ్లు, శు భకార్యాల టైంలోనే బంగారం కొనేవారు. ఆనాడు తక్కువ ధర ఉన్నప్పుడు కానరాని బంగారం నేడు ఆకాశమంత ఎత్తుకు చేరింది. అప్పుడు తులం వచ్చే బంగారం ఇప్పుడేమో గ్రాము మాత్రమే వస్తోంది. ఒకప్పుడు నాలుగంకెల ఆరంకెలకు చేరింది. దీంతో చాలా మంది పేద కుటుంబాలు బంగారం జోలికి పోవడం లేదు.

**ఉపాధికి దూరమవుతున్న స్వర్ణకారులు**
బంగారం, వెండి ధర రోజురోజుకు పెరిగిపోతుండటంతో స్వర్ణకారులకు ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయి. ఒకప్పుడు బంగారం ధర తక్కువగా ఉండగా మేలిమి బంగారం కొనుగోలు చేసి స్వర్ణకారులకు ఇస్తే వాటిని ఆభరణాలు చేసి ఇచ్చేవారు. కానీ ఈనాడు ధర విపరీతంగా పెరిగిపోవడంతో జ్యూవెల్లరీ షాప్‌ల్లో రెడీమెడ్ ఆభరణాలు కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఉపాధి లేక స్వర్ణకారులు పరిస్థితులు అధ్వాన్నంగా మారిపోయాయి.

**తులం బంగారం హామీ అమలయ్యేనా**
ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే ఆడబిడ్డ పెండ్లికి కళ్యాణలక్ష్మి పథకం కింద లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని ఇచ్చిన హామీ అమలయ్యేలా కన్పించడం లేదు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా తులం బంగారం హామీ ఊసే ఎత్తడం లేదు. ప్రభుత్వం ఈ పథకం అమలు చేస్తే ఆడబిడ్డ పెండ్లికి ఆర్థికభారం తగ్గుతుందని పేదవర్గాలు బావించినప్పటికి ఇప్పటి వరకు ప్రభుత్వం ఆ హామీ అమలు దిశగా అడుగులు వేయకపోవడం నిరాశే వ్యక్తం చేస్తున్నారు.






# మగవాళ్లు ఈ ఫుడ్స్ తినవద్దు

మగవాళ్లు ఈ 4 ఫుడ్స్ అస్సలు తినొద్దు..ఈ రోజుల్లో యువత కెరీర్, సెటిల్ అవ్వడంపై ఎక్కువ ఫోకస్ పెడుతున్నారు. అందుకే పెళ్లయిన వెంటనే పిల్లలు వద్దని మూడు, నాలుగేళ్లు వెయిట్ చేస్తున్నారు.కానీ తర్వాత పిల్లల కోసం ట్రై చేస్తే.. సమస్యలు స్టార్ట్ అవుతున్నాయి.. ముఖ్యంగా నేటి లైఫ్‌స్టైల్ వల్ల మగవారిలోనూ ఇన్‌ఫెర్టిలిటీ పెరిగిపోతోందట. దీనికి నేటి ఆధునిక జీవనశైలి ప్రధాన కారణంగా నిలుస్తోంది. ఆశ్చర్యకరంగా ఈ సమస్యలు కేవలం మహిళల్లోనే కాకుండా పురుషులలో కూడా సంతానోత్పత్తి సమస్యలకు దారితీస్తున్నాయి.

**ఆహారపు అలవాట్లే అసలు సమస్య!**

వివాహం తర్వాత పురుషులలో సంతానోత్పత్తికి సంబంధించిన అనేక సమస్యలు తలెత్తడానికి ప్రధాన కారణం వారి ఆహారపు అలవాట్లేనని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ సమస్యల నుండి బయటపడటానికి పురుషులు వెంటనే కొన్ని రకాల ఆహారాలకు దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

**పురుషులు తప్పనిసరిగా నివారించాల్సిన 4 ఆహారాలు ఇవే..**

**ట్రాన్స్ ఫ్యాట్స్**
ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ట్రాన్స్ ఫ్యాట్స్ ఉన్న ఆహారాలు అత్యంత అనారోగ్యకరమైనవి. పురుషులు వీటికి ఖచ్చితంగా దూరంగా ఉండాలి. ఎందుకంటే ఈ ట్రాన్స్ ఫ్యాట్స్ పురుషులలో స్పెర్మ్ నాణ్యతను తీవ్రంగా తగ్గిస్తాయి. స్పెయిన్‌లో జరిగిన ఒక అధ్యయనం ప్రకారం.. ఇవి గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా పెంచుతాయి. కుకీలు, కేకులు, డొనట్స్, పేస్ట్రీలు ప్యాక్ చేసిన చిప్స్ సహా కొన్నింటిలో ట్రాన్స్ ఫ్యాట్స్ ఎక్కువగా ఉంటుంది.

**ప్రాసెస్ చేసిన మాంసం**
ఏ రకమైన ప్రాసెస్ చేసిన మాంసాన్ని అధికంగా తీసుకున్నా పురుషులలో స్పెర్మ్ కౌంట్ తగ్గుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి ఈ రకం మాంసంతో తయారు చేసిన ఆహారాలకు దూరంగా ఉండటం మంచిది. కాగా మాంసాన్ని ఎక్కువ కాలం నిల్వ ఉంచడానికి లేదా రుచిని పెంచడానికి కొన్ని పద్ధతుల ద్వారా తయారు చేసిన మాంసం ఉత్పత్తులను ప్రాసెస్ మీట్ అంటారు.

**సోయా ఆహారాలు**
సోయా ఆధారిత ఆహారాలలో ఫైటోఈస్ట్రోజెన్లు అధికంగా ఉంటాయి. వీటిని అధికంగా తీసుకోవడం వలన శరీరంలోని హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుంది. ఇటీవలి అధ్యయనాల ప్రకారం.. ఈ హార్మోన్ల మార్పులు పురుషులలో స్పెర్మ్ కౌంట్‌ను తగ్గించడానికి దారితీస్తాయి.

**అధిక కొవ్వు పాల ఉత్పత్తులు**
అధిక కొవ్వు కలిగిన పాల ఉత్పత్తులు కూడా పురుషులలో సంతానోత్పత్తిపై ప్రభావం చూపుతాయని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. ఒక అధ్యయనంలో ఈ ఉత్పత్తులను ఎక్కువగా వినియోగించడం స్పెర్మ్ నాణ్యత తగ్గడానికి కారణమైందని తేలింది.

**అమృతం కూడా విషమే**
మనకు తెలిసిందే కదా.. అమృతం కూడా విషమే అన్నట్లు ఏ హెల్తీ ఫుడ్ అయినా లిమిట్‌గా తినాలి. హ్యాపీగా, హెల్తీగా ఉండాలంటే సరైన ఫుడ్ ఎంచుకోవడం చాలా ఇంపార్టెంట్. ఈ ఫుడ్స్‌ను అవాయిడ్ చేస్తే మీ ఫ్యామిలీ ప్లానింగ్ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందుకు సాగుతుంది.

# లవంగం నీళ్లు తాగి చూడండి..!

ప్రతి వంటగదిలో సాధారణంగా ఉపయోగించే మసాలా దినుసు అయిన లవంగాలు, ఆహారానికి రుచిని అందించడమే కాకుండా, అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి.ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఒక నెల పాటు ప్రతిరోజూ లవంగం నీటిని తీసుకోవడం వల్ల శరీరంలో అనేక సానుకూల మార్పులు వస్తాయి. లవంగాలలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, యాంటీమైక్రోబయల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.

**లవంగం నీటిని ఎలా తయారు చేయాలి?**
రెండు నుండి మూడు లవంగాలను రాత్రంతా నీటిలో నానబెట్టి ఉదయం ఖాళీ కడుపుతో ఆ నీటిని తాగడం వల్ల ఆరోగ్యానికి చాలా మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ సులభమైన పద్ధతి శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తుంది.


**లవంగం టీ ప్రయోజనాలు:** జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: లవంగాల నీరు జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. ఇది ఆహారాన్ని విచ్ఛిన్నం చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. గ్యాస్, ఆమ్లత్వం, అజీర్ణం, మలబద్ధకం వంటి కడుపు సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది.

**రోగనిరోధక శక్తిని పెంచుతుంది:** లవంగాలలోని యాంటీఆక్సిడెంట్లు, యాంటీమైక్రోబయల్ లక్షణాలు శరీరంలోని ఇన్ఫెక్షన్లతో పోరాడుతాయి. ఇది జలుబు, ఫ్లూ, శ్వాసకోశ వ్యాధులు, వైరల్ వ్యాధుల నుండి రక్షిస్తుంది. అలాగే శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది.

**నోటి ఆరోగ్యం:** లవంగం నీటిలోని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు దుర్వాసన, దంత సమస్యలు, చిగుళ్ల ఇన్ఫెక్షన్లను తగ్గిస్తాయి. ఇది చిగుళ్ళను బలపరుస్తుంది. శ్వాసను తాజాగా ఉంచుతుంది. నోటి పరిశుభ్రతను కాపాడుతుంది.




## సొంతూర్లోనే బిజినెస్ చేయాలంటే..
# దీన్ని మించిది లేదు!



లక్షల్లో లాభాలు..
ఉన్న ఊర్లోనే హాయిగా గౌరవంగా బ్రతికే ఒక సూపర్ బిజినెస్ ఉంటే ఎంత బాగుంటుంది. అయితే ఆ బిజినెస్ డైరీ ఫామ్. చదువుకుని గేదెలు కాసుకోవాలా అని కొంతమంది అనొచ్చు..కానీ, ఈ బిజినెస్‌లో లాభాల గురించి తెలిస్తే మాత్రం ఈ మాట అనరు. సింగల్ టైం ఇన్వెస్ట్మెంట్. చాలా కాలం వరకు ఇన్కమ్ గ్యారంటీ. ఒక్కసారి లాభాల బాట పట్టాక మీకు ఆదాయం పెరగటమే కానీ తగ్గటం అంటూ ఉండదు. అంత మంచి బిజినెస్ ఇది. పాలకి, పాల ఉత్పత్తులకు ఎంత డిమాండ్ ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అలాంటి డైరీ ఫామ్ బిజినెస్ పెట్టాలంటే ఏం కావాలో? ఎలా మొదలుపెట్టాలో ఇప్పుడు తెలుసుకుందాం..

డైరీ ఫార్మ్ పెట్టాలంటే కావాల్సింది స్థలం. మీరు ఒక 10 గేదెలతో డైరీ పెట్టాలనుకుంటే అందుకోసం ముందుగా ఒక ఎక్కువ ఎత్తులో ఒక షెడ్ నిర్మించుకోవాలి. స్థలం సొంతమైతే బెటర్. లీజుకు తీసుకుని డైరీ పెడితే ఖర్చు పెరుగుతుంది. అయితే షెడ్ పైన మాత్రం ఎక్కువ పెట్టుబడి పెట్టవద్దు. షెడ్ సింపుల్‌గా వేసిన సరిపోతుంది. ఇక నీటికోసం, దాణా వెయ్యటానికి తగిన ఏర్పాట్లు చేస్తే మంచిది. షెడ్ రెడీ చేసుకున్న తరువాత మనకు పశువులను కొనవలిసి ఉంటుంది. అవి కూడా ఈనెందుకు సిద్ధంగా ఉన్న బర్రెలను తీసుకుంటే మంచిది. గేదెల ధర ఒక్కోటి రూ.70 వేల వరకు ఉంటుంది. అయితే ఎక్కువ పాలిచ్చే మెహసానా, ముర్రా, హర్యానా జాతుల గేదెలయితే ఒక లక్షా ముప్పయ్ వేల వరకు ఖర్చు పెట్టాల్సి రావొచ్చు.

**ఇతర ఖర్చులు..**
డైరీ ఫామ్‌లో మరో ముఖ్యమైన ఖర్చు దాణా. పశుగ్రాసం బయట నుండి కొని తెచ్చుకోవచ్చు అదే మీకు ఒక రెండు ఎకరాల భూమి ఉన్నట్టయితే పశుగ్రాసం పై పెట్టే ఖర్చు తగ్గుతుంది. పచ్చిగడ్డి, ఎండు గడ్డి పెట్టొచ్చు. వీటితో పాటు వాటికీ రోజు వాటికీ ప్రత్యేకంగా తయారు చేసిన కాంసన్ట్రేట్ ఫీడ్ కూడా ఇవ్వాల్సి ఉంటుంది. ఈ ఫీడ్ కోసం మొక్క జొన్న పొడి, గోధుమ బ్రాన్, నూనె గింజల పిండి (కాటన్‌సీడ్ కేక్, గ్రౌండ్నట్ కేక్) వంటి పదార్థాలతో దీన్ని తయారు చేస్తారు. ఇవేకాకుండా వీటికి తోడు వేరుశనగ గింజలు, శనగ పొడి వంటివి వాడితే పాల ఉత్పత్తి పెరుగుతుంది. ఈ మేతకు అయ్యే ఖర్చు కొంచెం ఎక్కువగానే ఉంటుంది.

**మ్యాన్ పవర్..**
10 గేదెల ఫార్మ్ కోసం ఒక ఇద్దరు వర్కర్లు (మీరు కూడా పని చేసేలా అయితే) అవసరం ఉంటుంది. ఇక మీ ఫార్మ్ రేంజ్ ను బట్టి ఫీడ్ కట్టర్, ప్యాకింగ్ మెషిన్ వంటి వాటికి ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. ఫీడ్ కట్టర్ 10 వేల నుండి మొదలవుతుంది. మొత్తం ఖర్చులు చూసుకుంటే షెడ్ కోసం ఒక 1 లక్షా 50 వేలు, గేదెలు కొనడానికి 10 గేదెలకు దాదాపు 12 లక్షలు, ఇక ఫీడ్ కటింగ్ మెషిన్ కోసం ఒక 20 వేల రూపాయల వరకు ఖర్చు పెట్టాల్సి ఉండొచ్చు. ఈ ఫీడ్ కటింగ్ మెషిన్లలో చాలా ఎక్కువ ధరవి కూడా అందుబాటులో ఉన్నాయి, కానీ స్టార్టింగ్ లో బేసిక్ మెషిన్ సరిపోతుంది. ఇక ఫీడ్ కోసం, వర్కర్ల జీతాల కోసం మీకు నెలకు ఒక 35 వేల రూపాయల ఖర్చు రావొచ్చు. సో మీరు ఒక 10 గేదెలతో డైరీ ప్రారంభించాలనుకుంటే మీకు 15 లక్షల రూపాయలు ఖర్చు అయ్యే అవకాశం ఉంది. ఒకసారి పెట్టుబడి పెడితే మీకు 6 నెలల్లో మీరు పెట్టిన పెట్టుబడి తిగిరి వస్తుంది.

## దీపావళికి ముందు
# ఈ కారు ధర భారీగా తగ్గింది.. ఎంతంటే



కేంద్రం జీఎస్టీ తగ్గిన తర్వాత కార్ల ధరలు భారీగా తగ్గిన విషయం తెలిందే. అలాగే ఇప్పుడు దీపావళి పండగ వస్తోంది. ఇందులో భాగంగా కార్ల ధరలపై మరింతగా డిస్కౌంట్ అందిస్తున్నాయి కంపెనీలు.ఎర్టిగా మార్కెట్లో అత్యధికంగా అమ్ముడవుతున్న MPVలలో ఒకటి. అరీనా రిటైల్ నెట్‌వర్క్ ద్వారా విక్రయిస్తున్న మారుతి సుజుకి ఎర్టిగా గత కొన్ని సంవత్సరాలుగా డిమాండ్ పెరుగుతున్న విభాగంలోకి వస్తుంది. సెప్టెంబర్ 22 నుండి భారతదేశం అంతటా అమల్లోకి వచ్చిన కొత్త %+ూ% కింద పన్ను మార్పుల తర్వాత మారుతి సుజుకి MPV ధరలను తగ్గించింది . ఈ %+ూ% తగ్గింపుతో మారుతి సుజుకి ఎర్టిగా అన్ని వేరియంట్లు రూ. 47,000 వరకు చౌకగా మారాయి.

**మారుతి సుజుకి ఎర్టిగా ధర:**
మారుతి సుజుకి ఎర్టిగా ధరలను వేరియంట్లను బట్టి రూ.32,000 నుండి రూ. 47, 000 వరకు తగ్గించారు. ఇది మాన్యువల్, ఆటోమేటిక్ ట్రాన్స్మిషన్ ఎంపికలలో లభిస్తుంది. మారుతి సుజుకి ఎర్టిగా ఇప్పుడు రూ.8.80 లక్షల ( ఎక్స్-షోరూమ్ ) ప్రారంభ ధరకు వస్తుంది. ఇది తగ్గింపుకు ముందు రూ. 9.12 లక్షలు ( ఎక్స్-షోరూమ్ ) ఉండేది. మారుతి సుజుకి ఎర్టిగా %వీూ౦% టాప్ -ఎండ్ ధర ఇప్పుడు రూ.12.94 లక్షలు ( ఎక్స్-షోరూమ్ ). ఇది మునుపటి టాప్-ఎండ్ ధర రూ.13.41 లక్షల ( ఎక్స్-షోరూమ్ ) నుండి పెరిగింది.

**మారుతి సుజుకి ఎర్టిగా ఆటోమేటిక్ ట్రాన్స్మిషన్ ధర:**
2.0 తగ్గింపుతో మారుతి సుజుకి ఎర్టిగా మాన్యువల్ వేరియంట్ల ధర ఇప్పుడు వేరియంట్‌ను బట్టి రూ.8.80 లక్షలు (ఎక్స్-షోరూమ్), రూ.11.83 లక్షలు (ఎక్స్-షోరూమ్) మధ్య ఉంటుంది. ధర తగ్గింపు వేరియంట్‌ను బట్టి రూ.32,000, రూ.42, 000 మధ్య ఉంటుంది.మరోవైపు మారుతి సుజుకి ఎర్టిగా ఆటోమేటిక్ ట్రాన్స్మిషన్ -ఎక్విప్డ్ వెర్షన్‌ల ధర ఇప్పుడు రూ.11.20 లక్షలు ( ఎక్స్-షోరూమ్ ), రూ.12.94 లక్షలు ( ఎక్స్-షోరూమ్ ) మధ్య ఉంది. ఇది రూ.న11.61 లక్షలు %-% రూ.13.41 లక్షలు ( ఎక్స్-షోరూమ్ ) నుండి తగ్గింది. మారుతి సుజుకి ఎర్టిగా ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ వేరియంట్‌ల ధర తగ్గింపు రూ. 41,000 -రూ. 47,000 మధ్య ఉంటుంది.

**మారుతి సుజుకి ఎర్టిగా ఇంజిన్:**
మారుతి సుజుకి ఎర్టిగా పెట్రోల్, వేరియంట్లలో లభిస్తుంది. ఇది VXi CNG, ZXi CNG ట్రిమ్ ఆప్షన్లలో వస్తుంది. ఈ యొక్క వేరియంట్ల ధర వరుసగా రూ.10.76 లక్షలు ( ఎక్స్ - షోరూమ్ ) రూ.11.83 లక్షలు ( ఎక్స్-షోరూమ్ ) గా ఉంది. జీఎస్టీ తగ్గింపు తర్వాత వరుసగా రూ.40,000, రూ.42,000.

## పోస్టాఫీస్ ఎస్‌బీఐ.. ఇందులో మీ డబ్బుకు ఎక్కువ రాబడి వస్తుంది?




మీ డబ్బును ఎక్కడ పొదుపు లేదా ఇన్వెస్ట్ చేస్తే ఎక్కువ రాబడి, వడ్డీ వస్తుందని ఆలోచిస్తు న్నారా? ఎస్‌బీఐ లేదా పోస్టాఫీస్ ఎందులో పొదుపు చేస్తే మంచదనే డైలమాలో ఉన్నారా? ఎందుకు ఎంత వడ్డీ ఉందనే వివరాలు ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.. పోస్ట్ ఆఫీస్ పొదుపు ఖాతా అన్ని బ్యాలెన్స్‌లపై 4 శాతం వార్షిక వడ్డీని అందిస్తుంది, ఇది బ్యాంకుల కంటే ఎక్కువ రాబడి. పొదుపు ఖాతా వార్షిక వడ్డీ రేటు 2.50 శాతం అందిస్తుంది.

**రెండు పొదుపు ఖాతాల వివరాలు..**
పోస్టాఫీసు పొదుపు ఖాతాలు అన్ని నిల్వలపై 4 శాతం వార్షిక వడ్డీని పొందుతాయి. విశేషమేమిటంటే ప్రభుత్వం ప్రతి త్రైమాసికంలో పోస్టాఫీసు పొదుపు పథకాలపై వడ్డీ రేట్లను సవరిస్తుంది. సెప్టెంబర్ 30, 2025న జరిగిన సమావేశంలో ఆర్థిక మంత్రిత్వ శాఖ 2025-26 ఆర్థిక సంవత్సరం అక్టోబర్-డిసెంబర్ కాలానికి పోస్టాఫీసు పొదుపు ఖాతాలపై వడ్డీ రేట్లను మార్చకుండా ఉంచింది. SBIసేవింగ్స్ ఖాతాలు సంవత్సరానికి 2.50 శాతం వడ్డీ రేటును అందిస్తాయి. అన్ని రకాల పొదుపు ఖాతాలపై త్రైమాసిక వడ్డీ చెల్లించబడుతుంది. అన్నింటికీ ఒకే వడ్డీ రేటు వర్తిస్తుంది. ప్రస్తుతం SBI, HDFC బ్యాంక్, ICICI బ్యాంక్ అన్ని పొదుపు ఖాతాలపై 2.5 శాతం వార్షిక వడ్డీ రేటును అందిస్తున్నాయి.

**వడ్డీ లెక్క..**
పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ ఖాతాపై వడ్డీని ప్రతి నెల 10వ తేదీ నుండి నెలాఖరు వరకు నిర్వహించ బడే కనీస నిల్వ ఆధారంగా లెక్కిస్తారు. ఆర్థిక సంవత్సరం చివరిలో వడ్డీ ఏటా జమ చేయబ డుతుంది. ఖాతా మూసివేత విషయంలో, మునుపటి నెల వరకు వడ్డీ చెల్లించబ డుతుంది.

## గోల్డ్ లోన్ తీసుకుంటున్నారా..?
# అతి తక్కువ వడ్డీకే లోన్స్ ఇచ్చే బ్యాంకులు ఇవే

బంగారు రుణాలకు ఇప్పుడు ఫుల్ డిమాండ్ ఉంది. ఎందుకంటే 2025 నాటికి ఈ లోన్స్ ఏకంగా 122శాతం పెరిగి రూ.2.94 లక్షల కోట్ల బిజినెస్‌ను దాటేశాయి. బంగారం ధరలు పెరగడం, ఆర్బీఐ కొత్తగా నిబంధనలను సులభతరం చేయడం వంటివి దీనికి ప్రధాన కారణాలు అని చెప్పవచ్చు.డబ్బు అత్యవసరంగా అవసరమైనప్పుడు గోల్డ్ లోన్ అనేది బెస్ట్ ఆప్షన్. ఇది చాలా ఫాస్ట్‌గా, నమ్మకంగా డబ్బు అందించే మార్గం. బంగారం ఎందుకంత పెరిగింది? ఈ సంవత్సరం బంగారం కూడా అదిరిపోయే రేంజ్‌లో 44శాతం లాభాలను ఇచ్చింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంకులు గత పదేళ్లుగా బంగారం కొనుగోళ్లను డబుల్ చేశాయి. అమెరికా సెంట్రల్ బ్యాంక్ వడ్డీ రేట్లను తగ్గించడం కూడా బంగారం ధరల ర్యాలీకి కిక్ ఇచ్చింది. అంతేకాకుండా ప్రపంచంలో ఎక్కడ ఏ గొడవ జరిగినా, జనాలు సేఫ్టీ కోసం బంగారం వైపు మళ్లుతున్నారు. అందుకే డిమాండ్ పెరిగి ధరలు రికార్డ్ స్థాయిలో నమోదు




అవుతున్నాయి.బంగారం ధర పెరిగితే, మీరు తాకట్టు పెట్టే బంగారానికి ఎక్కువ లోన్ వస్తుంది. అందుకే గోల్డ్ లోన్‌కు డిమాండ్ భారీగా పెరిగింది. లోన్ తీసుకున్న వాళ్లు మెచ్యూరిటీ అయ్యేవరకు వడ్డీ కట్టాలి. ఈ వడ్డీ రేట్లు బ్యాంకును బట్టి మారుతుంటాయి. 8.05శాతం నుంచి వడ్డీ రేట్లు స్టార్ట్ అవుతాయి.

ప్రముఖ బ్యాంకుల్లో వడ్డీ రేట్లు ఇలా: సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 8.05శాతం నుంచి 8.35శాతం వడ్డీ రేటుతో గరిష్టంగా 12 నెలల కాలపరిమితితో లోన్స్ అందిస్తోంది. దీని ప్రాసెసింగ్ ఫీజు రుణ మొత్తంలో 0.25శాతం. దీనికి జీఎస్టీ అదనం. ఇక్కడ రుణ పరిమితి రూ.10,000 నుండి రూ.40 లక్షల వరకు ఉంది.ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వడ్డీ రేటు 8.20శాతం-11.60శాతం మధ్య ఉంటుంది. లోన్ కాలపరిమితి గరిష్టంగా 12 నెలలు కాగా ప్రాసెసింగ్ ఫీజు రుణ మొత్తాన్ని బట్టి మారుతుంది. లోన్ లిమిట్ రూ.25,000 నుండి రూ.50 లక్షల వరకు లభిస్తుంది.పంజాబ్ నేషనల్ బ్యాంక్ 8.35శాతం నుండి వడ్డీ రేటును విధిస్తుంది. లోన్ కాలపరిమితి 12 నెలలు. ప్రాసెసింగ్ ఫీజు లోన్ మొత్తంలో 0.30శాతంతో పాటు జీఎస్టీ వర్తిస్తుంది. ఈ బ్యాంకులో లోన్ లిమిట్ రూ.25,000 నుండి రూ.25 లక్షల వరకు ఉంది.బ్యాంక్ ఆఫ్ ఇండియా 8.6శాతం-8.75శాతం వడ్డీ రేటుతో గరిష్టంగా 12 నెలల కాలపరిమితితో రుణాలు ఇస్తుంది. దీని ప్రాసెసింగ్ ఫీజు గరిష్టంగా రూ.1,500 వరకు ఉంటుంది. ఇక్కడ లోన్ లిమిట్ రూ.20,000 నుండి రూ.30 లక్షల వరకు ఉంది.ఇక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 8.75శాతం నుండి వడ్డీ రేటును విధిస్తుంది. ఈ బ్యాంకు ఇతర బ్యాంకుల కంటే ఎక్కువ కాలపరిమితిని అంటే గరిష్టంగా 36 నెలల వరకు రుణాలు అందిస్తుంది. ప్రాసెసింగ్ ఫీజు రుణ మొత్తంలో 0.25శాతం ఉంటుంది. లోన్ లిమిట్ రూ.20,000 నుండి రూ.50 లక్షల వరకు ఉంది.మీకు లోన్ ఎంత కాలం కావాలి? ఎంత తక్కువ వడ్డీ ఉంటే మంచిది? ఇలా అన్ని చూసుకుని, మీ అవసరానికి తగ్గట్టుగా బ్యాంకును ఎంచుకోండి. ఇప్పుడున్న ట్రెండ్‌ను బట్టి చూస్తే, గోల్డ్ లోన్ హవా ఇప్పట్లో ఆగేలా లేదు..

# బొల్లారంలో అక్రమ నిర్మాణాలపై మున్సిపాలిటీ కఠిన చర్యలు



**బొల్లారం, అక్టోబర్11 (నినాదం) :** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో అక్రమంగా నిర్మించిన భవనాలపై మున్సిపల్ అధికారులు శనివారం కఠిన చర్యలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించబడిన అనధికార భవనాలను గుర్తించిన మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, పోలీసుల సహకారంతో భారీ స్థాయి లో కూల్చివేత చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ,పట్టణ పరిదిలో నివాస లేదా వాణిజ్య భవనాలను నిర్మించాలనుకునే ప్రతి ఒక్కరూ ముందుగా మున్సి పాలిటీ నుండి భవన నిర్మాణ అనుమతి తీసుకోవడం తప్పనిసరి. అనుమతులు లేకుండా నిర్మా ణాలు చేపడితే వాటిని వెంటనే కూల్చివేయడమే కాకుండా, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ప్రజలు చట్టబద్ధమైన మార్గంలో భవన నిర్మాణ అనుమతుల కోసం మున్సిపల్ కార్యాలయాన్ని సంప్రదించాలని కమిషనర్ సూచించారు. మున్సి పాలిటీ ప్రజల సహకారంతో పట్టణ అభివృద్ధిని సమగ్రమైన విధంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# స్వయం ఉపాధితో మహిళలు స్వయం సంతృప్తి సాధించాలి

**బౌరంపేటలో "శ్రీ అలంకార్ బోటిక్" ను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 11 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండి గల్ మున్సిపాలిటీ బౌరంపేట సింహపురి కాలనీ విజయచౌక్ వద్ద స్వప్న, పద్మ, సౌజన్యలు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ అలంకార్ బోటిక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, మహిళలు స్వ యం ఉపాధి ద్వారా స్వయం సమృద్ధి సాధించా లని, స్వయం ఉపాధి పొందుటకు మహిళలు ధైర్యంగా ముందుకు రావడం సమాజానికి ఆదర్శప్రా యమని, మహిళా ప్రాధాన్యత కలిగిన వ్యాపారాలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొ రేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, 1వ డివిజన్ జనరల్ సెక్రటరీ నవీన్ కుమార్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యు లు నరసింహారెడ్డి, రామ్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రెచ్చిపోతున్న అక్రమ ఇసుక మాఫియా

**వికారాబాద్, అక్టోబర్ 11(నినాదం) :** జిల్లా పరిధిలోని బషీరాబాద్ మండలంలో అక్రమ ఇసుక మాఫియా రెచ్చిపోతోంది. అక్రమంగా ఇసుక తరలింపును అడ్డుకునేందుకు యత్నించిన పోలీసులకు ఇసుక దందా చేసేవారి మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వివాదం చోటు చేసుకున్నట్లు తెలిసింది. పోలీసులపైకే ట్రాక్టర్ ఎక్కించే యత్నం చేయడం చర్చనీయాంశమైయింది. చాల కాలంగా ఈ తంతు కొనసాగుతూనే ఉంది. పోలీసులకు, అక్రమ ఇసుక దందా దారులకు అంతరుద్యం జరుగుతోంది. ఇసుక మాఫియాకు పెద్దల అండదండలు ఉండటంతోనే పోలీసులులను లెక్కచేయ కుండా వ్యవహారం నడుస్తోందని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో నే ఇసుక మాఫియా ఇష్టారాజ్యంగా కొనసాగుతోందని పలువురు భావిస్తున్నారు. పోలీసులనే అడ్డుకునే స్థాయికి చేరుకొన్నారంటే పరిస్థితి దారుణంగా మారిందని ఉక్కుపాదంతో అణిచివేయాల్సిన అవసరం ఉంది.

**జాతీయ కాంగ్రెస్ నాయకురాలు డా.అంజలీ నింబాల్కర్‌ను**

# కలిసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 11 (నినాదం) :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని మేడ్చల్ పట్టణం డీసీసీ భవన్ లో శనివారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ జాతీయ కాంగ్రెస్ నాయకురాలు డాక్టర్ అంజలీ నింబాల్కర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సంబంధించిన కార్యక్రమాల పట్ల డీసీసీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జ్ లు మైనంపల్లి హనుమంత్ రావు, బండి రమేష్, తోటకూర వజ్రేశ్ యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, కోలన్ హనుమంత్ రెడ్డి, శ్రీరంగం, భూపతి రెడ్డి, నక్క ప్రభాకర్, విజయ రెడ్డి గార్లతో కలిసి సమావేశంలో పాల్గొనడం జరిగింది..ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కత్తి కార్తిక గౌడ్



**సిద్దిపేట దుబ్బాక (నినాదం) :** దుబ్బాక పద్మశాలి సంఘం అధ్యక్షులు జిందం గాలయ్య తమ్ముడు బాలకిషన్-కవిత ఏకైక కుమారుడు సాయికృష్ణ శ్రీసమత వివాహ మహోత్సవం సందర్భంగా ఈ వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి, కామోజీ అనురాధ పాల్గొన్నారు.

# జవహర్‌నగర్‌లో వంద ఫీట్ల రోడ్లు కలేనా?

**జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మహేందర్ యాదవ్**



**జవహర్ నగర్, అక్టోబర్ 11 (నినాదం) :** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో 100 ఫీట్ల రోడ్లు కలగానే మిగులుతున్నాయని రోడ్లు తవ్వారు. వదిలేశారు ప్రమాదాలు జరుగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టినట్లు వ్యవహరించడం విడ్డూరంగా ఉందని మేడ్చల్ మల్కాజిగిరి రూరల్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మహేందర్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జవహర్ నగర్లో 100 ఫీట్ల రోడ్లు అవుతున్నాయని సంతోషపడిన ప్రజలకు నిరాశే ఎదురైందని రోడ్డు కోసం తవ్విన గుంతలలో వాహనదారులు పడి చనిపోయిన ఘటనలు చూస్తున్నామన్నారు. వర్షాలకు రోడ్లు పూర్తిగా కొట్టుకపోయి భారీ గుంతలు పడ్డాయని తెలిపారు. వంద ఫీట్ల రోడ్డును అర్ధాంతరంగా ఆపడంలో ఆంతర్యంఏమిటని ప్రశ్నించారు. దీనిపై మున్సిపల్, హెచ్ఎండిఏ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని రోడ్డు పనులను పూర్తి చేయాలని పేర్కొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై సమీక్ష



**అల్వాల్, అక్టోబర్ 11 (నినాదం) :** బంజారాహిల్స్ శ్రీనగర్ కాలనీలో మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి నివాసంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఇన్చార్జిల కీలక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు ఉపఎన్నిక ఏర్పాట్లు, ప్రచార వ్యూహాలు, బూత్ స్థాయిలో కార్యకర్తల సమన్వయం తదితర అంశాలపై చర్చించారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై పార్టీ విజయాన్ని సాధించే దిశగా కార్యాచరణ రూపొందించబడింది. ఈ సమావేశం ద్వారా నేతలు ఏకాభిప్రాయంతో పనిచేసేందుకు సంకల్పబద్ధంగా ముందుకెళ్లాలని నిర్ణయిం చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు శ్రీ ఎల్. రమణ, నవీన్ కుమార్ రెడ్డి , మల్కాజ్ గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి , ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్,స్థానిక నాయకులు అప్పు ఖాన్, వినయ్ మరియు పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి జిల్లా అధ్యక్షుడు కీలకం

**నారాయణ పేట్, మహబూబ్ నగర్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా పరిశీలకులు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, అక్టోబర్11, (నినాదం) :** జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఎంపికలో భాగంగా నారాయణ పేట్, మహబూబ్ నగర్ జిల్లాలకు టిపిసిసి పరిశీలకులుగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, తెలంగాణ ఫిషరీస్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ నియమితులయ్యారు. ఏఐసిసి పరిశీలకులుగా ఎమ్మెల్సీ నారాయణస్వామి తో పాటు కలిసి శ్రీగణేష్ , మెట్టు సాయి కుమార్ నారాయణ పేట లోని సివిఆర్ భవన్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. అక్కడి నాయకుల అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల పాత్ర చాలా కీలకమని చెప్పారు. గతంలో జిల్లా అధ్యక్షులను డైరెక్టుగా నామినేట్ చేసేవారని, కానీ అహ్మదాబాద్ ప్లీనరీలో ఏఐసిసి అగ్ర నాయకులు, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జిల్లా అధ్యక్షులను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అభిప్రాయాల ద్వారా నియమించాలని, కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉండే వ్యక్తులను జిల్లా అధ్యక్షులుగా నియమించాలని చెప్పారని, దానికి అనుగుణంగా ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే తెలంగాణ రాష్ట్రా నికి ఏఐసిసి పరిశీలకులను నియమించారని, వారికి అనుబంధంగా టిపిసిసి రాష్ట్ర నాయకులను పరిశీలకులుగా నియమించిందని వివరించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలను టీపీసీసీకి తెలియజేస్తామని, టిపిసిసి అధ్యక్షులు ఏఐసీసీకి నివేదికను అందజేస్తారని, అన్ని అభిప్రాయాలను క్రోడీకరించి సమర్థులైన వ్యక్తులకు జిల్లా కాంగ్రెస్ పగ్గాలను అప్పజెప్తారని, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన పునాదులు ఏర్పాటు చేయడానికి ఈ ప్రక్రియ ఎంతో ప్రయోజనం ఉంటదని ఎమ్మెల్యే శ్రీగణేష్ ఈ సందర్భగా మాట్లాడారు.

# పోయిన సెల్ ఫోన్ ద్వారా డబ్బులు మాయం : సీఐ వెంకట్



**వికారాబాద్, అక్టోబర్ 11(నినాదం) :** దొంగలించబడిన, పడిపోయిన సెల్ ఫోన్ ద్వారా కూడా ఆర్థిక నేరానికి ఆస్కారం ఉందని మోమిన్ పేట సీఐ వెంకట్ శనివారం విడుదల చేసిన ప్రకటన ద్వారా హెచ్చరిస్తున్నారు. వారాంతపు సంతలు, జాతరలు, ఉత్సవాల సమయంలో మొబైల్ దొంగతనాలు జరుగుతున్నాయని కొన్ని సందర్భాల్లో సెల్ ఫోన్ దొంగతనానికి గురికావడం లాంటి సందర్భాలు విధితమేనని ఈ నేపథ్యంలో సెల్ ఫోన్ లో ఉన్న బాంక్ యూపీఐ ద్వారా డబ్బు స్వాధీనం చేసుకునే అవకాశం ఉన్నదని తెలిపారు. ఈ తరుణంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలిని సూచించారు. మార్కెట్‌లలో మీ మొబైల్‌ను పై జేబులో పెట్టుకోవద్దని, ఫోన్ పట్ల దృష్టిసారించడం శ్రేయస్కరమని పేర్కొన్నారు. ఫోన్ దొంగిలించబడితే సమీపంలోని పోలీసు స్టేషన్ లో క్రింద వివరించిన చర్యలను వెంటనే చేపట్టండి. ఫిర్యాదు చేయాలన్నారు. సిమ్, ఏటీఎంను వెంటనే బ్లాక్ చేయించాలని సూచించారు. లేనిపక్షంలో చేయించలేకపోతే నిందితులు ఓటీపీ ద్వారా ఫోన్ పే ,గూగుల్ పే పాస్వర్డు మార్చేసి డబ్బులను ట్రాన్స్ఫర్ చేసుకునే ప్రమాదం ఉన్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో సదరు భాదితులు బ్యాంక్ నీ సంప్రదించి బ్యాంక్ యూ పీ ఐ సేవల్ని, లావాదేవీలను చేయించాలని వివరించారు. ఫోన్‌లో లాగిన్ అయిన బ్యాంకింగ్, ఇమెయిల్, సోషల్ మీడియా పాస్‌వర్డ్‌లను వెంటనే మార్చాలన్నారు. మోమిన్ పేట సీ ఐ పరిధిలో మార్కెట్, జాతర ప్రాంతాలలో ప్రజాసంక్షేమానికి, నేరాల నివారణకు జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో, డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు సాధారణ దుస్తుల్లో పోలీసులు, అలాగే యూనిఫార్మ్ ఉన్న పోలీసులు నియమించబడ్డారని తెలిపారు. మార్కెట్లకు సమీపంలో పోలీస్ పెట్రోల్ మొబైల్, పోలీస్ వాహనం ఉండీ అక్కడ కూడా పోలీసు వారు అందుబాటులో ఉంటారని మార్కెట్లో మీ యొక్క మొబైల్ దొంగిలించబడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో లేదా మార్కెట్‌కు సమీపంలోని పోలీసులు దగ్గరికి వెళ్లి ఫిర్యాదు చేయాలన్నారు. పోలీస్ మీ సమస్యను తక్షణమే స్వీకరించి తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ విధంగా ఫోన్ పోయిన, సైబర్ మోసానికి గురైన ప్రతి కేసులో పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో సహకరిస్తుందని పేర్కొన్నారు. సమస్యను వెంటనే పోలీస్ కు తెలియచేసి సహాయాన్ని కోరాలని తెలిపారు. ప్రజలు ఇలాంటి మోసపూరిత సంఘటనలు ఎదురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ కు కాల్ చేయాలని సూచించారు. అదేవిధంగా ఏ విధమైన సైబర్ సంబంధిత మోసానికి గురి అయినట్లయితే వెంటనే మోమిన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయానికి రావాలన్నారు. పోలీసు శాఖ సూచనలు ప్రజారక్షణలో భాగమని పాటించాలని అన్నారు.

**అలంకార ప్రియుడు**

# శ్రీ వెంకటేశ్వర స్వామి



**అల్వాల్,అక్టోబర్ 11( నినాదం) :** అలంకారాలకు నిల యం ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయం. అలం కార ప్రియుడు, కలియుగంలో భక్తులను రక్షించడానికి తానే స్వయంగా వైకుంఠ నుండి వెలసిన కలియుగ నివాసుడు, ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరునికి శనివారం సందర్భంగా శ్రీనివాసుడికి అద్భుత అలంకరణ చేసిన అలంకార బ్రహ్మ, ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు. రెండో శనివారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# దుర్గా దేవి ఆలయ ప్రతిష్ట మహోత్సవ పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 11 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లి 12వ వార్డు ఇందిరమ్మ కాలనీలోని నూతనంగా నిర్మించిన దుర్గాదేవి అమ్మవారి విగ్రహా ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శంబిపూర్ కృష్ణ మాట్లాడుతూ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నాగరాజు యాదవ్, మాజీ సర్పంచ్ కొమురయ్య యాదవ్, తాజా మాజీ కౌన్సిలర్ శివనూరి మల్లేష్, సీనియర్ నాయకులు సగ్గడి శ్రీనివాస్, ఆకుల బాబు, బీఆర్ఎస్ మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ శివ యాదవ్, వార్డు ప్రెసిడెంట్లు సగ్గిడి నర్సింగ్ రావు, శ్యామ్, నాయకులు రామ్, రాజేష్, పరశురామ్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# డివిజన్ అన్ని విధాల అభివృద్ధి చేస్తాం

**కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి**



**అల్వాల్, అక్టోబర్ 11( నినాదం)** అల్వాల్ డివిజన్ అన్ని విధాలుగా అభివృద్ధి చేయనున్నట్లు కార్పోరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని రెడ్డి ఎన్క్లేవ్ లో పార్కు అభివృద్ధికి చర్యలు చేపట్టిన ఉద్యానవన శాఖ. ఆధునీకరణ లో భాగంగా కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి బోర్వెల్ కు శంకుస్థాపన చేశారు. పార్కును అభివృద్ధి చేయడం వలన ప్రజలకు ఆహ్లాదంతో పాటు ఆరోగ్యాన్ని ఇచ్చే వాతావరణం కలిగి ఉంటుందని ఆమె తెలిపారు. ఓపెన్ జిమ్ ,వాకింగ్ పాత్ ,గ్రీనరీ పై దృష్టి పెట్టడం జరుగుతుందని, అర్టికల్చర్ ఇంచార్జ్ రాజు తెలిపారు . ఈ కార్యక్రమంలో కాలనీవాసులు దివాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, ప్రదీప్, ప్రశాంత్ రెడ్డి , నరేందర్ రెడ్డి స్థానిక నాయకులు యాదగిరి గౌడ్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల మధ్య సొంటి రెడ్డి వెంకట ప్రియతమ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ**

**ఆనందం వ్యక్తం చేసిన విద్యార్థులు, ఆశీస్సులు అందజేసిన అధ్యాపకులు**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 11 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) మాజీ ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి పుత్రుడు చిరంజీవి సొంటిరెడ్డి వెంకట ప్రీతమ్ రెడ్డి జన్మదిన వేడుకలు గాజులరామారం లోని ప్రభుత్వ పాఠశాల లో పాఠశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి నిరాడంబరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠ శాలలోని విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేసి మిఠాయిలు అందజేశారు. చిరంజీవి సొంటి రెడ్డి వెంకట ప్రియతమ్ రెడ్డి బాల్యము నుండే తండ్రి సొంటి రెడ్డి పున్నారెడ్డి చేపడుతున్న సామాజిక సేవలో పాల్గొంటూ సామాజిక సేవా లక్షణాలను పుణికిపుచున్నారని, తండ్రి బాటలో నడిచే తనయుడుగా ప్రజా సేవలో భావితరాలకు ఎందరికో ఆదర్శంగా నిలుస్తారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక బృందం ఆశీస్సులు అందజేస్తూ కొనియాడారు. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి గారు, సతీమణి చైతన్య పున్నారెడ్డి, బంధుమిత్రులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీసీలకు 42శాతం రిజర్వేషన్ ప్రకటించాకే ఎన్నికలకు వెళ్లాలి

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నర్సింలు యాదవ్**

**సిద్దిపేట దుబ్బాక (నినాదం):** తొగుట మండల కేంద్రం లో అఖిల పక్ష బీసీ నాయకులు బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చాకే ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు .ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేయకుండా ఉండాలని వారు కోరారు. బీసీ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో ఈనెల 14న రాష్ట్ర బందుకు పిలుపునిచ్చిన నిమధ్యంలో నేపథ్యంలో బిసి ప్రజలందరూ కూడా విజయవంతం చేయాలని కోరారు కార్యక్రమంలో నాయకులు దోమల కొమురయ్య, పాతుకుల వెంకటేశం సిరినేని గోవర్ధన్, చిక్కుడు చంద్రం చిక్కుడు రమేష్ , చిప్ప నరసింహులు, బండారు రమేష్ గౌడ్, గొడుగు ఐలయ్య, కృష్ణగౌడ్. బొడ్డు తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# ఆశా వర్కర్ల పట్ల కేంద్రం వివక్షత తగదు

**యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహాసభలో సిఐటియు నాయకులు**

**26 వేలు కనీస వేతనం, వర్కర్లపై అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్**






**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,అక్టోబర్11(నినాదం):** కేంద్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల పట్ల తీవ్రమైన వివక్షతను ప్రదర్శిస్తుందని, కరోనా కాలంలో ప్రాణాలకు తెగించి ప్రజల ప్రాణాలు కాపాడిన ఆశా వర్కర్లను, డబ్ల్యూహెచ్ఓ సహా అనేక అంతర్జాతీయ సంస్థలు ఆశా వర్కర్ల సేవలను గుర్తించి, గౌరవించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం మాత్రం సరైన గుర్తింపు గౌరవాన్ని కల్పించడం లేదని సిఐటియు మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు అశోక్ విమర్శించారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాలుగో మహాసభ శనివారం సిఐటియు జిల్లా కార్యాలయం కమలా నగర్ లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆశా వర్కర్స్ యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు ఎ.హేమలత జెండా ఎగిరేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రారంభ మహాసభలో సిఐటీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎ.అశోక్ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26,000 అమలు, ఉద్యోగ భద్రత, పని కేంద్రాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. కరోనాకాలంలో ప్రజల ప్రాణాలను కాపాడిన ఆశా వర్కర్ల సేవలను డబ్ల్యూహెచ్ఓ గుర్తించింది. కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం సరైన గౌరవం ఇవ్వడం లేదు అని విమర్శించారు. నిర్దిష్ట పనిగంటలు లేకుండా వెట్టి చాకిరి చేయించడం అన్యాయం. మహిళా శ్రామికుల శ్రమను కేంద్ర ప్రభుత్వం చులకనగా చూస్తోంది. ఆశా వర్కర్లు లేకపోతే వైద్య సేవలు పూర్తిగా స్తంభించిపోతావి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికల ముందు వాగ్దానం చేసిన రూ.18,000 వేతన హామీ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. సిఐటీయూ కార్యదర్శి జె.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆశా వర్కర్లపై అధికారుల వేధింపులు తక్షణం ఆపాలన్నారు. ఎవరు వేధిస్తే సిఐటీయూ చూస్తూ ఊరుకోదు అని హెచ్చరించారు. జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50 లక్షల ప్రమాద బీమా హామీ ఇచ్చి ఇప్పటికీ జీవో విడుదల చేయలేదు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, అంత్యక్రియల ఖర్చు, ప్రమాద బీమా వంటి సౌకర్యాలు తక్షణమే అమలు చేయాలి అని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి రేవతి కళ్యాణి మాట్లాడుతూ.. సిఐటీయూ పోరాటాల వల్లే ఆశా వర్కర్లకు గుర్తింపు లభించింది. వేతనం లేని స్థితి నుంచి రూ.9,900 వరకు తీసుకురావడం మా ఉద్యమాల ఫలితం. ఇకనైనా ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి ముందుకురావాలి అని పేర్కొన్నారు. మహాసభలో పాల్గొన్న ఐద్వా మేడ్చల్ జిల్లా కార్యదర్శి వినోద, అంగన్వాడి మేడ్చల్ జిల్లా కార్యదర్శి శోభరాణి ఆశా వర్కర్ల పోరాటానికి సంఘీభావం తెలిపారు. ఆశా, అంగన్వాడి, మిడ్‌డే మీల్ వర్కర్లు ప్రజల ఆరోగ్యం, పిల్లల సంక్షేమానికి వెన్నెముకలని కానీ ప్రభుత్వాలు వారి శ్రమకు తగిన గౌరవం ఇవ్వడం లేదని వినోద మాట్లాడారు. కనీస వేతనాలు తక్షణమే అమలు చేయాలి అన్నారు. శోభరాణి మాట్లాడుతూ ప్రజా ఆరోగ్య వ్యవస్థ ఆశా వర్కర్ల భుజాలపై నడుస్తోంది. వారికి స్థిరమైన వేతనం, పెన్షన్, ప్రమాద బీమా వంటి సదుపాయాలు కల్పించాలి. ఆశా వర్కర్ల న్యాయబద్ధమైన డిమాండ్లకు అంగన్వాడి యూనియన్ పూర్తి మద్దతు ఇస్తుంది అన్నారు. మహాసభ తుది తీర్మానంగా కనీస వేతనం రూ.26,000 అమలు, ఉద్యోగ భద్రత, ప్రమోషన్‌లు, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలకు డిమాండ్ చేస్తూ, అవసరమైతే ఆందోళన కార్యక్రమాలు ప్రారంభిస్తామని యూనియన్ ప్రకటించింది. ఈ కార్యక్రమం లో సిఐటియు మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.శ్రీనివాస్, ఆశ వర్కర్ల యూనియన్ నాయకులు రాధ, వసంతి, కోమలత తదితరులు పాల్గొన్నారు.



## నిశ్చితార్థ వేడుకకు హాజరైన కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్

**జమ్మికుంట, అక్టోబర్ 12 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్ ఫంక్షన్ హాల్ లో పిట్టల మధు అనూష ల నిశ్చితార్థ వేడుకలకు హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించిన కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్. శనివారం జమ్మికుంటలో జరిగిన నిశ్చితార్థ వేడుకలకు హాజరైన రమేష్ కాబోయే నూతన దంపతులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ,ఆ భగవంతుడి ఆశీస్సులతో కాబోయే నూతన వధు వరులు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుడిని వేడుకున్నట్లు రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కంది దిలీప్ రెడ్డి పుట్టరాజు డాక్టర్ పెండ్లి అన్వేష్ తోపాటు టిఆర్ఎస్ యూత్ నాయకులు జెకె చిరంజీవి జానీ అఖిల్ శ్రీకాంత్ రాకేష్ కొండ అర్జున్ విజయ్ రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 14న బిసి సంఘాల తెలంగాణ బంద్ పిలుపు

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అది మల్లేశం పటేల్**



**కరీంనగర్, అక్టోబర్ 11(నినాదం):** 14వ తారీఖు జరగబోయే తెలంగాణ బంద్ ను విజయ వంతం చేయాలని పార్టీలకు అతీతంగా, బీసీ సంఘాలకు అతీతంగా అందరం ఏకమై బీసీల సత్తా ఏందో బంద్ ద్వారా చూపిద్దామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అది మల్లేశం పటేల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మీ అందరిని పేరు పేరునా కోరుకొంటున్నాను బీసీలతో ఆటలాడుతున్న ప్రభుత్వాలకు హెచ్చరిస్తు మనందరం ఏకమౌదం, ఒకటవుదాం బందును విజయవంతం చేద్దాం. మేము ఎంతో మాకు అంత మీరున్నది ఎంత మీకెందుకు పది శాతం. మాకెందుకు ఇవ్వరు 42శాతం అని నిలదీస్తామని, బంద్ ద్వారా 14వ తారీకు నిరసన కార్యక్రమం చేపడతాం.అన్నారు. ఈ కార్యక్రమం బిసి బంధావు లందరు విజయ వంతం చేయాలని కోరారు.

## దూరమవుతున్న వైకుంఠ రథం సేవలు

**నిరుపేదలకు సరైన రీతిలో అందని రూపాయి అంతక్రియల పథకం**

**అధికారుల నిర్లక్ష్యంతో పేదవారికి అందని సేవలు**

**వార్డ్ జవాను కు బాధ్యతలు ఇవ్వాలని కోరుచున్న ప్రజలు, నాయకులు**

**పథకం పని తీరు పరశీలించని కమీషనర్**



**కరీంనగర్, అక్టోబర్ 11 (నినాదం):** నిరుపేద ప్రజానీకం కోసం. మంచి ఉద్దేశంతో పేద ప్రజలకు మేలు జరగాలని కరీంనగర్ నగరపాలక సంస్థ ప్రవేశపెట్టిన ఒక రూపాయి తో అంతక్రియల పథకం యొక్క లాభం నిరుపేదలకు సరైన రీతిలో అందడం లేదు, ఇది కేవలం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే పేదవారు ఈ పథకం ఉపయోగించు కోవడం చాలా ఇబ్బందితో కూడుకున్న వ్యవహారం అయింది ఎందుకనగా ఈ పథకం యొక్క బాధ్యతలు డివిజన్ ఆఫీసర్ కి అప్పగించడం వలన అతనికి డివిజన్లోని ప్రజలతో సంబంధం లేకపోవడం వలన డివిజన్లో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబ సభ్యులు అతనికి ఫోన్ చేస్తే అతను సరైన రీతిలో స్పందించడం లేదు, ఏ అధికారి దగ్గరికి వెళ్ళినా వాడా ఆఫీసర్ను సంప్రదించండి అని ఉచిత సలహాలు ఇస్తున్నారు. కుటుంబంలోని వ్యక్తి మరణించి బాధలో ఉన్నవారు బల్దియా చుట్టూ తిరగలేక చాలా ఇబ్బంది పడుతున్నారు. డివిజన్ యొక్క ప్రజల నుండి మున్సిపల్ కమిషనర్ ను కోరుకొనేది నిత్యం వాడలో పారిశుధ్య పనులు చేయిస్తూ, ప్రజలతో సంబంధాలు కలిగి ఉన్న వాడ యొక్క జవాన్ గాని ఈ పథకం బాధ్యతలు అప్పగించినచో ఆ పథకానికి అవసరమైనటువంటి, ఆధార్ కార్డు, రేషన్ కార్డు పలానా వ్యక్తి ఇల్లు అతనికి సంబంధించిన వివరములు ఆ యొక్క జవాను కు తెలిసి ఉండడంతో అతను వచ్చి వివరాలు తెలుసుకొని తొందరగా ఈ యొక్క పథకం అమలు అయ్యేటట్టు చూడగలుగుతాడు ఆ యొక్క డివిజన్ జవాన్ కి బాధ్యత అప్పగించవలసిందిగా కోరుతున్నా ప్రజలు. ఈ పథకం ఏ ఒక్క కార్పొరేటర్ వల్ల, డివిజన్ సంబంధించిన వ్యక్తి తో గాని నడవడం లేదు ఇది కేవలం నగరపాలక సంస్థకు చెందినది. మున్సిపల్ కమిషనర్ ఆలోచించి తాగు నిర్ణయం తీసుకోని ప్రజలకు సులభంగా ఫోన్ చేస్తే వచ్చే విదంగా మరణించిన కుటుంబానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా బాధ్యతలు ప్రజలతో సంబంధం కల్గిన అధికారులకు ఇవ్వాలని కోరుతున్నా నగర ప్రజలు.

## రియల్ హీరో ఈటల.... రీల్ హీరో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**ఈటెలను విమర్శిస్తే సహించేది లేదు..**

**బిజెపి నాయకుడు రాచపల్లి వెంకటేష్**



**జమ్మికుంట, అక్టోబర్ 11 (నినాదం):** జనం కోసం పనిచేసే నాయకుడు ఈటెల రాజేందర్ అని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజల కోసం పనిచేస్తూ ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న ఉద్యమ నేత ఈటల ను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని దళిత నాయకుడు రాచపల్లి వెంకటేష్ అన్నారు. ఈటల రాజేందర్ రియల్ హీరో అని రీల్స్ చేస్తూ జీవించే వ్యక్తి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అని వెంకటేష్ అన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, 25 సంవత్సరాల రాజకీయ చరిత్ర కలిగిన మచ్చలేని నాయకుడు ఈటల రాజేందర్ అని అలాంటి వ్యక్తిని ఓట్లు వేయకుంటే చస్తానని బెదిరించి గెలిచిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విమర్శించడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని వెంకటేష్ మండిపడ్డారు. ఈటెల రాజేందర్ నియోజకవర్గానికి వస్తే ఎమ్మెల్యే కు వణుకు పుడుతుందని ఈటల కు జనంలో వస్తున్న స్పందన చూస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు కనీసం డిపాజిట్లు కూడా వస్తాయో లేవని వారు భయపడుతున్నారని వెంకటేష్ అన్నారు. జనహృదయ నేతగా నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతగా ఈటల చేసిన సేవలను ఇప్పటికి నియోజకవర్గ ప్రజలు తలుచుకుంటున్నారని మళ్ళీ ఆయనే రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఈటెల రాజేందర్ లాంటి వ్యక్తిని విమర్శిస్తే నియోజకవర్గంలో ఏ నాయకుడిని తిరగనియ్యమని వెంకటేష్ హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించే విధంగా ఈటెల రాజేందర్ పనిచేస్తున్నారని ఆయన ఆదేశాల మేరకు పార్టీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత ప్రతి కార్యకర్త తీసుకుంటాడని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అనవసరంగా ఈటలను విమర్శిస్తే ఎవరిని వదిలి పెట్టమని ఆయన హెచ్చరించారు.

# మానవ హక్కుల వేదిక సదస్సు పోస్టర్ ఆవిష్కరణ



**జమ్మికుంట, అక్టోబర్ 12 (నినాదం):** ఈ నెల 12వ తేదీన హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మానవ హక్కుల వేదిక ఉభయ రాష్ట్రాల స్థాయి బాలగోపాల్ 16 వ స్మారక సమావేశపు గోడపత్రికను కరీంనగర్ జిల్లా కమిటీ సభ్యులు శనివారం జమ్మికుంటలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మానవ హక్కుల వేదిక జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ అచ్యుత్ కుమార్ మాట్లాడుతూ మానవ హక్కుల రంగంలో బాలగోపాల్ గారు మూడు దశాబ్దాల పాటు విశేష కృషి చేసిన విషయం తెలుగు సమాజం ఇంకా మరిచిపోలేదని అన్నారు. బాలగోపాల్ తన ఆలోచన విధానం, కార్యాచరణ ద్వారా మానవ హక్కులు అందరూ తమ ఆర్థిక, సామాజిక, లింగ స్థితిగతులతో సంబంధం లేకుండా అనుభవించే సమాజం కోసం ఆరాటపడ్డారన్నారు. ఈ 12 వ తేదీ ఆదివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగే బాల గోపాల్ స్మారక సదస్సుకు హక్కుల అభిమానులందరూ హాజరు కావాలని వారు కోరారు. ఈ సదస్సులోబస్తర్ ఎవరిది? ఆదివాసీల భవిష్యత్తు కోసం పోరాటం" అనే అంశంపై ప్రముఖ సామాజిక కార్యకర్త ప్రొఫెసర్ నందిని సుందర్ మాట్లాడుతారని తెలిపారు. "ఎన్నికల ప్రజాస్వామ్య వ్యవస్థకు సవాళ్లు" అనే అంశంపై యోగేంద్ర యాదవ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ( కృత్రిమ మేధ) కాలంలో ప్రజల వ్యక్తిగత గోప్యత హక్కు" పై అపార్ గుప్త కొత్త తరహా భూ దొంగతనాలు " అనే అంశంపై పి. ఎస్ అజయ్ కుమార్ మాట్లాడుతారని పేర్కొన్నారు. గోడపత్రిక ఆవిష్కరణలో జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ అచ్యుత్ కుమార్ తో పాటు కమిటీ సభ్యులు ఈ. చైతన్య, కే సదానందం, ప్రశాంత్, ఏసుబాబు, సమ్మయ్యలు పాల్గొన్నారు.

## రైతు ఆదాయ పెంపుకై కిసాన్ గ్రామీణ మేళా

**పి. సుగుణాకర్ రావు, అధ్యక్షులు, కిసాన్ జాగరణ్**




**కరీంనగర్, అక్టోబర్ 11(నినాదం):** నగరంలోని అంబేద్కర్ స్టేడియంలో డిసెంబర్ 1, 2, 3 తేదీలలో రైతు ప్రయోజనాలకై కిసాన్ గ్రామీణ మేళా నిర్వహిస్తున్నామని కిసాన్ జాగరణ్ అధ్యక్షులు రైతు నాయకులు పి సుగుణాకర్ రావు తెలిపారు. శనివారం రోజున నిర్వహించిన పత్రికా సమావేశంలో పి సుగుణాకర్ రావు మాట్లాడుతూ, 2022, 2023 సంవత్సరాలలో రెండు పర్యాయాలు కరీంనగర్లో రైతు ప్రయోజనాలకై కిసాన్ గ్రామీణ మేల పెద్ద ఎత్తున నిర్వహించామని ఇట్టి కిసాన్ గ్రామీణ మేల తెలంగాణలోనే అధిక సంఖ్యలో ప్రజలు సందర్శించిన వ్యవసాయ ప్రదర్శనలుగా గుర్తించబడినది అని తెలిపారు. ఈసారి కూడా వినూత్న పద్ధతులతో ఆధునిక, శాస్త్ర, సాంకేతిక అభివృద్ధి రైతు వద్దకు చేర్చుట, రైతు పంటల అధిక ఉత్పత్తిని పెంచేల, రైతులు తమ పంటలను అధిక ధరలకు అమ్ముకునే అవగాహన, పంట మార్పిడితో వచ్చే లాభాలు, డ్రోన్స్, రోబోట్స్ లాంటి కొత్త పరికరాల వినియోగం, డైరీ, గొర్రెల పెంపకం, ఫామ్ ఆయిల్, కూరగాయలు, పండ్ల తోటలతో లాభాలు గడించడం లాంటి అనేక విషయాలపై రైతులను చైతన్య పరిచాలనే లక్ష్యంగా కిసాన్ జాగరన్ నవనిర్మాణ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ కిసాన్ గ్రామీణ మేలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్ర ,రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు భాగస్వామ్యులుగా చేసే కేంద్ర, రాష్ట్ర పథకాలు రైతులకు చేర్చే విధంగా ఈ మేళా ఉంటుందని తెలిపారు. రైతులకు కావలసిన మిషనరీ పనిముట్లు, విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు హోల్ సేల్ ధరలకే అమ్మటకు కొన్ని కంపెనీలు ప్రకటించయున్నాయని తెలిపారు. రైతులకు విషయ అవగాహనతో పాటు తక్కువ ధరకే వ్యవసాయ ఇన్పుట్స్ లభించ నున్నాయని తెలిపారు. నవనిర్మాణ ఫౌండేషన్ అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ, రైతులకు, గ్రామీణ ప్రజలకు లాభం చేకూర్చే విధంగా ఈ కిసాన్ గ్రామీణ మేల ఉంటుందని ఈ తరహా లో తెలంగాణ రాష్ట్రంలో మరెక్కడ వ్యవసాయ ప్రదర్శన ఉండదని తెలిపారు.ఈ కార్యక్రమంలో నవనిర్మాణ ఫౌండేషన్ సభ్యులు సాయి జ్యోతి, గంప జగన్, దుర్గం మారుతి, జెడి భగవాన్, తాడూరి బ్రహ్మం, కూరగాయల తిరుపతి, మిరియాల్కర్ ఆనంద్, నగునూరి లక్ష్మణ్, నరసింహారెడ్డి, సత్యనారాయణ రావు, కుమార్, బ్రిడ్జ్ మోహన్ రాథోడ్, భాష బోయిన ప్రదీప్, ఇతర రైతు నాయకులు పాల్గొన్నారు.



## వ్యవసాయ అభివృద్ధితో రైతు ఆదాయం రెట్టింపు

**జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి భాగ్యలక్ష్మి**

**పిఎం ధనధాన్య కృషి యోజన పథకం ప్రారంభం**

**జమ్మికుంట, అక్టోబర్ 12 (నినాదం):** వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడంతో పాటు రైతు ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని దానికి ప్రధానమంత్రి ధన ధాన్య యోజన పథకం కింద నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయడం జరుగుతుందని కరీంనగర్ జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి భాగ్యలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశంలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం కోసం రైతుల ఆదాయం ను రెట్టింపు చేయడం కోసం ప్రధాని నరేంద్ర మోడీ పీఎం ధన ధాన్య కృషి యోజన పథకం ను ప్రారంభించారని, జూలై 16, 2025న ఆమోదించబడిన ఈ పథకం, 6 సంవత్సరాల పాటు 24,000 కోట్ల వార్షిక వ్యయంతో దేశం లోని తక్కువ ఉత్పాదకత గల వ్యవసాయ రంగం లో వెనుకబడిన 100 వ్యవసాయ జిల్లాలకు చెందిన 1.7 కోట్ల మంది రైతులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరేలా వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం, పంట వైవిధ్యతను ప్రోత్సహించడం, నీటిపారుదల మరియు నిల్వను మెరుగుపరచడం మరియు రుణ సదుపాయాన్ని నిర్ధారించడం వంటి వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తుందని ఈ పథకం గురించి తెలియచేసారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్టుఎన్ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నెముక.అటువంటి రైతులను ప్రోత్సహించేలా భారత ప్రధాని పి.యం ధనధాన్య కృషి యోజన పథకం ను ఏర్పాటు చేశారని అలాగే అపరాలను సాగు చేసే రైతుల అభివృద్ధి కోసం 11 వేల కోట్లతో అపరాల ఉత్పత్తిని పెంచడం తో పాటు ఆరోగ్యకరమైన ఆహారము అందించడానికి, పరిశ్రమలను ఏర్పాటు చేయడం కొరకు పప్పు ధాన్యాల స్వాళంభన మిషన్ ను చేయడం జరిగిందని వివరించారు. అలాగే వ్యవసాయ రంగంలో మహిళలకు ఆదిగా ప్రాధాన్యత ఇస్తున్నారని తెలుపుతూ రాబోయే రోజుల్లో కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ మరియు అనుబంధ రంగాలు రైతుల సంక్షేమాలకు పాటుపడుతాయని తెలిపారు.అదేవిధంగా పప్పు ధాన్యాలు సాగు చేసే రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం

**నేరాల నియంత్రణలో నిఘా నేత్రాల పాత్ర కీలకం..**

**మార్నింగ్ వాక్ విత్ పబ్లిక్ కార్యక్రమంలో సిఐ లక్ష్మీనారాయణ**

**జమ్మికుంట, అక్టోబర్ 12 (నినాదం)** ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని నేరాల నియంత్రణలో నిఘా నేత్రాల పాత్ర కీలకమని జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ తెలిపారు. శనివారం మార్నింగ్ వాక్ విత్ పబ్లిక్ అనే కార్యక్రమంలో భాగంగా ఇల్లంతకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో ఆయన పాల్గొన్నారు. కరీంనగర్ సిపి ఆదేశాల మేరకు మార్నింగ్ వాక్ విత్ పబ్లిక్ అని ఒక వినూత్న కార్యక్రమానికి పోలీస్లు ఒక కార్యక్రమాన్ని ప్రారంభించారు. అందులో భాగంగా శనివారం మండలంలోని సిరిసేడు గ్రామంలో ఇల్లంతకుంట ఎస్సై క్రాంతి కుమార్ జమ్మికుంట రూరల్ సీఐ



లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ప్రజలతో మమేకమై గ్రామంలో వారు మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సిరిసేడు గ్రామ ప్రజల ఐక్యత బాగుందని నేరాల నియంత్రణ కోసం సుమారు 60 వేల రూపాయల విలువచేసే ఐదు సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం వారు అందించిన సహకారం అభినందనీయమని రెండు రోజుల్లో సీసీ కెమెరాల ను గ్రామంలో ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలతో మాట్లాడారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కుల మతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి జీవిస్తేనే ఏదైనా సాధించవచ్చునని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న పోలీస్ స్టేషన్కు వచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని వ్యక్తిగత దూషణలకు వెళ్తే కేసులు నమోదు అవుతాయని ఏ సమస్యనైనా సామరస్యంగా పరిష్కరించుకుంటే వివాదాలు సద్దుమనుగుతాయని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిరిసేడు మాజీ సర్పంచ్ రఫీ ఖాన్ కాంగ్రెస్ నేత వంగ రామకృష్ణ బీఆర్ఎస్ యువ నాయకుడు జెకె తోపాటు పలువురు గ్రామస్తులు మాజీ ప్రజాప్రతినిధులు మహిళలు వృద్ధులు యువత పాల్గొన్నారు.



## సగరుల సంక్షేమానికి కృషి చేయాలి

**నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్‌ను కోరిన సగర సంఘం నాయకులు**

**జమ్మికుంట, అక్టోబర్ 12 (నినాదం):** సగరుల సంక్షేమా నికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని కరీంనగర్ జిల్లా సగర సంఘం అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ సగర కోరారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితెల ప్రణవ్‌బాబును సగర సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల హుజురాబాద్ మండలంలోని కనుకులగిద్ద గ్రామ కుల సంఘం భవనానికి రూ.5లక్షలు మంజూరు చేయించినందుకు శాలువా కప్పి, పూల మొక్క అందజేశారు. నిధుల మంజూరుకు కృషి చేసినందుకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వీణవంక మండలంలోని రెడ్డిపల్లి, కొత్తపల్లి, శ్రీరాములపేట, వల్భాపూర్, జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలల్లో సగర సంఘం భవనాలకు భూమి కేటాయించడంతో పాటు ప్రత్యేకమైన నిధులు మంజూరు చేయించాలని కోరారు. ఈ సందర్భంగా పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఏరుకొండ ప్రసాద్ సగర, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ మండల అధ్యక్షుడు, సగర సంఘం నాయకుడు కొల్లూరి కిరణ్ సగర, కొత్తపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు గుంటి రాజయ్య సగర, సగర సంఘం నాయకులు కుర్మిండ్ల సుఖేష్ సగర, బొడిపెల్లి కుమార్ సగర, గుంటి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



## జమ్మికుంటలో ఎస్ఎస్ ఫిష్ మర్చంట్ ప్రారంభం

**నాణ్యమైన చేపలను కస్టమర్లకు అందించాలి**

**కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్**

**జమ్మికుంట, అక్టోబర్ 12 (నినాదం):** జమ్మికుంట పట్టణంలో లైవ్ ఫిష్ మర్చంట్ ను ప్రారంభించిన కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్. జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన గరిగంటి సురేష్ అనే యువకుడు పట్టణ ప్రజలకు నాణ్యమైన చేపలను సరసమైన ధరలకు అందించాలనే ఉద్దేశంతో ఎస్ ఎస్ ఫిష్ మర్చంట్ ను ఏర్పాటు చేయగా దానిని పింగళి రమేష్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, జమ్మికుంట పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు నాణ్యమైన చేపలను అందించాలని ఏర్పాటుచేసిన ఎస్ఎస్ ఫిష్ మర్చంట్ ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు. జమ్మికుంటలో ప్రజలకు అందుబాటులో చికెన్ మటన్ షాపులు అందుబాటులో ఉన్నాయని ప్రకృతి సిద్ధంగా లభించే చేపల మార్కెట్ ఉన్నప్పటికీ లైవ్ చేపలను ప్రజలకు అందించాలని యువకుడు సురేష్ ఏర్పాటు చేసుకున్న ఈ షాపు మంచి పేరు తెచ్చుకొని ముందుకు పోవాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన చేపలను విక్రయించాలని లాభం తక్కువ ఉన్నప్పటికీ నాణ్యమైనవి ప్రజలకు అందిస్తే త్వరగా షాప్ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అనంతరం షాపు యజమాని సురేష్ మాట్లాడుతూ, జమ్మికుంట పట్టణంలో మొట్ట మొదటిసారిగా లైవ్ ఫిష్ మర్చంట్ ఏర్పాటు చేయడం జరిగిందని పట్టణ ప్రజలతోపాటు పరిసర ప్రాంత ప్రజలకు నాణ్యమైన చేపలను విక్రయిస్తూ వారికి అందుబాటులో ఉండే విధంగా ధరలను ఉంచుతామని పేర్కొన్నారు. వివాహాది శుభకార్యాలకు ఇతర కార్యక్రమాలకు ఆర్డర్ ఇస్తే చేపలను మంచిగా డ్రెస్సింగ్ చేసి పంపిస్తామని అవకాశాన్ని పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

# ఈటల కామెంట్స్ వక్రీకరణ సరికాదు

**జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరాం శ్యామ్**

**జమ్మికుంట, అక్టోబర్ 12 (నినాదం):** మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యలను కొందరు బిజెపి నేతలు వక్రీకరించడం సరికాదని జమ్మికుంట మాజీ జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ పేర్కొన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈటల బిజెపి లోనే ఉన్నారని, చేరికల కమిటీ చైర్మన్ గా, పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా, దేశంలోనే అతిపెద్ద పార్లమెంటరీ నియోజకవర్గమైన మల్కాజిగిరి లోక్ సభ సభ్యుడిగా ఉన్నారని చెప్పారు. రాజేందర్ హుజురాబాద్ లో మాట్లాడుతూ "మేం టికెట్లు" ఇస్తామని అన్నారనీ స్పష్టం చేశారు. బిజెపిని సంస్థాగతంగా బలోపేతం చేస్తూ.. కార్యకర్తలు నాయకులకు ఈటల అండగా ఉంటున్నారని పేర్కొన్నారు. బిజెపి నాయకులు కార్యకర్తలు స్థానిక ఎన్నికలలో సత్తా చాటేలా ఈటల పనిచేస్తున్నారని చెప్పారు. కాగా, ప్రతిసారి ఈటల రాజేందర్ వ్యాఖ్యలను వక్రీకరిస్తూ కొందరు నేతలు కార్యకర్తల్లో ఆందోళన కలిగేలా చేస్తున్నారని పేర్కొన్నారు. ఈటల వర్గం అంటూ ప్రచారం చేస్తూ.. బిజెపి నేతలు, కార్యకర్తలు అభద్రతా భావాన్ని



పెంపొందిస్తూ.. వారిలో అసహనం కలిగేలా చేస్తున్నారని వెల్లడించారు. సదరు నేతల తీరు సరికాదని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని ప్రతి మండలంలో కాషాయం జెండా రెపరెపలాడాలి అన్న సంకల్పంతో కార్యకర్తలను నాయకులను ప్రజలను మమేకం చేస్తూ ఈటల రాజేందర్ ముందుకు వెళ్తున్నారని ఇలాంటి సమయంలో ఆయన పై బురదజల్లే ప్రయత్నం చేస్తూ ఈటల వర్గం అంటూ ఆయన వెంట తిరిగి నాయకులను టార్గెట్ చేయడం మంచి పద్ధతి కాదని శ్యామ్ తెలిపారు. రేపు నియోజకవర్గంలో బిజెపి బీఫామ్ తో ఎవరు గెలిచినా వారు బిజెపి అభ్యర్థి అవుతారు తప్ప ఈటల రాజేందర్ అభ్యర్థి కారని ఇది స్థానిక బిజెపి నేతలు అర్థం చేసుకొని అందరు కలిసికట్టుగా ప్రయాణం చేసి ప్రతి ఒక్క బీజేపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. ఈటల రాజేందర్ పనిచేసేది బిజెపి పార్టీ కోసం అభ్యర్థుల గెలుపు కొరకే అని అర్థం చేసుకోవాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కచ్చితంగా ఈటెల రాజేందర్ బిజెపి అభ్యర్థులకు కోసం కృషి చేస్తారని రేపు నియోజకవర్గంలో ప్రతి ఎన్నిక బిజెపికి అనుకూలంగా ఉంటుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. వర్గాల పేరుతో కార్యకర్తల్లో నాయకుల్లో గందరగోళం సృష్టించడం మానుకుంటే పార్టీ అభ్యర్థుల గెలుపు తధ్యమని అన్నారు. స్వార్థంతో కాకుండా పార్టీ కొరకు పని చేస్తే అద్భుతమైన ఫలితాలు వస్తాయని ఎన్నికల ముందు వర్గాల పేరుతో నాయకులు మధ్య అగాధం సృష్టిస్తే నష్టపోయేది పార్టీ అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# నాణ్యమైన విద్యే సర్కారు లక్ష్యం..

## గుత్తికోయ హాబిటేషన్‌లో సోలార్ ఏర్పాటు

### మంత్రి దనసరి అనసూయ సీతక్క

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** నాణ్యమైన విద్యను అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలంలోని కొండపర్తి క్రాస్ చేన్నాపురం తోగు వద్ద 3 లక్షల నిధులతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనంను, లవ్వల స్టేజి జలగలంచ వద్ద 3 లక్షల నిధులతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనంను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జలగలంచ, చేన్నాపురం తోగు గుత్తి కోయ గూడెం రిజర్వ్ ఫారెస్ట్ లో ఉండటం ద్వారా కొన్ని సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని అయినప్పటికీ గుత్తి కోయ పిల్లలకు చదువు అందించాలనే ముఖ్య ఉద్దేశంతో ప్రాథమిక పాఠశాలలను నిర్మించి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే అందరికీ సోలార్ లైట్స్ ఏర్పరచడం జరుగుతుందని దాదాపు ఈ 53 గుత్తి కోయ హాబిటేషన్లో సర్వే నిర్వహించి సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. జలగలంచ ప్రాంతం రహదారికి పక్కనే ఉన్నందున పిల్లల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని పిల్లలను ఎట్టి పరిస్థితుల్లో రోడ్డు వైపు వెళ్ళనివ్వకుండా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి పి ఓ దేవ్ రాజ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





**గ్రామ ప్రణాళికలతోనే అభివృద్ధి సాధ్యం**
**– రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ తయారు చేసుకోవాలని, మాస్టర్ ప్లాన్ ద్వారానే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఒక కోటి రూపాయల నిధుల తో నిర్మించనున్న వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏటూరు నాగారం ప్రాంతం గతంలో చిన్న పల్లె టూరిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిందని ప్రస్తుత కాలంలో రెవెన్యూ డివిజన్ గా, 5 మండలాలకు కేంద్రంగా రెండు రాష్ట్రాలకు సరిహద్దుగా, ప్రధాన కేంద్రంగా నిలిచిందని, దీనిని దృష్టిలో ఉంచుకొని మండల కేంద్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. ఏటూరు నాగారం కేంద్రంగా ఉండటంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి అనేకమంది ప్రజలు తమ రోజువారి అవసరాల కోసం ఈ ప్రాంతానికి వస్తున్నారని ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కూరగాయల మార్కెట్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గతంలో ఏటూరు నాగారం ములుగు రెండు ప్రాంతాల మధ్య బస్సు డిపో విషయంలో సమస్య తలెత్తిందని ఈ విషయంపై సంబంధిత అధికారులతో రవాణా శాఖ మంత్రితో చర్చించి ఏటూర్ నాగారం ప్రాంతంలో బస్ డిపో ఏర్పాటు చేస్తున్నామని, ఏడున్నర కోట్ల రూపాయలతో ఇక్కడ బస్ డిపో ఏర్పాటు కు శంకుస్థాపన చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఏటూరు నాగారం నుంచి గోదావరి నది వరకు రెండున్నర కోట్ల రూపాయలతో సీసీ రోడ్డు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అందరి సహకారంతో ఏటూరు నాగారం ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని, రానున్న రోజులలో మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారం చేస్తే కఠినచర్యలు ఉంటాయి

### ఎస్పీ శరత్ చంద్ర పవర్



**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 11 (నినాదం):** నల్లగొండ జిల్లా వాడపల్లి పోలీస్ ఎస్సై, కా ని స్టేబుల్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని జాతీయ మానవ హ క్కుల కమిషన్ ఆదేశించినదని ప లు పేపర్లలో నల్లగొండ జిల్లా సంచి కలో ప్రచురితమైన కథనం పూర్తిగా అవాస్తవమని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ స్పష్టం చేశారు. శనివారం ఆయన ఓ పత్రికా ప్రకట న విడుదల చేస్తూ దామచర్ల మం డలం కొత్తపేట తండాకు చెందిన సాయి సిద్దు అనే యువ కు డు ఇటీవల యూరియా కోసం ధర్నా చేయగా వాడపల్లి ఎస్సై శ్రీకాం త్ రెడ్డి, కాని స్టేబుల్ విచక్షణారహితంగా కొట్టారని ఆరోపిస్తూ జాతీ య మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేయగా ఈ ఫి ర్యాదుకు స్పందించిన మానవ హ క్కుల కమిషన్ ఎస్ఐ శ్రీ కాంత్ రెడ్డి, కానిస్టేబుల్ లను వెంటనే వి ధుల నుంచి తొలగించాలని జి ల్లా ఎస్పీని ఆదేశించినది అని వ చ్చి న వార్త కథనంలో ఎలాంటి వాస్తవం లేదని జిల్లా ఎస్పీ తెలిపారు. మానవ హక్కుల కమిషన్ నుంచి నాలుగు వారాల్లో సమగ్ర విచార ణ చేసి నివేదిక సమర్పించమని ఆదే శాలు ఇవ్వడం జరిగింది. ఈ సం ద ర్భంగా వాస్తవ విషయాలు తెలుసు కోకుండా అసత్య ప్రచా రాలు వార్తా పత్రికల్లో ప్రచురిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటా మని తెలిపారు.

## కత్తితో దాడి చేసిన వ్యక్తికి రిమాండ్

**మహదేవపూర్ అక్టోబర్ 11,(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలో కత్తితో దాడి చేసిన సంఘటనలో ఒక వ్యక్తికి కోర్టు రిమాండ్ విధించినట్లు పలిమెల ఎస్సై రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పలిమేల మండల కేంద్రానికి చెందిన నామాని సత్యం అదే గ్రామానికి చెందిన పడాల రమేష్ పై మండలంలోని అప్పాజీపేటలో ఈనెల 8న కత్తితో దాడి చేశాడని పడాల తిరుపతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసి అతన్ని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా కోర్టు అతనికి రిమాండ్ విధించినట్లు ఆయన తెలిపారు. అతన్ని పరకాల సబ్ జైలుకు తరలించినట్లు ఆయన వివరించారు.

## స్త్రీలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశాభివృద్ధి



**మిర్యాలగూడ అక్టోబర్ 11 (నినాదం):** స్త్రీలు అని రంగాల్లో సాధికారిక సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని విద్యావికాస వేదిక కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లోని బాలికల గురుకుల పాఠశాలలో బాలిక దినోత్సవం సందర్భంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే బాలికల విద్య కోసం ఎనలేని కృషి చేయడం జరిగిందని మొట్టమొదట ఈ దేశంలో బాలికల పాఠశాల స్థాపించిన ఘనత వారికే దక్కుతుందని అన్నారు. విద్యార్థిని లు నేటి సమాజ పరిస్థితులను అర్థం చేసుకొని ధైర్యంగా ముందుకు సాగాలని చిన్నచిన్న విషయాలకే కృంగిపోకూడదని అన్నారు. జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్ మ్యాజిక్ ద్వారా సైన్స్ పట్ల అవగాహన కల్పించారు. యువశక్తి సంస్థ చైర్మన్ దారం మల్లేష్ యాదవ్ సామాజిక గీతాలను ఆలపించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కాశీమల్ల ఉమాదేవి ఉపాధ్యాయని బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలిక హక్కులపై అవగాహన ఉండాలి





### బాల్య వివాహాలకు దూరంగా ఉండాలి

### ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్‌నాయక్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ప్రతిఒక్కరూ బాలిక హక్కులపై అవగాహన పెంచుకుని హక్కులు సాధించుకునే దిశగా అడుగులు వేయాలని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్ అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ, లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ చిల్డ్రన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం స్థానిక కే.జి.బి.వి పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిధిగా విచ్చేసిన జడ్జి మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో కల్పించబడిన హక్కులను గురించి విద్యార్థినులు తెలుసుకోవాలని వాటిని సాధించుకోవాలని సూచించారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బాల్య వివాహాలకు దూరంగా ఉండాలన్నారు. బాలికలు నేడు అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నారని, సక్సెస్ స్టోరీలను సెలబ్రేట్ చేసుకునే స్థాయికి ఎదగాలని తెలిపారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల మాట్లాడుతూ సమాజంలో పాతుకుపోయి ఉన్నటువంటి దురాచారాలను అధిగమించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. శ్రీనివాస చారి బోర్డు పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న నూట నలభై మంది విద్యార్థినులకు జడ్జిల చేతుల మీదుగా పాడ్ లు, కంపాక్స్ బాక్సులు, పెన్నులు బహుమతి ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్ , అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి. శ్రవణ్ రావు , న్యాయవాది మంగళపల్లి రాజ్ కుమార్ , పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఈశ్వరి , మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 9 ద్వారా బీసీల హక్కులు దోచడంపై బిఆర్ఎస్ నాయకుల ఆవేదన



**నల్లబెల్లి అక్టోబర్ 11(నినాదం):** నల్లబెల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై చిత్తశుద్ధి లేదని అన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని, జీవో నెంబర్ 9 ద్వారా రిజర్వేషన్ల హక్కులను దోచుకుందని విమర్శించారు. రాజ్యాంగబద్ధంగా బీసీలకు 42 శాతం రాజకీయ విద్య ఉద్యోగ రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్, బీజేపీలు పార్లమెంట్‌లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. పాక్స్ చైర్మన్ చెట్టు పల్లి మురళీధర్ మాట్లాడుతూ, జీవో నెంబర్ 9 హైకోర్టు, సుప్రీంకోర్టులో నిలబడదని, బీసీలను అవమానించారని అన్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీలో పోరాటం చేసి 42% రిజర్వేషన్లను చట్టబద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి గ్రామ పార్టీ అధ్యక్షుడు కృతం శ్రీనివాస్ మాజీ సర్పంచులు గోనె రాంబాబు లావుద్య తిరుపతి ఊరటి అమరేందర్ గూబ రాజు ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సన్నిధిలో ఐదవరోజు అన్నవితరణ



**కోదాడ, అక్టోబర్ 11(నినాదం):** తెలంగాణ శబరిమలగా పెరుగంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి సూచనలతో 5వ రోజు శనివారం సుమారుగా 260మంది అయ్యప్ప మాలధారులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు గురుస్వామి, గాదం లింగయ్య, ఐతనబోయిన వెంకటేశ్వర్లు, పి నరసింహారావు, అల్లబోయిన కోటయ్య, గాదం శ్రీను, సంఘబోయిన ఉపేందర్, భక్తులు పాల్గొన్నారు.

## జస్టిస్ గవాయిపై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

**మహదేవపూర్ అక్టోబర్ 11, (నినాదం):** భారత దేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై దాడి చేయటం సిగ్గుచేటని, ఇలాంటి దాడుల వల్ల సమాజంలో తప్పుడు సంకేతాలు వెళ్తాయని ఇక ముందు ఇలాంటివి జరగకుండా ఉండాలంటే వెంటనే అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈనెల 13న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపడుతున్నామని మండలంలోని గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో బీసీ సంఘాల నాయకులు సముద్రాల తిరుపతి, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చింతకుంట సదానందం, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, లింగాల సాగర్, ప్రవీణ్, రమేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



## రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను సంపూర్ణంగా పొందాలి

### బాల్య వివాహాల వ్యతిరేక ప్రచారానికి మద్దతు ఇవ్వాలి

### ఆర్డీఎస్ డైరెక్టర్ చిన్నమ్మ థామస్





**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 11 (నినాదం):** రాజ్యాంగం ప్రసా దించిన ప్రాథమిక హక్కులను, మానవ హక్కులను సంపూ ర్ణంగా పొందాలని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ చిన్నమ్మ థామస్ కోరారు. వనపర్తి జిల్లా కొత్తకోట మండలం అమడబాకుల గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలికల హక్కులు, రక్షణ, స్వేచ్ఛ అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ చిన్నమ్మ థామస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా వనపర్తి, జోగులాంబ గద్వాల, మహబూబ్ నగర్ జిల్లాల్లో ప్రచారం ప్రారంభించినట్లు చెప్పారు. నేటి బాలలే రేపటి పౌరులని, భారతదేశం భవిష్యత్తు నేటి బాలల స్థితిగతులపై ఆధారపడి ఉందని పేర్కొన్నారు. విద్యార్థులకు బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 గురించి వివరించారు. చట్ట ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి, 21 సంవత్సరాల లోపు అబ్బాయికి వివాహం చేయడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. దీన్ని అతిక్రమించిన వారికి రెండు సంవత్సరాల జైలు శిక్ష లేదా ఒక లక్ష రూపాయల వరకు జరిమానా లేదా జైలు శిక్ష, జరిమానా రెండు విధించే అవకాశం ఉందని వివరించారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థలు సంయుక్తంగా బాల్య వివాహాల వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. బాలల హక్కుల రక్షణ, బాల్య వివాహాల నిర్మూలన కోసం వనపర్తి, జోగులాంబ గద్వాల, మహబూబ్ నగర్ జిల్లాల్లో పనిచేస్తున్న రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్లు ఆదర్శ్ సురభి, బి.సంతోష్, విజయేంద్ర బోయి లకు వినతి పత్రాలను అందజేయనున్నట్లు ఆమె చెప్పారు. దీపావళి నుండి జనవరి 26 గణతంత్ర దినోత్సవం వరకు జిల్లాల్లో విస్తృతమైన, సమగ్రమైన బాల్య వివాహాల వ్యతిరేక ప్రచారం నిర్వహించేందుకు జిల్లా పరిపాలన యంత్రాంగం మద్దతు ఇవ్వాలని ఆమె కోరారు. ఈ ప్రచార విజయాన్ని మరింత వేగవంతం చేసేందుకు జిల్లా పరిపాలన ఆధ్వర్యంలో ప్రత్యేక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని చేపట్టడం అవసరమని సూచిస్తున్నట్లు చెప్పారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థలు దేశవ్యాప్తంగా 450 జిల్లాల్లో 250 కి పైగా ఎన్జీవోలతో పనిచేస్తున్న అతి పెద్ద నెట్వర్క్ భాగస్వామి అని, ఇది బాలల హక్కుల రక్షణ అభివృద్ధి కోసం కృషి చేస్తుందని చెప్పారు. వివాహాలు నిర్వహించే పూజారులు, ఖాజీలు, పాస్టర్లు వంటి మత పెద్దలు, బ్యాండ్లు, వివాహ మండప యజమానులు, కేటరింగ్ సేవాదారుల వంటి సేవాపరులు బాల్య వివాహాలకు ఎటువంటి సహకారం అందించిన అది చట్టపరమైన నేరం అవుతుందని సర్క్యులర్ జారీ చేయాలని ఆమె పేర్కొన్నారు. గత ఏడాది కాలంలో బాల్య వివాహాలు జరగని గ్రామ పంచాయతీలను బాల్య వివాహ రహిత పంచాయతీలుగా గుర్తించి వచ్చే సంవత్సరం వాటిని అధికారికంగా ప్రకటించాలని సూచించారు. బాల్య వివాహ ఘటనలు నమోదైన పంచాయతీల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. బాల్య వివాహాలకు సహకరించిన, ప్రోత్సహించిన వారెవరైనా చట్టపరమైన చర్యలకు గురవుతారని స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. గత ఏడాది నుంచి బాల్య వివాహాల నివారణలో ప్రభుత్వ జిల్లా పరిపాలన, పోలీసు శాఖల మద్దతుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని చిన్నమ్మ థామస్ చెప్పారు. ఈ కార్యక్రమంలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ వనపర్తి జిల్లా కోఆర్డినేటర్ అడ్విన్ థామస్, సోషల్ మొబిలైజర్స్ మామిడి తోట కన్నన్ కుమార్, అనకొండ రాజశేఖర్, దివ్య భారతి, ముబీన్, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సిబ్బంది శ్రీలక్ష్మి, అరుణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అనుమతి పొందిన బ్యాంకులలోనే రుణాలు పొందాలి

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, అక్టోబర్ 11(నినాదం):** అధికవడ్డీ వ్యాపారస్తుల వద్ద రుణాలు తీసుకొని ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ అనుమతి పొందిన బ్యాంకులలోనే రుణాలు పొందాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలోని శ్రీకృష్ణ మ్యూచువల్ ఎయిడెడ్ పొదుపు క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ బ్యాంక్ ఆరో బ్రాంచ్ ను ఆయన ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి ప్రారంభించి మాట్లాడుతూ చిన్న గృహ అవసరాల కోసం లోన్ యాప్స్ ద్వారా ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయించి నష్టపోవద్దని ప్రభుత్వ అనుమతి పొందిన బ్యాంకులలోనే రుణాలు తీసుకోవడం ద్వారా నమ్మకంతో తక్కువ వడ్డీ సౌకర్యం ఉంటుందన్నారు. ఫినో పేమెంట్ బ్యాంక్ తెలంగాణ రీజినల్ హెడ్ ఎస్కే.హమీద్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాలలోని ప్రజలకు సొసైటీల ద్వారా సభ్యత్వం తీసుకోవడం వలన పొదుపు ఆవశ్యకతపై అవగాహన, సభ్యులకు తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తామన్నారు. ఫినో పేమెంట్ బ్యాంకు ద్వారా ప్రజలకు వంద రూపాయలకే సేవింగ్ అకౌంట్ ను తీసుకోవచ్చని దీని ద్వారా వందరోజుల ఉపాధి హామీ పథకం, ఇందిరమ్మ ఇండ్ల పథకం, పీఎం కిసాన్, గ్యాస్ సబ్సిడీ వంటి ప్రభుత్వ పథకాలకు వర్తించే విధంగా అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా అన్ని ప్రభుత్వ సబ్సిడీలను పొందే అవకాశం ఉంటుందన్నారు. పొదుపు డిపాజిట్లపై 12 శాతం వరకు వడ్డీ ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రుణాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోదిల్ల శ్రీనివాస్, బెజ్జం సాయి, బ్యాంకు క్లస్టర్ హెడ్ రాజేంద్రప్రసాద్, మేనేజర్ వేణు, నరసింహ, శశిధర్, డైరెక్టర్ భూతం చంద్రశేఖర్, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# అప్పు కట్టి ఓట్లు అడగండి

### 31వ వార్డులో కాంగ్రెస్ బాకీ కార్డుల ప్రచారం

### బీఆర్ఎస్ సీనియర్ నాయకులు షేక్ జహంగీర్



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 11 (నినాదం):** ప్రజలకు బాకీ పడిన అప్పు కట్టి ఓట్లు అడగాలని 31 వ వార్డు సీనియర్ బీఆర్ఎస్ నాయకులు షేక్ జాహంగీర్ అన్నారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై వనపర్తి పట్టణంలోని 31 వ వార్డులో శనివారం కాంగ్రెస్ బాకీ కార్డులతో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఇంటింటా ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాయ మాటలు చెప్పి చేతకాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, కానీ ఇచ్చిన హామీలు అమలు కావడంలేదని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, ప్రజలు కాంగ్రెస్ కు వ్యతిరేకంగా ఉన్నారని చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుల ప్రచారానికి ప్రజలు మద్దతు తెలుపుతున్నారని, బాకీ కార్డు కార్యక్రమానికి అపూర్వ స్పందన లభిస్తుందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎక్కడ చూసినా అభివృద్ధి కనిపించిందని, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కార్యాలయాలు, ప్రభుత్వ ఉద్యోగాలు, రైతు బంధు పథకం అమలు చేసిన ఘనత కెసిఆర్ కి దక్కిందని అన్నారు. రైతు బంధు పథకంతో పాటు రైతులు చనిపోతే రైతు బీమా క్రింద ఐదు లక్షలు వెంటనే రైతుల అకౌంట్ లో జమ చేసిన ఏకైక వ్యక్తిగా ప్రపంచ దేశాల్లో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు దక్కిందని షేక్ జాహంగీర్ అన్నారు. వనపర్తి నియోజకవర్గంలో రెండేళ్లలో అభివృద్ధి శూన్యమని, కానీ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పై ఎమ్మెల్యే చేస్తున్న ఆరోపణలను ఆయన తిప్పికొడుతూ గతంలో చేసిన పనులను ఆయన ప్రజలకు వివరించారు. ఎక్కడ ఏమి పని చేశారో ప్రజలకు ఎమ్మెల్యే చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రజలు గమనించి మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని, వచ్చేది తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభంజనమని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పాటు సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో బిఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని ఆయన భీమా వ్యక్తం చేశారు. మాయమాటలకు స్వస్తి పలికి ప్రజలు రాబోయే స్థానిక ఎన్నికల్లో, మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని ఆయన ప్రజలను కోరారు.

## జిల్లా విద్యాశాఖ అధికారిని ఘనంగా సన్మానించిన జాక్

**వరంగల్, అక్టోబర్ 11 (నినాదం):** ఎయిడెడ్ జాక్ కన్వీనర్ తన్వీర్ ఆధ్వర్యంలో జాక్ సభ్యులు వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడిని శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలు గ్రాంట్ ఇన్ ఎయిడ్, పెన్షన్ ప్రపోజల్ పెండింగ్లో ఉన్న అనేక ఫైల్ లు సకాలంలో పూర్తి చేసినందకు వారికి కృతజ్ఞత పూర్వకంగా శాలువా కప్పి సన్మానించడం జరిగిందని జాక్ సభ్యులు తెలిపారు. ఈసందర్మంగా డిఇఓ రంగయ్య నాయుడు మాట్లా డుతూ విద్యరంగా సమస్యలను నా దృష్టికి తీసుకు వస్తే నా పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కారిస్తానన్నారు. సూచించారు. ఉపాధ్యాయులు విధుల పట్ల బాధ్యత తో ఉండాలని సూచించారు. అనంతరం డిఇఓ ఆఫిస్ సూపరింటెండెంట్ బాబ్జీ , సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ వలిపీ రెడ్డి పద్మ లను శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాక్ కో కన్వీనర్ శ్రీధర్, మొహసిన్ ద్దిన్, యాకూబ్ ,చందర్ రావు, శ్రీనివాస్ గౌడ్ , కృష్ణ రావు ,జామా, తదితరులు పాల్గొన్నారు.



## 13 నుంచి యధావిధిగా ప్రజావాణి

### కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 11 (నినాదం):** ప్రజా సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈనెల13 నుంచి యధావిధిగా నిర్వహించనున్నట్టు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఒక ప్రకటనలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండటం వల్ల తాత్కాలికంగా గత వారం ప్రజావాణి కార్యక్రమాన్ని వాయిదా వేయాల్సి వచ్చిందని చెప్పారు. ప్రస్తుతం స్థానిక ఎన్నికల నిర్వహణ ప్రక్రియ నిలిచిపోయినందున ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి యధావిధిగా ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తులను సమర్పించవచ్చని కలెక్టర్ తెలిపారు



నినాదం
నిఖార్సైన జర్నలిజం


# ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజనా కార్యక్రమాన్ని వీక్షించిన ఏఎంసీ చైర్మన్, రైతులు

**సుల్తానాబాద్, అక్టోబర్ 11(నినాదం):** రైతు సోదర సోదరీమణులకు రూ.42 వేల కోట్లు విలువైన వ్యవసాయ పథకాలను రూపొందిస్తూ జాతీయ స్థాయిలో ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజనా కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమానికి శనివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు రైతులతో కలిసి వీక్షించా రు. అన్నదాతల గౌరవం, సమృద్ధి భారత్ నిర్మా ణం కోసం పీఎం ధన్-ధాన్య యోజన, దళహన్ ఆత్మనిర్భర్ మిషన్, వ్యవసాయ అవసర సదుపాయాలు, పశు సంవర్ధక, మత్స్యపాలన, ఆహార ప్రాసెసింగ్ రంగాలకు సంబంధించిన 1100కి పైగా పథకాలను ప్రధాని మోదీ ప్రారంభించి శిలాన్యా సం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఎస్. మనోహర్, డైరెక్టర్లు బొజ్జ



మల్లయ్య, బావు రాజేందర్, అప్పాల తిరు మల, పాపని



లక్ష్మినారాయణ, బండ శంకర్, ఇల్లం దుల శ్రీనివాస్, మార్కెట్ సిబ్బంది తోపాటు రైతు లు పాల్గొన్నారు.

## పొలం బాట కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు



**కాగజ్ నగర్ నినాదం అక్టోబర్11 :** కాగజ్ నగర్ మండలం ఉట్పల్లి గ్రామం లో పొలం బాట కార్యక్రమంలో భాగంగా విధ్యుత్ స్థంబాలన మరమ్మతులు నిర్వహించారు విరిగిన స్థంబాలను తీసివేసి కొత్త స్థంబాలను నియమించి వంగిన స్థంబాలను సరిచేసి రైతులకు విత్యుత్ ఎల్లపుడు అధింస్తామని రైతులకు అండగా నిలుస్తామని విధ్యుత్ రూరల్ ఏ ఇ రాంప్రసాద్ తెలిపారు వ్యవసాయం మీదనే జీవనాధార పడి పంటలు పండిస్తున్న రైతులకు మా సేవలు రైతుల కోసం ఎల్లపుడు ఉంటామని తెలిపారు ఈకార్యక్రమంలో ఎఫ్ ఎం విలాస్ లైన్ మెన్ రమేష్ రైతులు పాల్గొన్నారు

## వైన్స్ షాపుల్లో చోరీలకు పాల్పడ్డ దుండగుల అరెస్ట్




**నిర్మల్ప్రతినిధి, (భైంసా)అక్టోబర్ 11(నినాదం):** ముధోల్-తానూర్ మండల కేంద్రాలలోని వైన్సు షాపులలో చోరీలకు పాల్పడ్డ దుండగులను పట్టుకుని రిమాండ్కు తరలించినట్లు అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ తెలిపారు. శనివారం భైంసా పట్టణంలోని ఎస్డిపిఓ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం తాడ్ బిలోలీ గ్రామానికి చెందిన ఆరుగురు దుండగులు ముధోల్ కేంద్రంలోని రాజరాజేశ్వరి వైన్ షాప్ లో రూ. 2.50లక్షలు, తానూర్ కేంద్రంలోని శ్రీలక్ష్మి వైన్ షాపులో దాదాపు రూ. 80 వేలను చోరీ చేశారన్నారు. అంతేకాకుండా వైన్ షాప్ లోని మద్యం బాటిల్స్ ను తీసుకెళ్లి రెంజల్ మండలంలోని బెల్ట్ షాపులలో విక్రయించారన్నారు. ముధోల్, తానూర్ ఎస్ హెచ్ ఓలు టెక్నికల్ ఆధారాల సహాయంతో దుండగులను పట్టుకున్నారన్నారు. దుండగులు దుకాణాల్లోని సీసీటీవీ కెమెరాలు గమనించి డివిఆర్లను దొంగిలించి బాసర గోదావరి లో పడేసారన్నారు. ఈ సమావేశం లో ముధోల్ సీఐ జి. మల్లేష్, ఎస్ఐ బిట్ల పెర్సిస్, తానూర్ ఎస్ఐ జుబేర్, తదితరులు పాల్గొన్నారు.

## కొమ్ము కిషన్‌కు అండగా ఉంటాం

**దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

**సిద్దిపేట దుబ్బాక (నినాదం) :** తెలంగాణ ఉద్యమ కారుడు ఘనపూర్ కు చెందిన కొమ్ము కిషన్ కు అండగా ఉంటామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి భరోసా ఇచ్చారు.. గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతూ లక్ష్మక్క పల్లి లోని ఆర్ వీ ఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కొమ్ము కిషన్ ను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు ఆయన ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యం గురుంచి చింతించ వొద్దని ఆయన కోరారు..కొమ్ము కిషన్ కు మెరుగైన వైద్యం అంది ంచాలని ఆసుపత్రి సీఈవో శ్రీనివాసు ను ఆదేశించారు ఎమ్మెల్యే వెంట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి నాయకులు దోమల కొమురయ్య భోదనం కనకయ్య కొమ్ము శరత్, రాజిరెడ్డి బాలరాజు, రాజశేఖర్ ఉన్నారు

## అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి



**సిద్దిపేట(నినాదం):** సిద్దిపేట జిల్లా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగాతెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా కార్యదర్శి ఎం పద్మ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన విధంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని.అలాగే రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు లక్షల రూపాయలు ఇచ్చి ప్రీ ప్రైమరీ స్కూలు పిఎం శ్రీవిద్యను అంగన వాడిలానే కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. జిల్లాలో ఆయలకు ప్రమోషన్ ఇవ్వకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు ఈ సమేశం లో సీఐటియు జిల్లాకార్యదర్శి గోపాలస్వామి యూనియన్ జిల్లా అధ్యక్షులు జి పద్మ, కోశాధికారి ఎస్ లక్ష్మి, భూలక్ష్మి, మల్లేశ్వరి, సురేఖ, కళావతి,బాలవ్వ, సత్యాలక్ష్మి, ఏడ్ల లక్ష్మి, యశోద, శాంత,వసంత అండాలు,వరవ్వ పాల్గొన్నారు

## ప్రయాణ ప్రాంగణంలో ఏటీఎం మెషిన్ ధ్వంసం



**నిర్మల్ ప్రతినిధి(భైంసా) అక్టోబర్ 11(నినాదం) :** భైంసా ప్రయాణ ప్రాంగ ణం లో ఉన్న ఏ .టీ.ఎం మిషన్ ను గుర్తు తెలియని దుండగులు రాత్రి సమయంలో ధ్వంసం చేసి చోరీకి యత్నిం చగా విపల య త్నమైంది ఈ ఘటన లో ఏటీఎం మిషన్ ఉన్నటువంటి రూపాయలు దుండగులు దోచుకోలేక పయారు ఏటీఎం మెషిను ధ్వంసం చేయడానికి వారి వెంట తెచ్చు కున్న ఆయుధాలను అక్కడే వదిలి వెళ్లిపోవడం జరిగింది సమాచారం తెలుసుకున్నటువంటి పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి దర్యాప్తు ప్రారంభించారు ప్రతి దినం ప్రయాణికులతో రద్దీగా ఉండే ప్రయాణ ప్రాంగ ణంలో ఇలా జరగడం జనాలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు

## హోమ్ సహాయక మంత్రికి ఘన స్వాగతం

**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్11(నినాదం) :** కేంద్ర హోమ్ సహాయక మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ శనివారం పెద్దపల్లి కమాన్ కూడలి వద్ద భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్ర హోమ్ సహాయక మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ మంచిర్యాల వెళ్తున్న సందర్భంగా వారిని కలిసి వారికీ గౌరవ ప్రదంగా శాలువాతో సత్కరించారు. అలాగే కేంద్ర మంత్రి పార్టీ పటిష్టతకు తీసుకోవలసిన విధానం గురించి తగు సూచనలు చేశారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలుపే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బీజేపీ పెద్దపల్లి బీజేపీ ఉపాధ్యక్షులు అమరగని ప్రదీప్ సురేష్ రెడ్డి మహేందర్ ప్రవీణ్ దిలీప్ రాజేశం మనోహర్ పర్వతాలు జగన్ సందీప్ కరుణాకర్ సంతోష్ వెంకటేశం తిరుపతి రవి పోచమల్లు



భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం



**మంథనిటౌన్ అక్టోబర్11 (నినాదం):** మంథని మున్సిపాలిటీ పరిధి లోని గొల్లగూడెం (బోయిన్ పేట )లోని రాధాకృష్ణ యాదవ సంఘం భవన నిర్మాణం కోసం రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు రూ.40 లక్షలు మంజూరు చేయించినందుకు గాను శనివారం యాదవ సంఘం ఆధ్వర్యంలో గొల్లగూడెం (బోయినపేట)లో ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాధాకృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడు పర్షవేన గణేష్ యాదవ్, మంథని మండల యాదవ సంఘం అధ్యక్షుడు పర్షవేన మోహన్ యాదవ్ మాట్లాడుతూ యాదవ సంఘం భవన నిర్మాణానికి రూ.40 లక్షలు నిధులు కేటాయించినందుకు మంత్రి శ్రీధర్ బాబు కుటుంబానికి యాదవ కులస్తు లందరూ ఎల్లవేళల రుణపడి ఉంటారని ఈ భవనం యాదవులందరికి ఎంతగానో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు పోలు శివ , పర్షవేన రాజు, మిరియాల శ్రీనివాస్ యాదవ్, ఉడుత రవి, యాదవ సంఘం నాయకులు, కుల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలి

**జిల్లా బీసీ సంఘాల నాయకులు**

**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్11 (నినాదం) :** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని ఈనెల 14న చేపడుతున్న రాష్ట్రవ్యాప్త బంద్ ను విజయవంతం చేయాలని జిల్లా బీసీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శనివారం నిర్మల్ ప్రెస్ క్లబ్ లో వారు మాట్లాడారు. అగ్ర కులాల వారు ఓర్వలేక హైకోర్టులో కేసు వేసి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను నమ్మిస్తూ రాజకీయ డ్రామా చేస్తుందని మండిపడ్డారు. రాజకీయంగా బీసీలను ఎదగకుండా అడ్డుపడుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 60 శాతం ఉన్న బీసీలకు రాజకీయంగా వెనుకకు నెట్టుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్ అమలు కాకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే రాష్ట్రవ్యాప్తంగా రాస్తారోకోలు, బంద్ లు




పాటిస్తూ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇందులో జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు పొన్నం నారాయణ గౌడ్, బీసీ సంఘం జాతీయ నాయకులు అప్క గజేందర్ యాదవ్, బీసీ నాయకులు అనుముల భాస్కర్, డాక్టర్ కత్తి కిరణ్, కిషన్ , అశోక్ నాయక్ , ప్రశాంత్ , శివాజీ గౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బాసర ప్రెస్‌క్లబ్ కార్యవర్గ సభ్యులకు సన్మానం



**నిర్మల్ ప్రతినిధి,(బాసర) అక్టోబర్ 11(నినాదం) :** మండల కేంద్రమైన బాసరలో ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులను స్థానిక నాయకుడు సి హెచ్ సాయినాథ్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియచేస్తూ ప్రభుత్వం, ప్రజలకు మధ్య వారధిగా ఉండి, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంతో పాత్రికేయులు కీలకపాత్ర పోషిస్తారని అన్నారు. అనంతరం ప్రభుత్వం పాఠశాలలోని చిన్నారుల కోసం సాయినాథ్ తనవంతుగా 100 నోటు బుక్కులు, పెన్నులు అందజేశారు. పాత్రికేయుల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థిని- విద్యార్థులకు నోటు బుక్కులు, పెన్నులు అందించాలని కోరారు.

## పుప్పాల భాస్కర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాలనీ నూతన కమిటీ సభ్యులు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 11 (నినాదం) :** మర్యాదపూర్వకంగాకాలనీ నూతన కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 సూరారం డివిజన్ మస్తానా బిల్డర్ అసోసియేషన్ కాలనీ నూతన కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు శనివారం బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ను మర్యాదపూర్వకంగా కలిసి కాలనీ పరిధిలోని వివిధ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా పుప్పాల భాస్కర్ మాట్లాడుతూ మోడీ బిల్డర్స్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సహకరిస్తానని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం కమిటీ అధ్యక్షునిగా ఎన్నికైన ప్రశాంత్ రెడ్డి ని పుప్పాల భాస్కర్ శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధి కోసం తమవంతు సహకారం అందిస్తామని భాస్కర్ వివరించారు.ఈ కార్యక్రమంలో వికాస్, హితేష్ వర్మ, ప్రభు కిరణ్, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సదయ్య గౌడ్ సేవలకు జాతీయ ఉత్తమ నంది పురస్కారం

**సుల్తానాబాద్, అక్టోబర్ 11(నినాదం):** మాక్స్ గ్లోబల్ ఫౌండేషన్ డైరెక్టర్ చెరి పల్లి దినేష్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సౌత్ ఇండి యా అవార్డు 2025 హైదరాబాద్ పొట్టి శ్రీరాము లు యూనివర్సిటీ నందు సుల్తానాబాద్ మండల కేంద్రానికి చెందిన డాక్టర్ ఏగోళం సదయ్య గౌడ్ చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా జాతీయ ఉత్తమ నంది అవార్డు, ప్రశంస పత్రం బహుకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ డాక్టర్అద్దంకి దయాకర్,నల్లబాబు,న్యూ స్ రిపోర్టర్ రజిని నాయుడు, వేముల స్వాతి చేతుల మీదుగా నంది అవార్డు అందజేసి,శాలువా తో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డా క్టర్ ఏగోళం సదయ్య గౌడ్ మాట్లాడుతూ, ఏగోల పు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో గత 21 సంవత్సరాల నుండి కరోనా విపత్కర స మయంలో స్వచ్ఛందంగా నిర్వహించిన సేవలకు ప్రశంసంగా ఈ బహుమతి పొందడం ఆనందంగా ఉందని నంది అవార్డు గ్రహీత సదయ్య గౌడ్ అ న్నారు. జాతీయస్థాయి ఉత్తమ నంది అవార్డు పొందడానికి సహకరించిన




మ్యాక్స్ గ్లోబల్ ఫౌం డేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చెరిపల్లి దినేష్ కు హృదయ పూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజావాణి కొనసాగింపు : జిల్లా కలెక్టర్



**వికారాబాద్, అక్టోబర్ 11(నినాదం):** వివిధ సమస్యల పై ప్రజల అర్జీలు ఇచ్చేందుకు ఈ నెల 13వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం యధావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి ,వివిధ సమస్యల పై ఫిర్యాదులు ఇచ్చేందుకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి రావొచ్చని తెలిపారు.

## బాలికలతోనే ప్రపంచానికి భవిష్యత్

**ఎన్ఎఫ్ఐ డబ్ల్యు ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు కళావతమ్మ**

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 11 (నినాదం) :** బాలికలతోనే ప్రపంచ భవిష్యత్తు ముడివడి ఉందని ఎన్ఎఫ్ఐ డబ్ల్యు ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు, మాజీ సర్పంచ్ కళావతమ్మ అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళా సమాఖ్య నేతలు బాలికలకు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు మిఠాయిలు పంచుకున్నారు. ఎన్ఎఫ్ఐ డబ్ల్యు పట్టణ కన్వీనర్ జయమ్మ అధ్యక్షతన అంతర్జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలను పుట్టనిద్దాం.. చదవనిద్ధం.. ఎదగనిద్దాం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కళావతమ్మ మాట్లాడుతూ ఈనాటి బాలికే రేపటి మహిళా అని, ఆకాశం, భూమిలో సగభాగంగా మహిళలు ఉన్నారన్నారు. వారి అభివృద్ధి లేకుండా ప్రపంచానికి మనుగడ లేదని, ఆడపిల్లలను కడుపులోనే చంపేస్తున్నారని, ఈ పరిస్థితి మారాలన్నారు. మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలను పెంచాలని, సమాజంలో చిన్న చూపు పోవాలన్నారు. మగ పిల్లలతో సమానంగా అంతకంటే ఎక్కువగా ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నారన్నారు.




కుటుంబాన్ని చక్కదిద్దటంలో మహిళల పాత్ర ఎంతో ఉందని, బాలికలను ఆరోగ్యవంతులుగా ఆదర్శంగా పెంచాలన్నారు. బాలికలు లేకుంటే సృష్టి లేదని, మానవజాతి అంతరిస్తుందని, బాలికలను సంరక్షించి ప్రపంచ మనుగడను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ జయమ్మ, జ్యోతి, సుప్రియ, రూప, సిపిఐ పట్టణ కార్యదర్శి జె.రమేష్, చైల్డ్ ప్రొటెక్షన్ లీగల్ ఆఫీసర్ శివ, రమణ, వంశీ తదితరులు పాల్గొన్నారు

## మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు

**పట్టణ సీఐ శివశంకర్**

**మైనర్లు వాహనం నడిపిన, వారిని ప్రోత్సహించిన ఇక్కట్లు తప్పవు**



**కోదాడ, అక్టోబర్11 (నినాదం):** మైనర్లు ద్విచక్ర వాహనాలు నడిపితే బాధ్యులపై చర్యలు తప్పవని కోదాడ టౌన్ సీఐ శివశంకర్ అన్నారు.శనివారం పట్టణంలో మైనర్ డ్రైవింగ్ చేసినటువంటి 35 ద్విచక్ర వాహనాలు, వాటి నీ డ్రైవ్ చేసిన వ్యక్తులు వారి తల్లిదండ్రులుకు పట్టణ పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ ఇచ్చి. అనంతరం ఆయన మాట్లాడారు. రోడ్డు భద్రత, హెల్మెట్ ధరించడం గురించి అవగాహన కలిగించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు.లైసెన్స్, సి-బుక్, ఇన్సూరెన్స్, హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు.హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో 90 శాతం ప్రాణాపాయం నుంచి బయట పడవచ్చునని చెప్పారు. కుటుంబ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలని సూచించారు.వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలను నడిపితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో కోదాడ ట్రాఫిక్ ఎస్సై అంజిరెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తీరని పాపయ్య నగర్ కాలనీవాసుల వరద నీటి కష్టాలు

**ప్రమాదకరంగా ట్రాన్స్ఫార్మర్**





**జవహర్ నగర్ అక్టోబర్ 11 (నినాదం):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వర్షాలు తగ్గుముఖం పట్టినా వరదనీటి కష్టం తప్పడం లేదు. కార్పొరేషన్ పరిధిలోని పాపయ్య నగర్ కాలనీలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కాలనీ మొత్తం జలమయం అయిన సంగతి విధితమే. వర్షాలు తగ్గి రెండు వారాలు కావస్తున్నా వర్షపునీరు లోతట్టు ప్రాంతాల్లో ఇప్పటికీ నిల్వ ఉండడం ఫలితంగా దోమలకు ఆవాసంగా మారింది. మూలిగే నక్కపై తాటి పండు పడ్డచందంగా అసలే వర్షపు నీటితో కాలనీవాసులు ఇబ్బంది పడుతుంటే వర్షపు నీటికి తోడు ప్రమాదకరంగా వర్షపు నీటిలోనే ట్రాన్స్ఫార్మర్ ఉండడంతో ఎప్పుడు ఏమవుతుందోనని ప్రజలు తీవ్ర భయాందోళనలకు లోను అవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వరదనీరుని సాఫీగా పోయే మార్గం ఏర్పాటు చేసి ట్రాన్స్ఫార్మర్ కు కంచె ఏర్పాటు చేయాలని పాపయ్య నగర్ కాలనీవాసులు వేడుకుంటున్నారు.

## పేకాట రాయుళ్లపై కేసు నమోదు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 11(నినాదం) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తలోడి గ్రామంలో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు కౌటాల పోలీస్ బృందం శనివారం సాయంత్రం తలోడి గ్రామం వెలుపల ప్రదేశంలో దాడి నిర్వహించి పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను పట్టుకొని, వారి వద్ద నుండి ?6,700 నగదు మరియు పేకాట కార్డులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారి వివరాలను ఎస్ఐ చంద్రశేఖర్ వివరించారు. తలోడి గ్రామానికి చెందిన పరమర్ ప్రకాశ్, శంకర్ కాంబ్రే, పాటబోయిన శంకర్, మద్దెల రమేష్, వేములవాడ సత్తయ్య, దుర్గం అశోక్, కౌటాలకు చెందిన ఎలుములే సంతోష్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.



## అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ప్రజల సౌకర్యవంతమైన జీవనానికి మౌళిక వసతుల కల్పన**

**ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సీసీ రోడ్డు, డ్రెయిన్, వాటర్ సప్లై పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి**

**ఖమ్మం ప్రతినిధి,అక్టోబర్ 11(నినాదం):** అభివృద్ధి పనుల్లో వేగం పెంచి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రి శనివారం ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ పరిధి 42వ డివిజన్ లో పర్యటించి మునిసిపల్ సాధారణ, టియుఎఫ్ఐడిసి నిధులు 92 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ సైడ్ డ్రైన్ లు, వాటర్ సప్లై పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధిలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, ప్రజల సౌకర్యవంతమైన జీవనానికి సిసి రోడ్లు పెద్ద ఎత్తున నిర్మిస్తున్నామని, భవిష్యత్తుకు అనుగుణంగా కొత్త రోడ్లు, డ్రైయిన్లు నిర్మిస్తున్నామని తెలిపారు. 6వ డివిజన్ పరిధిలో పూర్తి స్థాయిలో రోడ్డు డ్రైన్ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, బెస్ట్ అవెలెబుల్ స్కూల్ విద్యార్థులు, ఫీజు రిఅంబర్స్ మెంట్ సమస్యలను మంత్రి వర్గ క్యాబినెట్ లో చర్చించామని, గత ప్రభుత్వం చేసిన బకాయిల వలన ఈ ప్రభుత్వం పెద్ద మొత్తంలో అప్పులు చెల్లించవలసిన పరిస్థితి వచ్చిందన్నారు. విద్యార్థులు భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి నిధులు విడుదల చేస్తారని అన్నారు. నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు.ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా తమ వంతు సహకారం అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోడ్ల వెడల్పుతో నగరం సుందరంగాను, ప్రజలకు సౌకర్యవంతంగాను ఉంటుందన్నారు. రోడ్ల వెడల్పుతో ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహర, స్థానిక కార్పోరేటర్ పాకాలపాటి విజయనిర్మల శేషగిరిరావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి ప్రజా ప్రభుత్వం

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**తిరుమలాయపాలెం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**



**పాలేరు అక్టోబర్ 11 (నినాదం):** తిరుమలాయపాలెం పేదల పక్షపాతి, పేదవాడికి అండగా,పేదవాడి కోసం పనిచేసే ప్రభుత్వమే మన ఇందిరమ్మ ప్రభుత్వమని రాష్ట్ర రెవెన్యూ,హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శనివారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.పాతర్లపాడు గ్రామంలో పాతర్లపాడు నుండి లకావత్ తండా వరకు రూ. 1.32 కోట్ల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు,జోగులపాడు గ్రామంలో జోగులపాడు నుండి తిలావత్ తండా వరకు రూ. 90 లక్షల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు,రూ.10 లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సీసీ రోడ్లు, జల్లెపల్లి గ్రామంలో రూ. 30 లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సిసి రోడ్లు, హైదర్ సాయిపేట



గ్రామంలో రూ. 10 లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలులో వెనక్కి తగ్గడం లేదని అన్నారు.ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 రూపాయలకు గ్యాస్ సిలిండర్,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. 25 లక్షల మంది రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ క్రింద 21 వేల కోట్లు ప్రభుత్వం ఏర్పడ్డ 9 నెలల్లోనే అందించామన్నారు. రైతు భరోసా సహాయం 12 వేలకు పెంచినట్లు,పోయిన నెలలో ఒకేసారి 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు.రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా,11 లక్షల నూతన రేషన్ కార్డుల జారీ, పాత రేషన్ కార్డులలో 17 లక్షల కొత్త పేర్లు నమోదు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.సన్న వడ్లు పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ మొదటి విడత అందించామని, రెండో విడత అందించనున్నట్లు అన్నారు. గత ప్రభుత్వం పేదలకు సొంతిల్లు అందించే పథకం నిర్లక్ష్యం చేసిందని,ప్రజా ప్రభుత్వంలో 22 వేల 500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని అన్నారు.పాలేరు నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో మూడు విడతల్లో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అన్నారు.ప్రతి సోమవారం ఇళ్ళు కట్టుకున్న స్టేజిని బట్టి డబ్బులు లబ్దిదారుని ఖాతాలో జమ చేస్తున్నామన్నారు. అన్నారు.విద్య, వైద్యానికి ప్రజాప్రభుత్వం పెద్ద పీట వేసిందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు,పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్,పీఆర్ ఇఇ మహేష్ బాబు,వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## పేదవారి ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ, అక్టోబర్ 11(నినాదం):** పేదవారి ఆత్మ గౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మామిడిపల్లిలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల నూతన గృహ ప్రవేశానికి ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా హాజరై నూతన వస్త్రాలు అందించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ గ్రామాల్లో ఆనాడు కాంగ్రెస్ ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లే తప్ప గత పది సంవత్సరాలలో గత ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా కట్టించలేదని విమర్శించారు. రాష్ట్రంలోని ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు చూపిస్తే మేము ఓట్లు అడగం, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు లేని ఊరు మేం చూపిస్తాము మీరు ఓట్లు అడగకుండా ఉండాలి అని సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో మేం చేసిన సవాళ్లను స్వీకరించలేదని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. ఇప్పటికే నిర్మాణలు శరవేగంగా జరుగుతున్నాయి అని తెలిపారు. 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల జమ చేశామని అన్నారు. రైతు భరోసా క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయ లకు పెంచి 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల జమ చేశామని, రైతు బీమా కు 3 వేల కోట్ల అందించామని అన్నారు.

# రోడ్డుపై గుంత.. యువకులు తీర్చిన చింత

**హర్షం వ్యక్తం చేసిన వాహనదారులు, ప్రయాణికులు**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్11(నినాదం):** లక్ష్మీదేవిపల్లి మండలంలోని ముర్రేడు వాగు బ్రిడ్జి పై ఏర్పడిన భారీ గుంతలతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజు పలు వాహనదారులు గుంతలో పడి ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకునే వారే కరువయ్యారు. ఈ విషయమై పలు పత్రికలలో అనేకసార్లు ప్రచురించిన అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో యాకుబ్ పాషాతో పాటు లోతువాగు యువకులు బొమ్మగాని శ్రీకాంత్, పాషా, బన్నీ, సూర్య, శ్రీధర్, నితిన్, మనోజ్ చొరవ తీసుకొని బ్రిడ్జ్ పై ఉన్న భారీ గుంతలను సిమెంటు కాంక్రీట్ తో పూడ్చి వేశారు. ప్రమాదాలు జరగకుండా తాత్కాలిక చర్యలు చేపట్టినందుకు వాహనదారులు, స్థానికులు, ప్రయాణికులు అభినందనలు తెలిపారు.





## రౌడీ జనార్ధన్‌గా వస్తున్న విజయ్ దేవరకొండ

వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు విజయ్ దేవరకొండ.. ఈ హీరో మరో చిత్రం 'రౌడీ జనార్దన్' ప్రారంభమైంది. రవి కిరణ్ కోలా దర్శకత్వం వహించనున్న ఈ సినిమాలో విజయ్ సరసన కీర్తి సురేశ్ నటిస్తున్నారు. శనివారం పూజా కార్యక్రమాలతో ఈ సినిమా ప్రారంభమైంది. నిర్మాత అల్లు అరవింద్ కల్‌ఆప్ కొట్టారు. దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట షేర్ అవుతున్నాయి. ఈ కార్యక్రమానికి నిర్మాతలు దిల్ రాజు, అల్లు అరవింద్ హాజరయ్యారు. 'రాజావారు రాణిగారు' సినిమాతో తెలుగు ప్రేక్షకులను మెప్పించిన దర్శకుడే రవికిరణ్ కోలా. తొలి మూవీకి భిన్నంగా ఈసారి విజయ్‌తో యాక్షన్‌కు ప్రాధాన్యం ఉన్న కథను తెరకెక్కించనున్నారు. ఈనెల 16 నుంచి ముంబయిలో ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. మొదటిసారి విజయ్ సరసన కీర్తి సురేశ్ కనిపించనుండడంతో దీనిపై ఆసక్తి ఏర్పడింది.

## మీతో స్క్రీన్ షేర్.. నా అదృష్టం

**అమితాబ్‌కు బర్త్‌డే విషెస్ చెప్పిన ప్రభాస్**



బాలీవుడ్ సూపర్ స్టార్ హీరో అమితాబ్ బచ్చన్ అక్టోబర్ 11న అంటే..శనివారం 83వ ఏడాదిలోకి అడుగు పెట్టారు. ఈ సందర్భంగా అతడికి సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తుఉన్నాయి. టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా బిగ్ బీకి బర్త్ డే విషెస్ తెలిపారు. ఈ పోస్టులో 'మీకు దగ్గర ఉండి మీ వర్క్‌ను చూడడం, మీతో కలిసి స్క్రీన్ పంచుకోవడం నాకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నాను.. మీరు ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలి అంటూ రెబల్ స్టార్ ప్రభాస్ విషెస్ చేశారు. ఇక, వీరిద్దరి కాంబినేషన్‌లో గతేడాది విడుదలైన 'కల్కి 2898 ఏడీ' థియేటర్లలో బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. భారీ బ్జడెట్‌తో తెరకెక్కిన ఈ మూవీ రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఈ సైన్స్ ఫిక్షన్ చిత్రంలో అమితాబ్ బచ్చన్.. అశ్వత్థామగా, ప్రభాస్ భైరవగా నటించారు. ప్రస్తుతం దీని సీక్వెల్ పనులు కొనసాగుతున్నాయి. అయితే, ప్రస్తుతం 'కల్కి2'కు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. ఈ భారీ ప్రాజెక్ట్ నుంచి ఇప్పటికే దీపిక పదుకొణెను వైజంతి మూవీస్ తొలగించిన విషయం తెలిసిందే. దీంతో కల్కి2 సీక్వెల్‌లో ఆమె పాత్రను ఎవరు పోషిస్తారా అనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

## ఓ భారీ సినిమా కోసం కష్టపడుతున్నా

**అల్లుతో సినిమాపై అట్లీ కామెంట్స్**



అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా సినిమా రూపొందుతోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా గురించి అట్లీ ఓ కార్యక్రమంలో మాట్లాడారు. ప్రేక్షకులు ఆశ్చర్యపోయే ప్రపంచాన్ని సృష్టించనున్నట్లు తెలిపారు. తాజాగా బెంగళూర్‌లో జరిగిన పికిల్‌బాల్ టోర్నమెంట్‌కు అట్లీ అతిథిగా హాజరయ్యారు. ఇందులో ఈ మూవీ గురించి మాట్లాడారు. 'ఏదైనా ఒక్క ఆలోచనతోనే ప్రారంభమవుతుంది. ఈ సినిమాతో ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇవ్వడానికి మేం ప్రయత్నిస్తున్నాం. ఆడియన్స్ ఆశ్చర్యపోయేలా కొత్త ప్రపంచాన్ని సృష్టించనున్నాం. దేవుడు మా ప్రయాణంలో ప్రతి అడుగులోనూ తోడున్నాడు. ఆయన దయ వల్ల అంతా మేం అనుకున్నట్లే జరుగుతుందని ఆశిస్తున్నా. ఇంత భారీ ప్రాజెక్ట్‌ను రూపొందించడం రిస్క్‌గా అనుకోవడం లేదు. నేను దీన్ని ఎంజాయ్ చేస్తున్నా మరి కొన్ని నెలల్లో మీరు దీన్ని ఆస్వాదిస్తారని అట్లీ తెలిపారు. ఇక తాజాగా వచ్చిన 'కాంతార చాప్టర్ 1'పై అట్లీ ప్రశంసలు కురిపించారు. అదో అద్భుతమన్నారు. 'కాంతార 1'ను నేను మొదటి రోజు చూశాను. విదేశాల్లో ఉండడంతో థియేటర్‌కు వెళ్లడం కోసం దాదాపు రెండున్నర గంటలు డ్రైవ్ చేసుకుంటూ వెళ్లాను. సినిమా చూడగానే రిషబ్‌కు ఫోన్ చేసి అభినందించా. నేను చాలా గౌరవించే వ్యక్తుల్లో రిషబ్ ఒకరు. నాకు మంచి స్నేహితుడు. ఇలాంటి సినిమాను రూపొందించడం ఎంత కష్టమో ఒక దర్శకుడిగా నాకు తెలుసు. రిషబ్ ఎంతోమందికి స్ఫూర్తి. ఆయన ఈ సినిమాతో మరో జాతీయ అవార్డు గెలుచుకోవాలని ఆశిస్తున్నానని అట్లీ తెలిపారు.

NINADAM CINEMA



## సిద్దూ సినిమా.. ఓ రొమాంటిక్ డ్రామా

**హీరోయిన్ శ్రీనిధిశెట్టి**

కేజీఎఫ్ సినిమాతో హీరోయిన్‌గా బ్లాక్ బస్టర్ హిట్టందుకుంది శ్రీనిధి శెట్టి. తెలుగులో నానితో హిట్ 3లో కలిసి నటించింది. ఈ భామ ప్రస్తుతం సిద్దుజొన్నలగడ్డతో రొమాంటిక్ ఎంటర్‌టైనర్ తెలుసు కదా సినిమాలో నటిస్తుంది. ఈ మూవీ అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమా గురించి ఆసక్తికర విషయాలు షేర్ చేసుకుంది శ్రీనిధిశెట్టి. చిట్ చాట్ సెషన్‌లో శ్రీనిధి శెట్టి మాట్లాడుతూ.. కేజీఎఫ్, హిట్ 3 లాంటి వయోలెన్స్, రక్తపాతం చుట్టూ తిరిగే సినిమాల తర్వాత సున్నిత భావోద్వేగాలతో సాగే సినిమా ఇది. ఈ మూవీ నాకు ఉత్తేజాన్ని కలిగించే మార్పులాంటిది. ఈ చిత్రాన్ని ప్రతీ ఒక్కరూ ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నానంది. తెలుసు కదా ప్రేమ, ఎమోషన్, నవ్వులు, అందమైన పాటలతో సాగే కమర్షియల్ సినిమా. ఈ సినిమా చూసిన తర్వాత మూవీ లవర్స్ ఒక అందమైన రొమాంటిక్ డ్రామాను చూసినట్టు ఫీల్ అవుతారంది శ్రీనిధి శెట్టి . సినిమాకు పనిచేయడం గురించి మాట్లాడుతూ.. నాకు డైరెక్టర్ నీరజ కోన, సిద్ధు, రాశీ ఖన్నాతో కలిసి నటించే అద్భుతమైన సమయం దొరికింది. నీరజ కోన చాలా సపోర్ట్‌గా నిలిచే వ్యక్తి. ప్రేక్షకులు ఖచ్చితంగా సిద్ధు పాత్రతో ప్రేమలో పడిపోతారు. అతడికి ప్రతీ విభాగంలో అద్భుతమైన ప్రావీణ్యం ఉంది. రాశీఖన్నా చాలా క్రమశిక్షణతో ఉండే వ్యక్తి అని చెప్పుకొచ్చింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి పనిచేయడం గొప్పగా భావిస్తున్నానంది. సినిమాల పట్ల ఎంతో ప్యాషన్ ఉన్న నిర్మాతలతో కలిసి పని చేయడం అదృష్టంగా భావిస్తున్నానంది శ్రీనిధిశెట్టి.